తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

ఆదివారం 19.05.2024 | సంపుటి : 10 సంచిక : 310 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :


తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# కాళేశ్వరంపై తదుపరి చర్యలకు సర్కారు సిద్ధం





## ఎన్డీఎస్‌ఏ సిఫారసుల గురించి సీఎం రేవంత్ ఆరా..

సచివాలయంలో భారీ నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష

హాజరైన మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ

ఈసీ నుంచి అనుమతి వస్తే రేపు మంత్రివర్గసమావేశం నిర్వహణ

రాకపోతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి ఈసీని కలుస్తాం • స్పష్టం చేసిన ముఖ్యమంత్రి





హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదికలో ఏమేం సిఫారసులున్నాయి.. ప్రభుత్వం తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. శనివారం సాయంత్రం సచివాలయంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఆయన చర్చలు జరిపారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సీఎం వెంట ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ కుంగిపోవటం, సుందిళ్ల బ్యారేజీకి బుంగలు పడటంతో తాత్కాలికంగా చేపట్టాల్సిన మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలపై ఇటీవల

మిగతా 2లో..

## మంత్రివర్గ సమావేశానికి అనుమతించని ఈసీ

తెలంగాణ కేబినెట్ భేటీ వాయిదా




2లో



# రైతులపై పగబట్టిన వాన

అకాల వర్షాలతో తల్లడిల్లుతున్న రైతాంగం • అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్

హైదరాబాద్‌ను మళ్లీ ముంచిన భారీ వర్షం • తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా వానలు

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రవ్యాప్తంగా శనివారం మళ్లీ భారీ వర్షాలు కరిశాయి. పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం రైతులను తీరని నష్టం తీసుకొచ్చింది. రంగారెడ్డి, యాదాద్రి, నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ అధికారులు తెలిపారు. ఖమ్మం, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో కూడా రాత్రి 9 గంటల వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వర్షం దంచికొట్టింది. మధ్యాహ్నం నుంచి కూడా వాతావరణం చల్లబడి ఉండగా, సాయంత్రం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో నగరం తడిసిము ద్దయ్యింది. భారీ వర్షం కురవడంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ కూడా పూర్తిగా జలమయమయ్యాయి. నాలాలు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపైకి వరద

మిగతా 2లో..

## మీ కార్యాలయానికే నేరుగా వస్తా



ఎంతమందిని అరెస్ట్ చేస్తారో చేసుకోండి

ఎక్స్ వేదికగా బీజేపీ కేజ్రీవాల్ సవాల్

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఆమ్‌ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ పై దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడికి పాల్పడిన ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీంతో బిభవ్‌ను దిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై కేజీవ్రాల్ స్పందించారు. పార్టీ నేతలతో

మిగతా 2లో..

# టీఎస్ ఈఏపీసెట్ ఫలితాలు విడుదల

ఇంజినీరింగ్ విభాగంలో

బాలికలు 75.85.. బాలురు 74.38శాతం ఉత్తీర్ణత

అగ్రికల్చర్, ఫార్మసీవిభాగంలో

బాలికలు 90.18.. 88.25శాతం బాలురు ఉత్తీర్ణత



హైదరాబాద్(జనంసాక్షి): టీఎస్ ఈఏపీ సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ ఫలితాలను విడుదల చేశారు. ఎప్‌సెట్ పరీక్ష లు రాసిన అభ్యర్థులు తమ ఫలితాలకు సంబంధించిన ర్యాంకు కార్డులను టీఎస్‌ఎప్‌సెట్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగిన ఈఏపీసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 3.35 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 88.25శాతం బాలురు, 90.18శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. ఇంజినీరింగ్‌లో 74 38శాతం బాలురు, 75.85 శాతం బాలికలు ఉత్తీర్ణత సాధించారు. రెండు విభాగాల్లోనూ బాలురే టాప్‌లో ఉన్నారు. తెలంగాణలో ఇదే మొదటి

మిగతా 2లో..

## దేశ పురోగతిలో రాయబరేలిది కీలక పాత్ర:రాహుల్



న్యూఢిల్లీ(జనంసాక్షి):రాయబరేలితో తన కుటుంబ సభ్యులకు, తనకు ఉన్న అనుబంధాన్ని, తన చిన్ననాటి జ్ఞాపకాలను ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న రాహుల్ గాంధీ గుర్తు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి

మిగతా 2లో..

# 75 ఏళ్లు భారత్‌లో పోటీపడి పాక్ ఏం సాధించింది?

అధికారం కోసం కాంగ్రెస్ అలవికాని హామీలు

అవి అమలు చేస్తే దేశం దివాళా తీయడం ఖాయం

అయోధ్య, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించాం

బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు: మోదీ



2లో



# ఇండియా కూటమిదే చట్టబద్ధ పాలన

ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ • ప్రధానిపై ఈసీ చర్యలు తీసుకోవాలి

బుల్డోజర్లైతే మావద్ద లేవు • ముంబై ఎన్నికల ప్రచారంలో మల్లికార్జునఖర్గే

ముంబై(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. విపక్ష 'ఇండియా'కి ఓటు వేసి గెలిపిస్తే రామాలయంపై బుల్డోజర్ నడిపిస్తుందంటూ పదేపదే ప్రధాని చేస్తున్న వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్‌సీపీ-ఎస్‌పీ నేత శరద్ పవార్, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేతో కలిసి ముంబైలో శనివారంనాడు నిర్వహించిన మీడియా సమావేశంలో ఖర్గే పాల్గొన్నారు. ఇప్పటి వరకూ మాదగ్గర బుల్డోజర్లు లేవు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి. ప్రధానమంత్రే స్వయంగా ఈ వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ ప్రకారం అన్నింటినీ పరిరక్షిస్తాం. మేము రాజ్యాంగాన్ని అనుసరిస్తామని

మిగతా 9లో..


## ప్రచారం కోసమే పోటీ నుంచి తప్పుకున్నా

ఓటమి భయంతో తప్పుకున్నారన్న విమర్శలకు ప్రియాంక కౌంటర్

రాయబరేలీ, అమేథీలు గాంధీ కుటుంబంతో విడదీయలేనివని వ్యాఖ్య



2లో



# టీఎస్ ఈఏపీ సెట్ ఫలితాలు విడుదల

ఈఏపీసెట్. కాగా, ఈ పరీక్షకు అగ్రికల్చర్ , ఫార్మ విభాగాలకు 91,633 మంది విద్యార్థులు హాజరవగా.. వీరి శాతం 91.24 శాతం ఉంది. ఇంజనీరింగ్ విభాగంలో 2,40,618 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తంగా మొత్తం ఈఏపీసెట్ కి 3,32,251 మంది విద్యార్థులు హాజరయ్యారు.టీఎస్ఎప్‌సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ విభాగంలో తొలి 9 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. టాప్ 10 ర్యాంక్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సతివాడ జ్యోతిరాదిత్య – శ్రీకాకుళం, రెండవ ర్యాంక్ గొల్ల లేఖ హర్ష – కర్నూల్, మూడవ ర్యాంక్ రిషి శేఖర్ శుక్ల సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ టెన్‌లో ఒక్క అమ్మాయి మాత్రమే నిలిచింది. ధనుకొండ శ్రీనిధి – విజయనగరం,10వ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల వెల్లడి సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. గతేడాది వరకు ఎంసెట్ పేరు మీద పరీక్షలు నిర్వహించామని, ఈసారి ఎంసెట్ పేరును మార్చి ఎప్‌సెట్‌ను మొదటి సారిగా నిర్వహించామని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 1,00,432 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 91,633 మంది 91.24 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇక ఇంజినీరింగ్ విభాగానికి 2,54750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 2,40,618 మంది 94.45 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఈఏపీసెట్ రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా ఈసారి పరీక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఒక్కో షిఫ్ట్ లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారు. ఈసారి ఒక్కో షిఫ్ట్‌లో 50వేల మంది పరీక్ష రాసినట్లు ఆయన వెల్లడించారు. ఫలితాలు చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తానమని లింబాద్రి తెలిపారు. ఇంజినీరింగ్, అగ్రి రెండు స్ట్రీమ్‌లలోనూ ఏపీ విద్యార్థులదే మొదటి ర్యాంకు సాధించారు. ఇక ఫలితాల్లో మొదటి రెండు ర్యాంకులు ఏపీ విద్యార్థులకే రావడం విశేషం.

# అత్యధిక స్థానాల్లో గెలుపు మాదే

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్ రెడ్డి

**యాదాద్రి,మే18(జనంసాక్షి):**తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలను గెలుస్తున్నామని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలను గెలుస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. శనివారం భువనగిరిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో తమ పార్టీకి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పుకొచ్చారు.దేశంలో మేధావులు , విద్యావంతులు బీజేపీకి అండగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా ఫలితాలు కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఉంటాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే శక్తి రేవంత్ రెడ్డికి లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు పార్టీలో ఉండే పరిస్థితి లేదని చెప్పారు.తెలంగాణలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయనీగా తమ పార్టీ ఎదుగుతుందన్నారు.

# కాళేశ్వరంపై తదుపరి చర్యలకు సర్కారు సిద్ధం

ఎన్డీఎస్ఏ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చింది. ఈ నివేదికలో ఉన్న ముఖ్యమైన అంశాలు, సిఫారసులన్నింటినీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎంతో పాటు మంత్రులకు వివరించారు. 2019లోనే బ్యారేజీలకు ప్రమాదం ఉన్నట్లు తేలిందని, రిపేర్లు, పునరుద్ధరణ చర్యలు చేపట్టినా ప్రాజెక్టుకు ముప్పు ఉండదని తోసిపుచ్చలేమని ఎన్డీఎస్ఏ అందులో స్పష్టం చేసింది. మరో నెల రోజుల్లో వర్షాకాలం ప్రారంభమవుతున్నందున ఈలోగా తీసుకోవాల్సిన చర్యలపైనా మంత్రి వర్గ సమావేశంలో చర్చించాల్సి ఉంటుందని సీఎం అన్నారు. రిపేర్లు చేయాలా.. ప్రత్యామ్నాయాలు ఏమైనా ఉన్నాయా.. మరింత నష్టం జరగకుండా ఏమేం చర్యలు చేపట్టాలనేది ఇరిగేషన్ విభాగం అధికారులతో కలిసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. శనివారం నాటి కేబినేట్ భేటీ జరుగకపోవటంతో ఈ కీలకమైన అంశాలపై చర్చించలేకపోయామని చెప్పారు. త్వరలోనే మేడిగడ్డ, సుందిళ్ల, అక్కడి పంప్ హౌస్లను క్షేత్రసాయికి వెళ్లి పరిశీలించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. కాగా ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో రైతుల సంక్షేమం, అత్యవసరమైన అంశాలపై చర్చించలేకపోయామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే.. అప్పుడే కేబినేట్ భేటీ జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. సోమవారం లోపు ఈసీ నుంచి అనుమతి రాకపోతే, అవసరమైతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అనుమతి కోరుతామని చెప్పారు. ఇసి అనుమతి లేని కారణంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం వాయిదా పడింది. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాకపోవడంతో కేబినెట్ భేటీని రద్దు చేశారు. శనివారం సాయంత్రం మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావించింది. ఇందుకు సంబంధించిన అజెండాను కూడా సీఎస్ సిద్ధం చేశారు. కానీ, ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు సచివాలయం నుంచి తిరిగి వెళ్లి పోయారు. ఈసీ అనుమతి వచ్చినప్పుడే కేబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. ఎల్లుండి లోపు ఈసీ అనుమతి రాకపోతే మంత్రులతో కలిసి దిల్లీ వెళ్లి ఈసీ అనుమతి కోరాలని సీఎం నిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పాటు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27న ఉండటంతో కేబినెట్ సమావేశానికి ఈసీ అనుమతించలేదని సమాచారం. శనివారం మధ్యాహ్నం కేబినేట్ సమావేశం నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కానీ ఒక వైపు లోక్‌సభ ఎన్నికల కోడ్, మరో వైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కేబినెట్ సమావేశానికి అనుమతించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈసీని కోరింది. కానీ శనివారం రాత్రి వరకు ఈసీ నుంచి అనుమతి రాలేదు. ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కేబినెట్ భేటీ నిలిచిపోయింది. ఈసీ నుంచి ఏ క్షణమైన అనుమతి వస్తుందని మంత్రులు అందరూ శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సచివాలయంలోనే వేచి ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు కేబినెట్ భేటీకి హాజరయ్యేందుకు ఆఫీసులకు చేరుకున్నారు. కానీ రాత్రి 7 గంటల వరకు ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో కేబినేట్ భేటీ జరగలేదు. దీంతో చేసేదిలేక సీఎంతో పాటు మంత్రులు వెనుదిరిగి వెళ్లారు.రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా సిద్ధం చేసుకుంది. కానీ తెలంగాణ కేబినేట్ సమావేశం వాయిదా పడింది. ఈసీ స్పందించకపోవడంతో మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేసినట్లు సర్కార్ తెలిపింది. ఇదిలావుంటే పర్మిషన్ పై క్లారిటీ రాకపోవటంతో.. సెక్రటేరియట్ లో ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, కొండా సురేఖ సహా.. ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు, కాళేశ్వరం ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే, ఈ సమీక్ష అనంతరం కొద్దిసేపు వేచి చూసిన సీఎం, మంత్రులు.. అప్పటికీ ఈసీ నుంచి క్లారిటీ ఇవ్వకపోవడంతో సచివాలయం నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో కొన్ని కీలక అంశాలను చర్చించలేకపోయామన్నారు. కేబినేట్ భేటీపై సోమవారం లోగా ఈసీ అనుమతి కోసం వేచి చూస్తామన్నారు. అవసరమైతే.. మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలుస్తామని సీఎం చెప్పారు.

# మీ కార్యాలయానికి నేరుగా వస్తా.

భాజపా ప్రధాన కార్యాలయానికి చేరుకుంటానని.. వీలైతే అందరినీ అరెస్టు చేసుకోవాలంటూ సవాల్ చేశారు. ప్రధాని మోదీ జీ.. మీరు ఆప్ నేతలైన మనీశ్ సిసోదియా, సంజయ్‌సింగ్, నాతో సహా ఒక్కొక్కరినీ కారాగారానికి పంపిస్తూ గేమ్ ఆడుతున్నారు. ఇంకా ఎవరిని జైల్లో పెట్టాలనుకుంటున్నారు? రేపు మధ్యాహ్నం 12 గంటలకు నా పార్టీ నేతలు, కార్యకర్తలతో భాజపా ప్రధాన కార్యాలయానికి చేరుకుంటా. వారందరినీ ఒకేసారి అరెస్టు చేసుకోండి అంటూ కేజీవ్రాల్ 'ఎక్స్' వేదికగా వీడియో పోస్టు చేశారు. ఇంతకీ ఆప్ ఏం తప్పు చేసింది?పేదలకు నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లను అందించడమే అది చేసిన తప్పా? మంచి పనులకు అడ్డుకట్ట వేసేందుకే భాజపా తీవ్రంగా యత్నిస్తోంది. మా నేతలందరినీ జైల్లో పెట్టి ఆప్‌ను నాశనం చేయాలని చూస్తోంది. అది ఎన్నటికీ జరగదు. ఆప్ ప్రజల గుండెల్లో ఉందని కేజీవ్రాల్ దుయ్యబట్టారు. దిల్లీ సీఎం కేజీవ్రాల్ చేసిన వ్యాఖ్యలపై భాజపా స్పందించింది. సొంత పార్టీ మహిళా నేతపై జరిగిన దాడిపై కేజీవ్రాల్ మౌనం వహిస్తున్నారు. మీరు చేస్తున్న డ్రామాలు ఇక ఆపండి. ఆమెపై దాడి జరిగి రోజులు గడుస్తున్నా ఇంకా ఎందుకు పెదవివిప్పడం లేదు. ఈ ఘటనకు బాధ్యులు ఎవరని భాజపా చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా ప్రశ్నించారు.

# మంత్రివర్గ సమావేశానికి అనుమతించని ఈసీ

## తెలంగాణ కేబినెట్ భేటీ వాయిదా

**హైదరాబాద్(జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం వాయిదా పడింది. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాకపోవడంతో కేబినెట్ భేటీని రద్దు చేశారు. శనివారం సాయంత్రం మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావించింది.ఇందుకు సంబంధించిన అజెండాను కూడా సీఎస్ సిద్ధం చేశారు. కానీ, ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు సచివాలయం నుంచి తిరిగి వెళ్లి పోయారు. ఈసీ అనుమతి వచ్చినప్పుడే కేబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. ఎల్లుండి లోపు ఈసీ అనుమతి రాకపోతే మంత్రులతో కలిసి దిల్లీ వెళ్లి ఈసీ అనుమతి కోరాలని సీఎం నిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పాటు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27న ఉండటంతో కేబినెట్ సమావేశానికి ఈసీ అనుమతించలేదని సమాచారం.

# దేశ పురోగతిలో రాయబరేలిది కీలక పాత్ర

## ఈ ప్రాంతంతో మాకు చిన్ననాటి అనుబంధం

## సోదరితో సంభాషణలను ఎక్స్‌లో పోస్ట్ చేసిన రాహుల్

తన సోదరి ప్రియాంక గాంధీకి, తనకు మధ్య జరిగిన సంభాషణల వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. దేశం సాధించిన పురోగతిలో రాయబరేలిది కీలక పాత్ర అని, ఒకప్పుడు స్వాతంత్య్ర పోరాటంలో ఈ ప్రాంతం దిశానిర్దేశర చేసిందని, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలకు కూడా కేంద్రంగా ఉండేదని రాహుల్ ఈ వీడియోలో పేర్కొన్నారు. రాయబరేలి నుంచి మరోసారి దేశానికి పురోగతి, అభివృద్ధి పథాన్ని చూపాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఃాజకీయాలు, కుటుంబ సంబంధాలపై బీజేపీ నేతలపై పరోక్షంగా రాహుల్ విసుర్లు విసిరారు. తన కుటుంబ సభ్యులను తాను గౌరవిస్తానని, అందరితో మంచి సంబంధాలు కొనసాగిస్తుంటానని, తమ మధ్య రాజకీయాలకు తావుతుండదని చెప్పారు. 'మీరు కుటుంబ సభ్యులకు గౌరవం ఇవ్వకపోతే బయట సత్సంబంధాలు కొనసాగించలేరు. నిత్య జీవితంలో మీరు అబద్దాలు చెబుతూ పోతుంటే రాజకీయాల్లోనూ అబద్దాలు అలవాటుగా మారుతాయి' అని రాహుల్ అన్నారు. రాయబరేలి వెళ్లనప్పుడు తాను, ప్రియాంక అక్కడ గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటామని, నానమ్మ జ్ఞాపకాలు, నాన్నకు ఇష్టమైన జిలేబీలు, ప్రియాంక తయారు చేసిన కేకులు, ఇలా ఎన్నో మధుర జ్ఞాపకాలు మా కళ్ల ముందు మెదులుతుంటాయని రాహుల్ చెప్పారు. ఇవన్నీ నిన్నే జరిగినట్టు అనిపిస్తుంటుందన్నారు. తమకు చిన్నప్పటి నుంచి రాజకీయాలతో ప్రగాఢమైన అనుబంధం ఉందని, అయితే తమ మధ్య ఎప్పుడూ రాజకీయాలకు తావులేదని ఆ వీడియోలో తెలిపారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, ప్రగతి, అభివృద్ధి లక్ష్యంగా ఓటనే బలమైన ఆయుధాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లో దృష్టిని మళ్లించకండి. అర్జునుడు లక్ష్య సాధన కోసం ఏ విధంగా చేపకంటికి గురిపెట్టాడో, ప్రజలు కూడా అభివృద్ధి అనే లక్ష్యంపై దృష్టి సారించాలి. ఓటనే బలమైన ఆయుధం మీ చేతుల్లో ఉంది. దానిని సమర్ధవంతంగా ఉపయోగించుకోండి, మీ భవిష్యత్తులో మార్పును ఆహ్వానించండని ప్రియాంక పిలుపునిచ్చారు.

# సీఎం రేవంత్‌తో ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేల భేటీ

## రైతు సమస్యలు, ధాన్యం కొనుగోళ్లపై వినతిపత్రం

**హైదరాబాద్(జనంసాక్షి):**రాజకీయాలు ఆసక్తికర మలుపులు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభు త్వంపై విరుచుకుపడుతున్న బీజేపీ నేతలు హఠాత్తుగా సీఎంతో సమావేశం అయ్యారు. ఈసీ పర్మిషన్ వస్తే మంత్రి వర్గ సమావేశం నిర్వహించాల నుకున్న రేవంత్ రెడ్డి సచివాలయంలోనే ఉన్నారు. వారితో రేవంత్ రెడ్డి అరగంటపాటు సమావేశం అయ్యా రు. రైతు సమస్యలు అదే విధంగా ధాన్యం కొనుగోలుపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని బీజే పీ నేతలు ప్రకటించారు. ఈ మేరకు వారు సమర్పించిన వినతి పత్రాన్ని మీడియాకు రిలీజ్ చేశారు. ముఖ్య మంత్రితో ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు భేటీ కావడంతో బీజేపీలోనూ చర్చనీయాంశం అయింది. మాములుగా అయితే వినతి పత్రం ఇవ్వడానికి ముఖ్యమంత్రిని కలి సేందుకు బీజేపీ శాసనసభాపక్షం మొత్తం కలిసి వెళ్తుంది. ప్రత్యేకంగా ముగ్గురు వెళ్లే అవకాశం ఉండదు. అయితే ఏ ఉద్దేశంతో వెళ్లారన్నదానిపైనా బీజేపీలో చర్చ జరుగుతోంది.

# ప్రచారం కోసమే పోటీ నుంచి తప్పకున్నా

**న్యూఢిల్లీ,మే18(జనంసాక్షి):**ఈ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంపైనే తాను ప్రధానంగా దృష్టి కేంద్రీకరించానని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. అందువల్లే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడంలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. తాను, సోదరుడు రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో దిగితే బీజేపీ లాభ పడుతుందని అభిప్రాయపడ్డారు అయితే అమేఠీ, రాయ్‌బరేలీని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వదులుకోదని ఈ సందర్భంగా ప్రియాంక పేర్కొన్నారు. శనివారం న్యూఢిల్లీలో ప్రియాంక గాంధీ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా మీరు.. ఈ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదంటూ అడిగిన ప్రశ్నకు ప్రియాంక గాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు.గత పక్షం రోజులుగా రాయ్‌బరేలీలో తాను ప్రచారం చేస్తున్నానని తెలిపారు. అలాగే రాయ్‌బరేలీతో గాంధీ ప్యామిలీకి గతం నుంచి సంబంధాలు ఉన్నాయని.. అవి కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. తాము రాయ్‌బరేలీ నుంచి విజయం సాధించకపోయినా.. తాము ఇక్కడికి వస్తామని.., ప్రజలను కలుస్తామని.. వారితో మమేకమవుతాని ఈ నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు సైతం తమపై అంత నమ్మకముందన్నారు.

# 75 ఏళ్లు భారత్‌తో పోటీపడి పాక్ ఏం సాధించింది?

**అంబాలా/ముంబై(జనంసాక్షి):**అంబాలా: దేశంలో బలమైన ప్రభుత్వం ఉంటే.. ఏదైనా చేసే ముందు శత్రువులు 100 సార్లు ఆలోచిస్తారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.తమ ప్రభుత్వం జమ్మూ-కశ్మీర్‌లో 'ఆర్టికల్ 370'ను రద్దు చేసిందని, ఇప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో హరియాణాలోని అంబాలాలో నిర్వహించిన ప్రచార సభలో మోదీ పాల్గొని ప్రసంగించారు. భారత బలగాలకు ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దని విమర్శిస్తూ.. 'జీపు స్కామ్' ఆ పార్టీ హయాంలో జరిగిన మొదటి కుంభకోణమని చెప్పారు. గతంలో బాంబులు చేతపట్టిన పాకిస్థాన్ ఇప్పుడు అదే చేతులతో యాచిస్తోందని గుర్తు చేశారు.సాయుధ బలగాల్లో హరియాణా నుంచి పెద్దసంఖ్యలో సైనికులు ఉండటాన్ని ప్రస్తావించిన మోదీ.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జవాన్ల తల్లులు తమ పిల్లల భద్రత గురించి నిత్యం ఆందోళన చెందేవారన్నారు. ప్రస్తుతం పరిస్థితి మారిపోయిందని చెప్పారు. దేశంలో బలమైన సర్కారు ఉంటే శత్రువులు భయపడతారని పేర్కొన్నారు. దిల్లీ, హరియాణాల్లో చీపురు (ఆప్ ఎన్నికల గుర్తు)కు మద్దతు పలుకుతున్న కాంగ్రెస్.. పంజాబ్‌కు వచ్చేసరికి మాత్రం 'ఝూడూవాలా చోర్ హై' అంటూ మిత్రపక్షంపైనే విమర్శలు గుప్పిస్తోందని వ్యాఖ్యానించారు. ఇదిలాఉండగా.. ఆరోవిడతలో భాగంగా ఈనెల 25న హరియాణాలోని మొత్తం 10 లోక్‌సభ స్థానాల్లో ఒకేదశలో పోలింగ్ నిర్వహించనున్నారు.కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ శనివారంనాడు ప్రసంగించారు. ఆరో విడత ఎన్నికల్లో భాగంగా హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరగనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశంలో బలమైన ప్రభుత్వం ఉంటే, శత్రువులు మనపై ఏది చేయడానికైనా ముందు వందసార్లు ఆలోచిస్తారు. పాకిస్థాన్ 70 ఏళ్ల నుంచి భారతదేశానికి ఇక్కట్లపాలు చేస్తోంది. వాళ్లకు చేతిలో బాంబులు ఉన్నాయి. ఇవాళ వాళ్ల చేతుల్లో భిక్షాపాత్ర ఉంది. బలమైన ప్రభుత్వం అనేది ఉంటే శత్రువులు వణుకుతారని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను ప్రస్తావిస్తూ, అక్కడి పరిస్థితిని బలహీన ప్రభుత్వం ఉంటే మార్చగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయాన్ని ఓసారి గుర్తుచేసుకుంటే హర్యానాలోని వీరమాతలు రేయింబవళ్లు ఆందోళనతో ఉండేవారనీ, ఈరోజు పదేళ్లుగా అవన్నీ ఆగిపోయాయని చెప్పారు. బలమైన మోదీ ప్రభుత్వం 370వ అధికరణ అనే గోడను కూల్చేసిందని, కశ్మీర్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడడానికి మరో 17 రోజులే ఉన్నాయని, నాలుగు విడతల పోలింగ్‌లో ఇండియా కూటమి ఎత్తులను ప్రజలు చిత్తుచేశారని అన్నారు. దేశభక్తి నరనరాల్లో ఉన్న రాష్ట్రం హర్యానా అని, దేశవ్యతిరేక శక్తులు ఏవో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. ప్రజల కలలు పండించడమే తన రిజల్యూషన్ అని, అదే తన గ్యారెంటీ అని మోదీ హామీ ఇచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా రేయింబవళ్లు పనిచేస్తానని, వికసిత్ భారత్‌కు పేదలు, యువకులు, మహిళలు, రైతులు నాలుగు మూల స్తంభాలని చెప్పారు. నా దేశం, నా హిందుస్థాన్ బలపడాలనే ఆలోచనతో ఈ నాలుగు స్తంభాలను పటిష్టం చేస్తానని అన్నారు. ఇకపోతే తరవాత మహారాష్ట్రలో పర్యటించారు. కాంగ్రెస్ చెబుతున్న మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే భారత్ దివాళా తీయడం ఖాయమని ప్రధాని మోదీ విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ముంబయిలో పర్యటించారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ముంబయికి నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోని మావోయిస్టుతో పోల్చిన ఆయన.. దాన్ని అమలు చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ పతనావస్థకు చేరుతుందని చివరకు భారత్ దివాళా తీస్తుందని విమర్శించారు. మనుగడే కష్టంగా మారిన కాంగ్రెస్ ఇష్టానుసారంగా హామీలు ఇస్తోంది. దేవాలయాల్లో బంగారం, మహిళల మెడలో మంగళసూత్రాలపై ఆ పార్టీ కన్ను పడింది. 50 శాతం వారసత్వ పన్ను విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ప్రజల ఆస్తిని ఎక్స్ రే తీసి, ఓట్ జిహాద్ గురించి మాట్లాడే వారి ఓటు బ్యాంకుకు అప్పగిస్తోంది. పది సంవత్సరాల పాలనాకాలానికి సంబంధించిన రిపోర్ట్ కార్డు, 25 సంవత్సరాల దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం నా వద్ద ఉన్న ప్రణాళికలు ఒక వైపు, పదుల సంఖ్యలో ప్రధాని అభ్యర్థులు ఉన్న ఇండియా కూటమి మరో వైపు నిలబడ్డాం. ప్రజలు ఎటు వైపు ఉండాలో ఇప్పటికే తేల్చేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దైనా అతి కష్టంతో కూడుకున్న పనులు. వాటిని మా హయాంలో పూర్తి చేయగలిగాం. ఇవన్ని మీ విలువైన ఓటుని సరైన నాయకత్వానికి అప్పగించడం వల్లే అయ్యాయి. మరోసారి బీజేపీ సర్కార్‌ని ఆశీర్వదించండని ప్రధాని మోదీ ఓటర్లను కోరారు.

# రైతులపై పగబట్టిన వాన

నీరు భారీగా వచ్చి చేరింది. పలు చోట్లా వాహనాలు నీటమునిగాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సంబంధింత విభాగాల సిబ్బంది రంగంలోకి దిగి పరిస్థితులు చక్కబెడుతున్నాయి. కాగా, నగరంలోని వనస్థలిపురం, ఎల్బీనగర్, దిల్ సుఖ్ నగర్, నాంపల్లి, ఉప్పల్, ఖైరతాదాబాద్, ఓల్డ్ సిటీ, పంజాగుట్టా, మెహిదీపట్నం, మాదాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తోపాటు తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. పలు చోట్లా భారీ వర్షం కురవడంతో వరద నీరు రోడ్లపైకి వచ్చి చేరింది. దీంతో ట్రాఫిక్ భారీగా జామ్ అయ్యింది. రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్నారు. ఇటు లోతట్టు ప్రాంతాలన్నీ కూడా పూర్తి గా జలమయమయ్యాయి. నాలాలు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్లా చెట్లు విరిగిపడి రోడ్లపై పడినట్లు తెలుస్తోంది. పలు చోట్లా రోడ్లు వరద నీటితో చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా వరద నీరు ప్రవహిస్తుంది. ఇంకొన్ని చోట్లా వాహనాలు నీటమునిగాయి. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా వర్షం కురిసినట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్లా భారీ వర్షం కురిసినట్లు సమాచారం అందుతోంది. వర్షం భారీగా పడడంతో పలువురు రైతులు పంటనష్టపోయినట్లు తెలుస్తోంది. అయితే, రాష్ట్రంలో వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ సూచించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ కు దగ్గరగా ఉన్న వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి తోపాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. మరికొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి వర్షాలు కురుస్తాయని, నాలుగు ఐదు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొన్న విషయం విధితమే. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముంది, అది మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశముందని, ఈ నేపథ్యంలోనే ఈనెల 23 వరకు తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది. ఏపీలోని పలు జిల్లాల్లో, అదేవిదంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. పిడుగులు పడే అవకాశముందని కూడా పేర్కొన్నది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సంబంధిత అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. శుక్రవారం కూడా హైదరాబాద్ తోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో పిడుగుపాటుకు గురై రాష్ట్రంలో పలువురు వ్యక్తులు మృతిచెందిన విషయం తెలిసిందే. మరోవైపు రానున్న 5 రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాఅలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు




నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది. సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించ నున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. ఃాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది.

**అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి:సీఎం రేవంత్**

నగరంతో పాటు పలు తెలంగాణ జిల్లాల్లో మళ్లీ వర్షం మొదలైంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో జోరువాన కురిసింది. భూపాలపల్లి జిల్లాలో కూడా మరోమారు వర్షం దంచికొట్టింది. శనివారం మధ్యాహ్నం నగరంలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం క్రమంగా ఎక్కువైంది. గచ్చిబౌలి, మాదాపూర్, చందానగర్ , మియాపూర్, కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, అమీన్పూర్ బిహెచ్ఎల్ తదితర ప్రాంతాల్లో వాన పడుతోంది. బషీర్ బాగ్, హిమాయత్ నగర్, అబిడ్స్, నాంపల్లి ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో కుండపోత వర్షం కురిసిన సంగతి తెలిసిందే. భారీ వర్షానికి మహానగరంలో జనజీవనం స్థంభించిపోయింది. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రోడ్లపై నీరు చేరుకుని చెరువులను తలపించింది. దీంతో వాహనాదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు ముందుకు కదలలేక భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇక, రాష్ట్రంలోని పలు జిల్లాలోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. దీంతో పంటనష్టం జరిగడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# మెట్రో సమయాల్లో ఎలాంటి మార్పు లేదు

- స్పష్టం చేసిన హైదరాబాద్ మెట్రో అధికారం

**హైదరాబాద్, మే 18 (జనంసాక్షి) :** ప్రయాణికుల రద్దీ కారణంగా హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేశారంటూ వస్తోన్న వార్తలను మెట్రో అధికారులు ఖండించారు. మెట్రో రాకపోకల్లో ఎలాంటి మార్పు లేదని.. ఎప్పటిలానే ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకే సేవలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం రాత్రి 11:45 గంటల వరకు, అలాగే, ప్రతి సోమవారం ఉదయం 5:30 గంటల నుంచే రైళ్ల రాకపోకలపై పరిశీలన మాత్రమే జరిగిందని.. ఇంకా ఆ టైమింగ్స్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల రద్దీ, రైళ్లు, ట్రాక్ నిర్వహణ వంటి వాటిపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మెట్రో రైళ్ల టైమింగ్స్ విషయంలో ప్రయాణికులెవరూ అయోమయానికి గురి కావొద్దని, యథావిధిగా నిర్దిష్ట సమయానికే రాకపోకలు ఉంటాయని స్పష్టత ఇచ్చారు. కాగా, మెట్రో టైమింగ్స్ మారాయని.. ప్రతిరోజూ రాత్రి 11:45 గంటల వరకూ చివరి రైలు అందుబాటులో ఉంటుందని.. అలాగే ప్రతి సోమవారం ఉదయం 5:30 గంటలకే మెట్రో రాకపోకలు ప్రారంభం కానున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రచారంపై అధికారులు క్లారిటీ ఇచ్చారు.

# రామమందిరం పేరుతో మోడీ రాజకీయం

- బుల్‌డోజర్లతో కూలుస్తారంటూ మత విద్వేషాలు
- రామాలయానికి పునాది పడ్డదే రాజీవ్ హయాంలోనే..
- కాంగ్రెస్ అప్పుడే అధికారంలోకి వచ్చివుంటే నిర్మాణం జరిగేది
- బిజెపి లాగా కాంగ్రెస్ రాజకీయాలకు రాముడిని వాడుకోలే
- మోడీ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**హైదరాబాద్, మే 18 (జనంసాక్షి) :** ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నాడని.. కాంగ్రెస్ వస్తే రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారంటూ ప్రచారం చేయడం దారుణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మోదీ మత విశ్వాసాలను రెచ్చగొట్టుతున్నాడని.. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. రామాలయం దేవాలయ గేట్స్ తెరిచింది దివంగత ప్రధాని రాజీవ్ గాంధీయే అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు తీర్పును గౌరవించి హిందువుల మనోభావాలు గౌరవించే విధంగా రామ్ లల్లా గేట్స్ తెరిచింది రాజీవ్ గాంధీయేనని జీవన్ రెడ్డి వెల్లడించారు. దేవాలయ గేట్స్ తెరిచినప్పుడు మోదీ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.1989లో శిలన్యాస్ చేశారు.. అప్పుడు ప్రధాని రాజీవ్ గాంధీ. గుడి శంకుస్థాపనకి అనుమతి ఇచ్చింది రాజీవ్ గాంధీ. 1989లో రాజీవ్ గాంధీ అధికారం లోకి వస్తే అప్పుడే రామాలయం పూర్తి అయ్యేదని అన్నారు. ఫైజాబాద్ కోర్ట్ తీర్పు ను గౌరవించి 1989 లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ అని గుర్తు చేశారు. అయోధ్య రామ్ లాల్లో గేట్లు తెరిచాడన్నారు. రామ మందిరం అంకురార్పణ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు జరిగిందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని కీలక వ్యాఖ్యలు చేశారు. లేదంటే 20 ఏండ్ల ముందు నిర్మాణం పూర్తి అయ్యేదన్నారు. అప్పుడు మోడీ ఎక్కడ ఉన్నాడన్నారు. వాస్తవాలను కప్పి పుచ్చడానికి మోడీ ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. మత సామరస్యానికి కట్టుబడి ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే పార్టీ బీజేపీ అన్నారు. శ్రీ రాముణ్ణి రాజీవ్ గాంధీ ఆదర్శంగా తీసుకున్నాడని తెలిపారు. న్యాయ స్థానం తీర్పును ఎవరైనా గౌరవించాలన్నారు. బీజేపీ న్యాయ స్థానం ఆసరాగా తీసుకుని నిర్మాణం చేసిందన్నారు. బీజేపీ ఎన్నికల కోసం గుడిని వాడుకోవడం వల్లనే వివాదం జరిగిందన్నారు.. దేశంలో మత విశ్వాసాలు రెచ్చగొట్టడంతో ఈ అంశం తీవ్రం అయ్యింది. దేశంలో ధార్మిక చింతనను పెంపొందించింది రాజీవ్ గాంధీ. ఆయన ప్రధానిగా ఉన్నపుడు దూరదర్శన్‌లో రామాయణ, మహా భారతాలు ప్రసారమయ్యాయి. ఆదర్శ దేవుడిగా.. పాలనలో ప్రజాభిప్రాయాన్ని విలువని ఇచ్చింది శ్రీరాముడు. దూరదర్శన్‌లో ఎవరి ఆలోచన విధానానికి అనుగుణంగా టెలికాస్ట్ అయ్యాయి? హిందువుల మనోభావాలు గౌరవించేది గాంధీ కుటుంబం. సెక్యులరిజం అంటే అందరి భావలను గౌరవించడమే' అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రామ మందిర్ నిర్మాణ జాప్యానికి బీజేపీనే కారణమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మోడీ ప్రధాని హోదాలో ఉండి మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. స్వార్థ రాజకీయాల కోసం మీరు దేశాన్ని ఎటు వైపు తీసుకపోవాలని అనుకుంటున్నారని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఆర్టీసీ బస్ లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని మోడీ తప్పు పడుతున్నారన్నారు. మహిళల పట్ల మోడీకి ఉన్న వివక్షత అర్థమౌతుందన్నారు. మోడీ ముస్లిం రిజర్వేషన్ల విషయంలో ద్వంద వైఖరిని అవలంబిస్తున్నాడని అన్నారు. దేశంలో బుల్ డోజర్ కల్చర్ ను తెచ్చింది బీజేపీ పార్టీ, కాంగ్రెస్ కాదన్నారు.

# మెదక్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేయాలి

- డిజిపిని కలిసి కోరిన రఘునందన్ రావు




**హైదరాబాద్, మే 18 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్ రామిరెడ్డిని అరెస్ట్ చేయాలని బీజేపీ నేత రఘునందన్ రావు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వెంకట్ రామిరెడ్డి పాత్ర ఉందని మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చాడు. వెంటనే వెంకట్ రామిరెడ్డిని అరెస్టు చేయాలని డీజీపీని కలిసి రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వెంకట్ రామిరెడ్డికి సంబంధించిన మూడు కోట్లు తరలించినట్లు రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చారన్నారు. అయితే ఇప్పటివరకు వెంకట్ రామిరెడ్డిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంకట్ రామిరెడ్డిని ఎందుక అరెస్ట్ చేయడం లేదో.. ఆయనను ఎవరు కాపాడుతున్నారో చెప్పాలన్నారు. మంత్రి పొంగులేని వియ్యంకుడు కావడంవల్లే వెంకట్ రామిరెడ్డిని అరెస్ట్ చేయడం లేదా... ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని రఘునందన్ రావు అన్నారు. వెంకట్ రామిరెడ్డికి వ్యతిరేకంగా సాక్ష్యాలున్నా.. ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు.మాజీ డీసీసీ రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఆధారంగా వెంకట్ రామిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని రఘునందన్ రావు డీజీపీని కోరారు.

# సీఎం రేవంత్‌తో సినీ దర్శకుల భేటీ

- డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌కు ఆహ్వానం
- బృందంతో కలసిని వారిలో రామ్‌గోపాల్ వర్మ



**హైదరాబాద్, మే 18 (జనంసాక్షి) :** ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌ను తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించబోతోంది. ఈ వేడుక రావాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్, వైస్ ప్రెసిడెంట్ వశిష్ట, దర్శకులు అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్ శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తానని చెప్పినట్లు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. తెలుగు ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డికి మంచి విజన్ ఉందని, ప్రపంచ సినిమాకు టాలీవుడ్ హబ్‌గా మారేలా చేద్దామని సీఎం చెప్పినట్లు టీఎఫ్‌డీఏ అధ్యక్షుడు వీరశంకర్ తెలిపారు. వీర శంకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారిని నేను, హరీశ్ శంకర్, అనిల్ రావిపూడి, వశిష్ట కలిశాం. ఐదు నిమిషాలు మాట్లాడాలని కోరితే.. సుమారు గంట సేపు మాతో మాట్లాడారు. సినిమా ఇండస్ట్రీ గురించి సీఎం మాట్లాడటం చాలా సంతోషంగా అనిపించింది. చిత్ర పరిశ్రమ అభివృద్ధి గురించి సీఎం గారి విజన్‌కు ఆశ్చర్యం వేసింది. ప్రపంచ సినిమా హబ్‌గా టాలీవుడ్ మారాలని, ఆ దిశగా ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. వరల్డ్ క్లాస్ ఫిలిం ఇనిస్టిట్యూట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించాం. డైరెక్టర్స్ డేను ప్రపంచమంతా గుర్తుపెట్టుకునేలా ఈ ఈవెంట్ చేస్తున్నాం. సీఎం తప్పకుండా వస్తామని మాటిచ్చారు' అని చెప్పారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌ను దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ కూడా కలిశారు.



# 'మిషన్ భగీరథ'కు లీకేజీలు

**ఖానాపురం, మే 18 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పథకం నిర్వహణలో లీకేజీలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. మండలంలోని దాదాపు 90 శాతం గ్రామాల్లో మిషన్ భగీరథ పైపులైన్ల జాయింట్ల వద్ద లీకేజీలతో రోడ్లన్నీ బురదమయం కావడంతో ధ్వంసం అవుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. మిషన్ భగీరథ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ తాగునీరు అందించాలనే ఉద్దేశంతో చేపట్టినప్పటికీ ఈ పథకం కాస్త సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఊసురుమంటోంది. మండల కేంద్రంతో పాటు, గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొంది. మండల కేంద్రంలో అధికారులు నిర్లక్ష్యం కారణంగా లోపభూయిష్టంగా పైపులైను మరమ్మతులు, లీకేజీ సమస్యలతో ఇంటింటికి నీరు కలగానే మిగిలిపోతోంది. గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం నీరు సరాఫరా చేయాల్సిన అధికారులు, నీటిని సరాఫరా చేయక పోవడంతో ప్రజలు పడుతున్న కష్టాలు వర్ణాణాతీతం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని పలువురు గ్రామస్థులు కోరుతున్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



**జనగామ బ్యూరో, మే 18 (జనంసాక్షి) :** ఖమ్మం, నల్గొండ, ఖమ్మం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కోరారు. జనగాం జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్వర్యంలో పట్టుభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కార్యకర్తలు కష్టపడి పని చేసినందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. 9 ఏళ్లు కొట్లాడి దొరగాడిని బద్దలు కొట్టి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తెచ్చుకున్నామన్నారు. రాష్ట్రంలో ని ప్రతి సమస్య పై అవగాహన ఉన్న వ్యక్తి తీన్మార్ మల్లన్న అని, అందుకే యువకుల పక్షాన అండగా నిలిచే గొంతుగా తనకు అవకాశమిచ్చిందని తెలిపారు. ఇప్పుడు మండలిలో మరింత బలం చేకూరాలంటే తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిరుద్యోగులు, యువత పక్షాన ప్రతి సమస్యని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ,సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. జనగామ జిల్లాలో 14వేల ఓట్లున్నాయని, దీంట్లో 75% పై ఓట్లు తీన్మార్ మల్లన్న కి వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వాస్తవాలు చెప్పి వేయించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలలో 30వేల ఉద్యోగాలిచ్చిందని, ఒక కార్యకర్తగా నేను అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతిపక్షాలు చేసిన తప్పులను మన పై వేసి నిందిస్తారని, ప్రతి దానికి మనం సమాధానం చెప్పాలని, తాను చెప్తానని తెలిపారు. ప్రతిపక్షాల విషప్రచారాని తిప్పి కొట్టాలని, ఇది మనకు చాలా ముఖ్యమైన ఎన్నికలని తెలిపారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మంచి మెజారిటీ తో గెలిపించుకొని మనసత్తా చాటాలని కోరారు.

## ఉద్యోగుల సమస్యలపై
# డిప్యూటీ సీఎంకు వినతి



**హైదరాబాద్, మే 18 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) కేంద్ర సంఘ నాయకులు కస్తూరి వెంకట్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, నగరశాఖ ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హైదరాబాద్ ఉపాధ్యక్షుడు శంకర్ కలిసి ఉద్యోగుల సమస్యల వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగులకు రావలసిన నాలుగు డిఏ బకాయిలో ఒక డిఏ విడుదల చేయాలని, పిఆర్సి, హెల్త్ కార్డ్, సిపిఎస్ రద్దు, ఇతర ముఖ్య అంశాలపై చర్చించారు. దీనిపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. అతి త్వరలో ఉద్యోగుల అన్ని సమస్యలు పరిష్కరించబడతాయి అని తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంస్థలకు టీజీగా ఉత్తర్వులు


- టీఎస్ బదులు టీజీగా మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు పాటించాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 18 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ననుసరించి టీ ఎస్ కి బదులుగా టీజీ అని మార్చాలని ప్రభుత్వ శాఖల అధికారులు,పి ఎస్ యు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టిఎస్ బదులుగా టిజిగా మార్చాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు.ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ గా సూచించే 'టీఎస్' స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు.మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన అనుమతులు రాగా,తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్ కు బదులుగా టీజీని వినియోగించేందుకు అనుమతి జారి చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, పీఎస్ యులు, ఏజెన్సీల పేర్ల ముందు టిఎస్ కు బదులు టిజి గా మార్చాలని ఆదేశించారు.ఉదాహరణకు టీఎస్ఎన్పిడిసిఎల్ పేరును ఇక నుండి టిజిఎన్పిడిసిఎల్ గాను, టీఎస్ఆర్టీసీ పేరును టిజిఆర్టీసీగా మార్చాలని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు శనివారం సర్క్యులర్ జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని ఆయన సూచించారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫామ్ లు ,పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు ఆయన అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

# డీజిల్ కుంభకోణంపై విచారణ

- ఆర్డిఏంఏ షాహిద్ మసూద్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 18 (జనంసాక్షి) :** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారము ఆర్డిఎంఏ షాహిద్ మసూద్ పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరమైన ఆయన్ విలేకరులతో మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో 2022 సంవత్సరంలో రూ 8 లక్షల డీజిల్ కుంభకోణం జరిగిందని, దీనిపై అప్పుడు మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయగా గతంలో మున్సిపల్ కార్యాలయంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన బి నగేష్ ను వివరణ కోరగా ఆయన స్పందించకపోవడంతో అతన్ని అప్పుడు జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారన్నారు. దీనిపై విచారణకు త్రీమెన్ కమిటీ వేయగా వారు విచారణ చేసిన నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేశారన్నారు. కార్యాలయంలో నగేష్ కు సంబంధించిన జాయినింగ్ నుండి విధులు నిర్వహించిన కాలానికి సంబంధించిన ఫైళ్లను పరిశీలించి అతని స్టేట్మెంట్ రికార్డ్ చేసి అట్టి నివేదికను హైదరాబాద్ సిడిఎంఏ కు అందజేస్తానని ఆయన తెలిపారు. ఆయన వెంట మునిసిపల్ కమిషనర్ గోనె అన్వేష్, ఆర్డిఎంఏ కార్యాలయ సూపరిండెంట్ గుర్రం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నగరంలో మరో రియల్టర్ మోసం

- ప్రీలాంచ్ పేరుతో 60 కోట్లు దండుకున్న బిల్డర్
- ప్రజల ఫిర్యాదుతో పలువురి అరెస్ట్

**హైదరాబాద్, మే 18 (జనంసాక్షి) :** మరో రియల్ మోసం బయటకు వచ్చింది. ఇప్పటికే రియల్‌ర్ల మోసాల కారణంగా చిక్కులు వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో మరో ప్రీ- లాంచ్ ఆఫర్ మోసం బయటపడింది. భారతీ లేక్‌వ్యూ పేరుతో తక్కువ ధరకే ప్లాట్స్ అంటూ నమ్మించి కోట్లు దండుకున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కొంపల్లిలో భారతీ లేక్‌వ్యూ ప్రీ-లాంచ్ పేరుతో భారతీ బిల్డర్స్ చైర్మన్ దూపాటి నాగరాజు ఆఫర్ ప్రకటించారు. అతి తక్కువ ధరకు ప్లాట్స్ అంటూ 350 మంది నుంచి భారీగా వసూళ్లు చేశాడు. దాదాపు రూ. 60 కోట్ల వరకు జనం నుంచి వసూళ్లు చేశాడు నాగరాజు. అయితే డబ్బులు వసూలు చేసి నిర్మాణం చేపట్టలేదు . దీంతో భారతీ బిల్డర్స్‌పై సైబరాబాద్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సైబరాబాద్ ఎకనమిక్స్ అఫెన్స్ వింగ్ పోలీసులు నాగరాజుతో పాటు భారతీ బిల్డర్ ఎండీ శివరామకృష్ణ, సీఈఓ నరసింహారావులను అరెస్ట్ చేశారు.

# ఆస్తికోసం దారుణం

- తల్లీ కూతుళ్లను హత్య చేసిన దుండగుడు

**ఖమ్మం, మే18 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లాలో దారుణం జరిగింది. ఆస్తి కోసం ఓ వ్యక్తి తన తల్లి, ఇద్దరు కూతుళ్లను హతమార్చాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు తల తల్లితో పాటు ఇద్దరు కుమార్తెలను హత్య చేశాడు. తన పేరుపై ఆస్తి రాసివ్వలేదని కోపం పెంచుకున్న వెంకటేశ్వర్లు.. తల్లి పిచ్చమ్మ (60)ను గొంతు నులిమి హతమార్చాడు. అనంతరం ఇద్దరు కుమార్తెలు నీరజ (10), ఝాన్సీలను చంపి పరారయ్యాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పొలం తన పేరుపై రాయాలని కొన్నేళ్లుగా తల్లిని వెంకటేశ్వర్లు వేధిస్తున్నట్లు సమాచారం. వెంకటేశ్వర్లు ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ.. రెండేళ్ల క్రితం భార్యను హతమార్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

# సామ్యవాద స్వాప్నికుడు హోచిమన్ హోచిమన్

**చిన్న దేశమైన వియత్నాం, ప్రపంచ అగ్ర దేశాన్ని అమెరికాను గడగడలాడించిన వైనం సుమారు ఐదు దశాబ్దాలైనా నేటికీ అందరూ మరువ లేకపోవడం వెనుక ఆ దేశ సైద్ధాంతిక నిబద్ధత, నాయకుని ప్రతిభాపాటవాలను నెమరువేసుకొనుట సమంజసం.ఆ నాయకుడే హెూచిమన్. ఈయన జయంతి సందర్భంగా మరికొన్ని విషయాలు స్మరిద్దాం.**




హెూచిమన్ అనగా ప్రకాశవంతమైనవాడు అని అర్థం. నిజంగా ఈరోజు వియత్నాం అన్ని విధాలుగా ప్రకాశిస్తూ ఉండటానికి కారణం హెూచిమన్ దార్శనికతే...1890, మే 19న జన్మించిన హెూచిమన్ వ్యక్తిగత జీవితం కంటే విప్లవ జీవితాన్నే కోరుకున్న యోధుడు. 16వ శతాబ్దం వరకూ ఒక వెలుగు వెలిగిన వియత్నాం దేశం, ఆతర్వాత కాలంలో అంతర్యుద్ధాలు, రాజకీయ అస్థిరత్వంతో కాలం వెలిబుచ్చుతూ, చివరికి 1894 నాటికి ఫ్రెంచ్ వలస ప్రాంతంగా మారింది. తదుపరి మూడు ముక్కలు చేసారు. వీరి పాలనలో విసుగు చెందిన వియత్నామీలు అసంతృప్తితో వ్యతిరేక ఉద్యమాలు ఫ్రెంచ్ పాలకులపై సంధించారు. మొదటి ప్రపంచ యుద్ధానంతరం హెూచిమన్ ఫ్రెంచ్ కమ్యూనిస్టు పార్టీ స్థాపనలో పాలు పంచుకున్నాడు. అప్పటికే లెనిన్ భావజాలం అందిపుచ్చుకున్న హెూచిమన్ తన సొంత దేశంలో ఫ్రెంచ్, జపాన్ పాలనకు చరమగీతం పాడాలని నిర్ణయించుకుని, తగిన సమయం కోసం ఎదురు చూడసాగాడు.

లిలిలి రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఓటమితో, ఆయన మార్గం సుగమం అయింది. అదే సమయంలో ఉత్తర ప్రాంతం వియత్నాంను గెరిల్లా సైన్యంతో హస్తగతం చేసుకుని హెూచిమన్ "డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ వియత్నాం" గా ప్రకటించాడు. అయితే ఫ్రెంచ్ తన వలస పాలనను వదులుకోవడానికి సిద్ధంగా లేదు. సుమారు 8 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఉత్తర ప్రాంతం మీద మాత్రమే పూర్తి పట్టు సాధించగలిగాడు. అదే సమయంలో దక్షిణ వియత్నాంలో అమెరికా సహకారంతో నడుస్తున్న ప్రభుత్వంపై అక్కడ ప్రాంత ప్రజలు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. దానికి హెూచిమన్ సహాయసహకారాలు అందించారు. ఆయన స్ఫూర్తితో పనిచేసిన నేతలు అమెరికా సామ్రాజ్యవాదాన్ని కూకటివేళ్లతో పెకలించి "ఐక్య వియత్నాం" అనగా నేటి ఆధునిక వియత్నాం ఆవిర్భావాన్ని 1975లో సాధించి, నేడు అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, సోషలిజానికి మారుపేరుగా ఈ అవనిలో నేడు ప్రకాశిస్తూ అందరూ ఆశ్చర్యపోయేలా అడుగులు ముందుకు వేస్తుంది. కరోనా కాలంలో అమెరికాతో సహా పలు అభివృద్ధి చెందిన దేశాలు అతలాకుతలం అయి, ప్రాణనష్టం తోపాటు ఆర్థిక నష్టం చవిచూడగా, గణాంకాలు ప్రకారం ఒక్క కరోనా మరణం సంభవించకుండా ప్రపంచపటంలో ప్రకాశించడానికి కారణం హెూచిమన్ అందించిన సోషలిస్టు సైద్ధాంతిక పాలన. ఆయన దృష్టిలో సోషలిజం అనగా "ప్రజలతో మమేకం కావడం, ప్రజల అభిప్రాయాలను గౌరవించడం, ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడం".... ఇటువంటి భరోశ ఇచ్చే దేశాలను చేతివేళ్ళతో లెక్కించవచ్చు... అవికూడా ఈ సిద్ధాంతం ఆధారంగా నడిచే దేశాలే..


లిలిలి చదువుకున్న సమయంనుంచి మార్క్సిస్ట్ భావాలను మస్తిష్కంలో ముద్రించుకున్న హెూచిమన్ తన జీవితాంతం ఆ ఆశయం సాధనకై పరితపించాడు. ఏజెంట్ ఆరెంజ్ విషప్రయోగం చేస్తూ వియత్నాం పోరాట యోధులును ఏరిపారేదాం అని అనుకున్న అమెరికా సామ్రాజ్యవాద విస్తరణను , అమెరికాలో తన సొంత దేశంలోనే ఆనాటి ప్రభుత్వంపై విమర్శలు ఎదుర్కొనేటట్లు చేసాడు .చివరికి తన దేశాన్ని పరాయి పాలన నుంచి పూర్తిగా విముక్తి 1975లో కలిగినా, దాని వెనుక పోరాట యోధుడు హెూచిమన్ దార్శనికత ఉన్నది అనేది వాస్తవం... అయితే ఈ నాటికీ అభివృద్ధి చెందుతున్న దేశాలపై, అభివృద్ధి చెందిన దేశాలు అనేక రకాల అణచి వేతలను, ఆంక్షలు విధిస్తూ వారి చెప్పుచేతల్లో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల భారత్ – ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందం" చాంద్ హార్" ఒప్పందం పట్ల అమెరికా గుర్రుగా ఉండుట మనం చూస్తూనే ఉన్నాం... అన్ని దేశాల సార్వభౌమాధికారం అందరూ గౌరవించాలి. ఐక్యరాజ్యసమితి కూడా అందరి యెడల సమభావం కలిగి, తన స్వయం ప్రతిపత్తి కాపాడుకోవాలి. ఏ ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి ఏర్పడిందో ఆ ఆశయాలు సాధనలో ముందుకు సాగాలి. అందరి మన్ననలు పొందాలి. సోషలిస్టు భావాలతో తన జీవితాంతం ప్రయాణం చేసిన హెూచిమన్ స్ఫూర్తితో, నేటి ప్రజానీకం పయనించుటయే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి....

**(ఆదివారం 19-5-24న హెూచిమన్ జయంతి సందర్భంగా..)**



**ఐ.ప్రసాదరావు**
**6305682733**

# ఫలితాల మీద టెన్షన్.. టెన్షన్!



**దేశంలో పార్లమెంట్ ఎన్నికల కు సంబంధించి జూన్ 4న రానున్న ఫలితాల మీద ఆసక్తి ప్రతీ గెలుపును ఆశించే రాజకీయ పార్టీ లలో టెన్షన్ నెలకొన్నది. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల మీద అన్నిచోట్లా చర్చ జరుగుతుంది. ఏపీ లో అసెంబ్లీ ఎన్నికలు కూడ జరిగాయి. ఏపీలో సర్వే లు స్పష్టంగా మరోసారి ప్రస్తుత అధికారంలో ఉన్న వైఎస్ఆర్సీపీ, సీఎం వైఎస్. జగన్ మళ్ళీ అధికారంలోకి రావడమే కాకుండా అత్యధిక ఎంపీ సీట్లు సాధించి కేంద్రంలో కీలకంగా మారె అవకాశం ఉంది, అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.**

ఒడిశా లోనూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ప్రజలు ఓటు వేశారు. ఇక్కడ సీఎం నవీన్ పట్నాయక్ మళ్లీ అధికారం చేపట్టి, పార్లమెంట్ లోనూ అత్యధికముగా సీట్లు పొంది, కేంద్రం లో కీలకం అవుతారు అంటున్నారు.తెలంగాణ లో కాంగ్రెస్ కు ఎంపీ స్థానాలు 10 దాటుతాయి. ఇంకా ఒకటి, రెండు సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదు, బీజేపీ ఆశిస్తున్నట్లు పది సంగతి పక్కన బెడితే 4 సీట్లు సాధించడమే కష్టమే, గా కనిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితులలో పీఎం మోదీ ఏం మాట్లాడుతున్నారో చూస్తే, విన్న వారే ఆగం అయ్యే పరిస్థితి ఉన్నది. తాజాగా పీఎం మోదీ రాముని మందిరంను కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బుల్ డోజర్ తో కూల్చేస్తారు తారు అంటారు, పీఎం మోదీ! దీనిని ఫ్రస్టేషన్ కాక ఏమంటారు. నిజానికి యూపీ లో అక్కడి సీఎం యోగి ఆదిత్యనాథ్ కు బుల్డోజర్ బాబాగా పేరున్నది.ఆయన నే ముందు బుల్డోజర్ నీతిని అమలు చేసారు. విషయం జగమెరిగిన సత్యం

## పీఎం పక్కనే బుల్డోజర్ బాబా!

బుల్ డోజర్ బాబా పక్కన బెట్టుకుని, ఇలాంటి మాటలు మాట్లాడడం తగునా? పీఎం గారు!ఈ పరిస్థితి లో ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయి! ఎవరికి ఎన్ని సీట్లు వస్తాయి? ఎవరి ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పీఎం ఎవరు లాంటి చర్చ జరుగుతున్నది.ఈ ఎన్నికల్లో బీజేపీ 2019 తో పోల్చితే,ప్రతీ చోట రిజల్ట్ లో నష్టానికి గురి అవుతున్నది.ఈ విషయం ను పసిగట్టిన పీఎం కాంగ్రెస్ పార్టీ ని, విపక్ష పార్టీ ల ను, ఆపార్టీ ల నేతలను టార్గెట్ చేస్తి మాట్లాడుతున్నారు. వ్యక్తిగత ఆరోపణ చేస్తున్నారు. యువతకు, మహిళలకు ఈసారి కూడ తాము అధికారంలోకి వస్తే ప్రత్యేక పథకాలను అమలు చేస్తామని పీఎం మొదటి సారి ఒక మాట చెప్పారు. బీజేపీ మ్యానుఫాస్టోలో లేని విషయం ఇది!మొత్తానికి పీఎం మోదీ పరిస్థితి ఇప్పుడు, తెలంగాణ లో అన్నట్లు, మతి ఉండి మాట్లాడుతున్నారా? మతి లేక మాట్లాడుతున్నారా? అనే విధంగా ఉందంటే అతిశయోక్తి కాదు!

## మార్పు కోరుతున్న ప్రజలు!

దేశంలో ఇప్పుడు ప్రజల్లో మార్పు కావాలి, మార్పు రావాలి అనే ఆకాంక్ష ఉన్నది. ఆ ఆకాంక్ష తోనే ఓట్లు వేస్తున్నారు. అబద్ధం, నిజం మధ్యన జరుగుతున్న ఈ బ్యాలెట్ పోరులో ఇండియా కూటమి అనుకూల పవనాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎవరూ ఎంత మొత్తుకున్నా, ఎన్ని విద్వేషాలు రెచ్చగొట్టినా పరిస్థితి మారేటట్లు కనిపించడం లేదు! మార్పు ఖాయం అనే సంకేతాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ అనుకూల ఒడిలో మీడియా లో మార్పు కనిపిస్తున్నది. కొంత ఇండియా కూటమి వార్తలను కవర్ చేస్తున్నట్లు కనిపిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫాస్టో జనం లోనికి వచ్చిన నాటినుంచి అందులో ప్రతీ అంశం ను వక్రీకరించడం మినహా, తమ మ్యానుఫాస్టో సంగతి,ఒక్క ప్రజా అనుకూల విషయం ను పీఎం మోదీ చెప్పలేదు!

## ఏది బీజేపీ మ్యానిఫెస్టో!

2036 లో దేశంలో ఒలంపిక్స్,2047 లో మేకిన్ ఇండియా గురించి చెబుతారు! పది ఏండ్లలో ఉపాధి, అధిక ధరలు, పెరిగిన అసమానతలు, పేదరికం తాంగ్గించడానికి చేసింది ఏమి? రైతుల ఆదాయం పెంపు ఎక్కడ? ఆ హామీ ఏమైంది? మహిళల పై దాష్టికాలు పెరిగినాయి,రైతులకు ఎమ్మెస్పి గ్యారంటీ, రుణమాఫీ పై ఏం చేసారో పీఎం మోదీ చెప్పరు! మరో ఐదు ఏండ్లు అధికారం అడుగుతున్నారు. పది ఏండ్లలో చేసింది, చూసింది ట్రైలరే నట, అసలు పిక్చర్ ఇప్పుడు, మూడో సారి అధికారం ఇస్తే చూపిస్తాను అంటారు మోదీ జీ! ట్రైలర్ చూసిన ప్రజలు, అసలు పిక్చర్ చూసే ఓపికతో ఉన్నారా? లేదా? జూన్ 4 న తేలిపోనున్నది!టెన్షన్ వద్దు అటెన్షన్ గా ఉంటే చాలు!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# డ్రోన్.. టెక్నాలజీ వ్యవసాయంలో గేమ్‌ఛేంజర్

***భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ. మెజారిటీ గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ప్రధాన ఆదాయ వనరు. సుమారు 77 శాతం ప్రజానీకం వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 17.5 శాతం వ్యవసాయ రంగం ద్వారా సమకూరుతుంది . ప్రస్తుతం ఈ రంగం ఉత్పాదకతలో క్షీణత, వాతావరణ అననుకూలత, వ్యవసాయ కూలీలు సంఖ్య తగ్గడం, అధిక రసాయన మందులు వాడకం, నైపుణ్యంతో కూడిన మానవ వనరుల లేమి లాంటి సవాళ్లను ఎదుర్కుంటోంది. ఈ సవాళ్లును అధునాతన సాంకేతికతల సహాయంతో పరిష్కరించవచ్చు.***



ఫిక్స్‌డ్-వింగ్ డ్రోన్‌లు పెద్ద ఎత్తున వ్యవసాయ కార్యకలాపాలకు బాగా సరిపోతాయి. అవి ఒకే పరికరంలో విస్తృతమైన ప్రాంతాలను సమర్థవంతంగా కవర్ చేస్తాయి. విస్తారమైన వ్యవసాయ భూములను సర్వే చేయడానికి వాటిని అనువైనవిగా చేస్తాయి. వ్యవసాయంలో డ్రోన్లు ఉపయోగించడం వలన సామాజికంగా, ఆర్థిక పరంగా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుంది. డ్రోన్లు టెక్నాలజీతో నేల విశ్లేషణ చేసి ఎటువంటి వ్యవసాయ రసాయనాలు వాడాలో తెలుసుకోవచ్చు. డ్రోన్లు నష్టం లేదా మునిగిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి అవసరాలను పర్యవేక్షించడానికి దోహదం చేస్తాయి. నీటిపారుదల పద్ధతులను ఆప్టిమైజ్ చేయడానికి మరియు నీటి వనరుల సమర్థవంతమైన వినియోగాన్ని నిర్ధారించడానికి ఈ సమాచారం కీలకం. సరైన నీటిపారుదల నిర్వహణ పద్దతులు అవలంబించి పంట పర్యవేక్షణ చేసి పంట ఆరోగ్యాన్ని అంచనా వేయవచ్చు. పశువుల పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ, జియో-ఫెన్సింగ్, పంట బయోమాస్, నష్టం అంచనా, మిడతల నియంత్రణ మొదలగు పనులను చేయొచ్చు. రైతుల సమయం, శ్రమ, నీరు ఖర్చులను తగ్గిస్తుంది. వివిధ రసాయన ప్రభావాల నుండి రైతులను రక్షిస్తుంది. మెరుగైన సామర్థ్యం కలిగిన డ్రోన్‌లు భూమిలోని పెద్ద పంట పొలాలను త్వరగా మరియు సమర్థవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి మరియు పంటలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఇది సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుంది. ఏదైనా వృక్ష సంపద లేదా పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు మరియు తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలలో వాస్తవ పరిస్థితిని అంచనా వేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఈ అంచనా ఆధారంగా ఈ ముట్టడిని ఎదుర్కోవడానికి అవసరమైన రసాయనాలను ఎంత పరిమాణంలో ఉపయోగించాలో తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగ పడుతుంది. దీనికి అయ్యే ఖర్చును తగ్గించుకోవచ్చు. డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ మరియు పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్ మరియు స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు.

## కాలం శ్రమ డబ్బు ఆదా అవుతుంది

దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంట చల్లడం సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని డబ్బును ఆదా చేస్తుంది. ఇది పంట ఉత్పత్తి యొక్క పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. ఏటవాలులు లేదా అధిక-వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది ప్రమాదాలు మరియు గాయాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. నానో-యూరియా మరియు నానో-డి ఎ పి లను పిచికారీ చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు, ఇవి కొత్త రకాలైన ఎరువులు, ఇవి సాంప్రదాయక వాటి కంటే మరింత ప్రభావవంతమైన మరియు పర్యావరణ అనుకూలమైనవి.

## పంట ఉత్పాదకత పెరుగుతుంది

ఈ ఎరువులు పంట ఉత్పాదకతను 8% నుండి 25% పెంచుతాయి. పర్యావరణ ప్రభావాన్ని 50-70% తగ్గిస్తాయి. మాన్యువల్ కార్మికుల అవసరాన్ని తగ్గించడం, పురుగుమందులు ఇతర రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తాయి. పురుగుమందులు, ఎరువులు ఇతర రసాయనాలను పంటలపై ఖచ్చితమైన సమర్థవంతమైన పద్ధతిలో పిచికారీ చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది వనరుల వృధాను తగ్గించడానికి, రైతులును, పర్యావరణాన్ని హానికరమైన రసాయనాల నుండి కాపాడడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు వృక్షసంపద సూచికల గణనను ఎనేబుల్ చేస్తాయి. ఆకు విస్తీర్ణం, క్రమరాహిత్యాలను గుర్తించడం, చికిత్స సమర్థత, ముట్టడి మరియు ఫినాలజీపై సమాచారాన్ని అందిస్తాయి. ఈ డేటా రైతులకు ప్రత్యేక శ్రద్ధ లేదా చికిత్స అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించడంలో సహాయపడుతుంది. పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా మరియు అనుకూలమైన రీతిలో రవాణా చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. దీని వల్ల పంట కోత అనంతర నష్టాలను తగ్గించి, రైతుల లాభాలను పెంచవచ్చు. విత్తనాలు, మొక్కలు మరియు ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి మరియు రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు.

## పంటల మ్యాపింగ్ చేయొచ్చు

డ్రోన్లు అధిక-రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేయగలవు, రైతులకు వారి పంటల యొక్క వివరణాత్మక వీక్షణను అందిస్తాయి. డ్రోన్‌లను వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. ఇది భూ వివాదాలను పరిష్కరించడానికి మరియు భూమి హక్కుల భద్రతను నిర్ధారించడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు పంటల నాణ్యత మరియు పరిమాణాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించగలవు.

## దిగుబడి సమాచారం అందిస్తుంది

కూలీలు లభ్యత లేక అధిక వ్యయం, పొలంలో రసాయనాలు వేసేటప్పుడు వాటితో తాకడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, పురుగులు లేదా జంతువులు కాటు వంటి అనేక సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంలో, డ్రోన్లు హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో కలిపి ఈ ఇబ్బందులను నివారించడంలో రైతులకు సహాయపడతాయి. పంట ఆరోగ్యం, పెరుగుదల మరియు దిగుబడిపై సమాచారాన్ని అందించగలవు. ఇది రైతులు సమస్యలను ముందుగానే గుర్తించి, తదనుగుణంగా దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు సహాయపడుతుంది. ఫిక్కీ నివేదిక ప్రకారం డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి భారతదేశ ఉత్పాదక సామర్థ్యాన్ని సుమారు 50 బిలియన్ల డాలర్లకు మెరుగుపరుస్తుంది మరియు 500,000 ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగాలను సృష్టించగలదు. డ్రోన్‌లు పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా మరియు సౌకర్యవంతంగా రవాణా చేయడానికి ఉపయోగించవచ్చు. ఇది పంట తర్వాత నష్టాలను తగ్గించడానికి మరియు రైతుల లాభాలను పెంచడానికి సహాయపడుతుంది. విత్తనాలు, మొక్కలు మరియు ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి మరియు రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు రైతులకు అనేక ప్రయోజనాలను అందజేస్తుండగా, ఈ సాంకేతికతను అవలంబించకుండా నిరోధించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్‌ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరాన్ని తగ్గిస్తుందని, తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది డ్రోన్‌లను స్వీకరించడానికి రైతులలో ప్రతిఘటనను మరియు విముఖతను సృష్టించవచ్చు, డ్రోన్ సాంకేతికత యొక్క సామర్థ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించు కుంటే భారతదేశంలోని లక్షలాది మంది రైతుల వ్యవసాయ రంగాన్ని మరియు జీవితాన్ని ఇవి మారుస్థాయి.

## ప్రభుత్వ సహాయం

కేంద్ర ప్రభుత్వం కిసాన్ డ్రోన్ పథకాన్ని అమలు చేస్తుంది.కృషి విజ్ఞాన కేంద్రాలు, ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లు మరియు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల కోసం డ్రోన్లు సబ్సిడీపై అందించనున్నారు. వ్యక్తిగత ఉపయోగం కోసం కొనుగోలు చేసినప్పుడు డ్రోన్ ధరలో 40% నుండి 50% వరకు సబ్సిడీ పొందవచ్చు.



**డీజే మోహన్‌రావు**
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

# భూమి పుత్రుడు రైతు

అన్నదాత అందరికీ అన్నం పెట్టే రైతు
ఎండనకా వాననకా శ్రమించే రైతన్న
తను శ్రమించి అందరికీ అన్నం పెట్టే రైతు
తను చేసే పనిని దైవంగా నమ్మె రైతు!!!
బంగారు లాంటి పంటలు పండించే రైతన్న
వ్యవసాయ క్షేత్రమే తన ప్రపంచం
వానలో నానుతూ చలిలో వణుకుతూ నేలను దున్నే రైతు
హలం పట్టి అందరి కోసం శ్రమించే రైతు!!!
రైతు త్యాగానికి ప్రతీకగా నిలుస్తాడు
రైతు నడుము వంచి కష్టించి
పాడిపంటలు పండించే రైతు
రైతు కష్ట ఫలితమే దేశ సౌభాగ్యం!!!
సమాజానికి రైతే వెన్నెముక
జై జవాన్ జై కిసాన్
అన్నదాతలకు అండగా నిలుద్దాం
రైతన్నలను గౌరవిద్దాం రైతులకు విలువనిద్దాం!!!



**దేవులపల్లి రమేశ్**
**నంగునూర్, సిద్దిపేట జిల్లా**
**9963701294**

# మహిళా కార్యశాలలకు ఆహ్వానం

గాజు పెంకులపై డాన్స్ వేద్దామా? మంటలతో ఆట ఆడదామా? వేడి నూనెలో కాలే బజ్జీలను చేయితో తీసి ఆరగిద్దామా? నీళ్లలో కరిగిన పసుపు కుంకుమ పొడిపొడిగా తీసి చల్లుదామా? ఇలాంటి ఎన్నెన్నో మహత్యాలు - అద్భుతాలు, మాయలు - మహిమలు మనం చేసి వాటి వెనకాల ఉండే మర్మాన్ని తెలుసుకుందామా?

మాయల మహిమల గుట్టురట్టు చేస్తూ నేర్పే వర్క్ షాప్ విజ్ఞానదర్శిని, టీపీఎస్‌కే కేవలం మహిళల కోసం నిర్వహిస్తున్నాయి.

ఈ వర్క్ షాప్ మే నెల 26వ తేదీ ఆదివారం ఉదయం 9:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాదు బాగ్ లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుంది. ఈ వర్క్ షాప్ లో పాల్గొనాలనుకునే మహిళలు ఈ కింది గూగుల్ ఫాం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

**Google form:**
**https://forms.gle/NKacYni4DY7U67iB7**

మహిళామణులు అందరికీ ఇదే మా ఆహ్వానం. రండి.. మహత్యాలను నేర్చుకుందాం. వాటి బండారాన్ని బయటపెడదాం. వైజ్ఞానిక మహిళా శక్తిని లోకానికి చాటుదాం.

**డా.ప్రతిభాలక్ష్మి, హిమబిందు, భూపతి, రమేష్**
**విజ్ఞానదర్శిని, టీపీఎస్‌కే**

# ఎవరికెరుక..?

ఆంధ్రా ఎన్నికల్లో
ఓటర్లు పోటెత్తారు
ప్రజాప్రతినిధులు...
రాజకీయ మేధావులు...
జ్యోతిష్యాస్త్ర పండితులు...
ఎవరి అంచనాల్లో వారు
తనమునకలై ఉన్నారు
తలలు పట్టుక్కూర్చున్నారు
జుట్లు పీక్కుంటున్నారు
ఈ ఎన్నికల హెూరుగాలి
కూటమి ఓటమి వైపో...
ప్రభుత్వపథకాల వైపో...
ఎటు వీచిందో అర్థం కాక...
పోలింగ్ కేంద్రాల వద్ద
ఒక వైపు లబ్ధిదారులు...
ఒకవైపు చీమలబారులు...
కసితీరా కక్షతో ఓటేసి హాయిగా
ప్రశాంతంగా నిద్రపోతున్నారు
నరాలుతెగే టెన్షన్ భరించలేక
పాపం అభ్యర్థులకు నరకమే...
విహారయాత్రలకు పయనమే...
ఔను అత్యంత
ఉత్కంఠ భరితంగా
ప్రశాంతంగా జరిగిన
పోలింగ్ లో విజృంభించిన
ఈ ఓటరు మాంత్రికులు
తమ ఎడమచేతి చూపుడు
వేలికి వేసిన ఒక్క సిరాచుక్కతో
ఎవరి తలరాతలు తిరగరాశారో..?
ఎవరి జాతకాలను
మార్చివేశారో..?
ఎవరికి కరెంట్ షాక్
ట్రీట్మెంట్ ఇచ్చారో..?
ఎవరిని బంగాళా
ఖాతంలో కలిపేశారో..?
ఎవరికి ప్రేమతో...
పట్టాభిషేకం కట్టారో...?
ఎవరిని రాజకీయ
సమాధిలోకి నెట్టారో..?
ఎవరికెరుక...?
ఎవరికెరుక...?
ఆ ఓటరు మాంత్రికులకు...
ఓట్లను పీకలదాకా
మెక్కిన ఆ
ఈ.వి.యంలకు...
పైనున్న ఆ పరమాత్మ
తప్ప...



**పోలయ్య**
**కూకట్లపల్లి**
**అత్తాపూర్**
**హైదరాబాద్**

# బుక్ చేసిన 24 గంటల్లో ట్యాంకర్ డెలివరీ..!



## ఏకకాలంలో ఎండీ రివ్యూలు -ఆకస్మిక తనిఖీలు

**మరోవైపు ఎండీ సుదర్శన్ రెడ్డి పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది మొదలు.. జలమండలి ఉన్నతాధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. ఆయా ప్రాంతాల జీఎంలు, సీజీఎంలతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఏక కాలంలో రివ్యూలు, ఆకస్మిక తనిఖీలు చేశారు. అంతేకాకుండా సీసీ కెమెరాల ద్వారా ఆన్ లైన్ మానిటరింగ్ చేశారు.**

**హైదరాబాద్ మే 18 (జనం సాక్షి)**

హైదరాబాద్ మహానగరంలో వేసవిలో ఏర్పడ్డ డిమాండ్‌ను అధిగమించి.. వినియోగదారులు ట్యాంకర్ బుక్ చేసుకున్న 24 గంటల్లో ట్యాంకర్ డెలివరీ చేసే స్థాయికి జలమండలి చేరుకుంది. గతేడాది వర్షాలు లేకపోవడంతో హైదరాబాద్‌లో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. దీంతో వేసవి ప్రారంభం కాకముందే ఫిబ్రవరి నెల నుంచే నీటికి డిమాండ్ ఏర్పడింది. బోర్లపై ఆధారపడే ప్రాంతాల ప్రజలు హైదరాబాద్ కు తాగునీరు సరఫరా చేస్తున్న జలమండలిపై ఆధారపడ్డారు. జలమండలి సరఫరా చేసే ట్యాంకర్లను భారీగా బుక్ చేసుకున్నారు. ముఖ్యమంగా పలు ప్రాంతాల్లోని 30 వేలకు పైగా ప్రజలు పూర్తిగా ట్యాంకర్లపైనే ఆధారపడిన పరిస్థితి. వినియోగదారుల నుంచి వచ్చిన డిమాండ్‌తో జలమండలి అప్రమత్తమైంది. కానీ రోజు రోజుకీ డిమాండ్ విపరీతంగా పెరిగిపోవడంతో 2, 3 రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసే స్థితి వచ్చింది. ఆలస్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేక దృష్టి సారించారు. జలమండలి ఉన్నతాధికారులతో పలుసార్లు సమీక్షలు నిర్వహించి 24 గంటల్లోపు ట్యాంకర్ డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### గతేడాది కంటే అదనపు నీటి సరఫరా

అధిక డిమాండ్ కారణంగా హైదరాబాద్ నగరానికి గతేడాదితో పోలిస్తే.. ఈ వేసవిలో జలమండలి అదనంగా నీటి సరఫరా చేసింది. ఈ వేసవిలో 580 ఎంజీడీల నీటి సరఫరా చేశారు. గతేడాదితో పోలిస్తే.. 20 ఎంజీడీలు అదనపు నీటిని నగర వాసులకు జలమండలి సరఫరా చేసింది. ఇప్పటి వరకు ఇదే అత్యధిక సరఫరా కావడం విశేషం. జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ, అధికారులు, సిబ్బంది సమష్టి కృషి ఫలితంగా పరిస్థితి అదుపు లోకి వచ్చి.. ట్యాంకర్ బుక్ చేసిన 24 గంట ల్లోగా డెలివరీ చేసే స్థితికి జల మండలి చేరుకుంది.

### జలమండలి తీసుకున్న చర్యలు

వినియోగదారులకు వేగంగా సేవలందించేందుకు జలమండలి నడుం బిగించింది. అందుబాటులో ఉన్న అన్ని అవకాశాల్నీ వాడుకుంది.

1.అందులో ప్రధానమైనవి ట్యాంకర్ల సంఖ్య పెంచడం. కొత్త ట్యాంకర్ల కొనుగోలుతో పాటు ఇతర సోర్సుల నుంచి అద్దెకు తెచ్చుకోవడం లాంటివి చేసింది.

2.రెండోదిగా వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లు, వాటర్ ఫిల్లింగ్ పాయింట్లను పెంచుకోవడం. సరిపడా ట్యాంకర్లు ఉన్నా ఫిల్లింగ్ స్టేషన్ల దగ్గర వేచి చూసే పరిస్థితి ఉండొద్దని వాటితో పాటు ఫిల్లింగ్ పాయింట్ల సంఖ్యను కూడా పెంచారు. 3.మూడోదిగా అదనపు సిబ్బందిని సమకూర్చుకోవడం. ట్యాంకర్లు ఉన్నా.. వాటిని నడిపేందుకు సిబ్బంది లేకపోవడంతో.. జీహెచ్ఎంసీ నుంచి కొంత మంది డ్రైవర్లను సమకూర్చుకున్నారు. దీంతో పాటు వినియోగదారులకు వేగంగా ట్యాంకర్ డెలివరీ చేసేందుకు మూడు



షిఫ్టుల్లో పనిచేసేలా సిబ్బంది ఏర్పాటు చేసుకున్నారు.

4.ట్యాంకర్ డెలివరీ, పర్యవేక్షణ కోసం జలమండలి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసింది. దీంతో పాటు వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేకంగా " ట్యాంకర్ మేనేజ్ మెంట్ సెల్ " ఏర్పాటు చేసింది. ఈ సెల్.. జలమండలి పరిధిలోని వివిధ సర్కిళ్లు, డివిజన్లు, సెక్షన్ల నుంచి సమన్వయం చేసుకుని వినియోగదారులకు మంచి సేవలు అందించేలా చర్యలు తీసుకుంది. 5.అన్ని ఫిల్లింగ్ స్టేషన్లలో ఉన్న సీసీ కెమెరాలు.. ప్రధాన కార్యాలయానికి అనుసంధానం కావడంతో.. వాటిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో పర్యవేక్షించారు. 6.ట్యాంకర్ బుకింగ్ మొదలు...డెలివరీ వరకు సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు జలమండలి ప్రత్యేక యాప్ రూపొందించింది. ఫుడ్ డెలివరీ యాప్ తరహాలో ట్రాకింగ్ యాప్ తయారు చేసింది. దీని వల్ల వినియోగదారులు తాము బుక్ చేసుకున్న ట్యాంకర్ ఎక్కడి వరకు వచ్చిందో ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఇప్పటికే ఈ యాప్ ను ప్రయోగాత్మకంగా పలు ఫిల్లింగ్ స్టేషన్స్ లో అమలు చేసి పరీక్షిస్తున్నారు.

### ఎమర్జెన్సీ పంపింగ్

హైదరాబాద్ నగర వాసులకు నిరాటంక తాగునీరు అందించేందుకు జలమండలి ఎప్పుడూ కృషి చేస్తుంది. వేసవిలో తలెత్తిన సమస్యకు పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తాగునీరు సరఫరా చేసేందుకు ఏప్రిల్ 20న నాగార్జున సాగర్ జలాశయంలో 10 పంపులతో ఎమర్జెన్సీ పంపింగ్ ప్రారంభించారు. అవసరాన్ని బట్టి.. ఇటు ఎల్లంపల్లి జలాశయం నుంచి కూడా ఎమర్జెన్సీ పంపింగ్ కోసం ఏర్పాట్లు చేశారు.

### ట్యాంకర్ బుకింగ్, డెలివరీ సరళి

| క్ర.సం | వివరాలు | మార్చి 1 నాటికి | మే 17 నాటికి |
|---|---|---|---|
| 1 | మొత్తం ట్యాంకర్లు | 584 | 872 |
| 2 | ఫిల్లింగ్ స్టేషన్లు | 72 | 89 |
| 3 | ఫిల్లింగ్ పాయింట్స్ | 120 | 164 |
| 4 | రోజూవారీ బుకింగ్స్ | 3150 | 4065 |
| 5 | రోజూవారీ డెలివరీ | 4500 | 6016 |
| 6 | సరాఫరా చేసిన ట్రిప్పులు | 1,70,000 | 1,41,550 |

# వర్షాకాల ప్రణాళికకు సిద్ధం కావాలి




**హైదరాబాద్ మే 18 (జనం సాక్షి)**

వర్షాకాల ప్రణాళికకు సన్నద్ధం కావాలని ఎండీ సుదర్శన్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు వర్షాకాల ప్రణాళిక సన్నద్ధతపై ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎండీ మాట్లాడుతూ.. అనుకున్నదాని కంటే ముందే.. రుతుపవనాలు వచ్చే అవకాశముందుని వాతావరణ శాఖ తెలిపన నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా అధికారులు అప్రమత్తం కావాలని సూచించారు. తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి భద్రత సామగ్రి, రెయిన్ కోట్స్ సరిపడా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. ఒక వేళ సామగ్రి అవసరం అయితే ఉన్నతాధికారులకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. ఎయిర్ టెక్ యంత్రాలు, సిల్ట్ కార్ట్ వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. వచ్చే వారం నుంచే క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. వర్షాలు ప్రారంభం కాక ముందే అన్ని పరిస్థితుల్ని ఎదు ర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, డైరెక్టర్ ఆపరేషన్స్-1 అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్- 2 స్వామి, సీజీఎంలు, జీఎంలు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**తాండూరు మే 18 (జనం సాక్షి)**

రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పేర్కొన్నారు. శనివారం తాండూరు మండలం చెంగోల్ గ్రామ వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ రైతులు పండించిన గిట్టుబాటు ధరను చెల్లిస్తూ వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకూడదని ఆయన భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యాన్ని సేకరించాలని వరి కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ ని ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లర్లకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని లారీలలో ఎత్తేందుకు వీలుగా కూలీల సంఖ్యను పెంచుకోవాలని ఆయన సూచించారు. ధాన్యాన్ని సేకరించిన రైతుల వివరాలను ఆన్ లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టం లో (ఓపిఎంఎస్ ట్యాబ్) పొందుపరచాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, ధాన్యం తడవకుండా టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని పిపిసి ఇన్చార్జికి ఆయన సూచించారు. వర్షం పడే సూచనలను అనుసరించి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా రైతులకు సూచించాలని తెలిపారు. వరి ధాన్యంను శుభ్రపరచి, తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకొని వరి సేకరణ కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు సూచించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, డిసిఎంఎస్ మేనేజర్ ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# ఎప్సెట్ 2024 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయకేతనం



## శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత రమేష్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, మే 18 (జనం సాక్షి) :**


ఎప్సెట్ 2024 ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మా శ్రీ చైతన్య విద్యార్థుల అద్భుత ర్యాంకులు సాధించారని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అభిరామ్ 206, ధనుష్ కుమార్ 566, మణిదీప్ రెడ్డి 751, వీరుకాక 10,000 లోపు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో 22 మంది విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు అభినందనలు, ఎప్సెట్ 2024 పరీక్షకు హాజరు అయిన వారిలో 80% మంది విద్యార్థినీ విద్యార్థులు క్వాలిఫై అయినారని తెలిపారు. అనునిత్యం పర్యవేక్షణ, ఎప్సెట్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపడం వలన ఈ రోజు ఇంతటి ఘన విజయం సాధించగలిగామని అన్నారు. శ్రీ చైతన్య విద్యార్థులు ఎప్సెట్ సీట్లు సాధించడంలో తమ సత్తా చాటారని మా శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక విజయం సాధించారని సంస్థ స్థాపించిన నాటి నుండి అన్ని పోటి పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు రాణిస్తున్నందుకు అనందం వ్యక్తపరుస్తున్నామన్నారు. ఎప్సెట్ 2024 లో అత్యున్నత ర్యాంకులు సాధించిన మా శ్రీ చైతన్య అణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా చైర్మన్ రమేశ్ రెడ్డి అభినందించారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన మా శ్రీచైతన్య అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేయుచున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాక్రిష్ణ, మోహన్రావు, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## శేర్లింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే అరికపూడి పిలుపు

**శేరిలింగంపల్లి, మే 18 (జనం సాక్షి) :**

ఓట్లతో ప్రజా ప్రతినిధులుగా గెలిపించిన ప్రజల కోసం తప్పకుండా సేవ చేయాల్సిన బాధ్యత ఒక ఎమ్మెల్యేగా తనపై ఉంటుందని, ప్రజల ఆశీర్వాదంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలతోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం సైతం తమ చిత్తశుద్ధిని చాటుకోవాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి పరిధి హఫీజ్పేట్ డివిజన్ గంగారం కాలనీకి చెందిన కొండపర్తి రమేష్ బాబు కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 2 లక్షల రూపాయల మంజూరి పత్రాలను శనివారం వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు తో కలిసి ఆయనకు అందజేశారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీయాల్సిన అవసరం ఉంటుందని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రేటర్ హైదరాబాద్ ఓ ప్రత్యేకత అయితే గ్రేటర్ హైదరాబాద్‌లోనే మరింత ప్రత్యేకత కలిగింది శేరిలింగంపల్లి నియోజకవర్గమని ఎమ్మెల్యే అరికపూడి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గత కొంతకాలంగా అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటుపడిందని, ఉద్దేశపూర్వకంగానే నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అరికపూడి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, గ్రేటర్ సహా ప్రభుత్వ యంత్రాంగం స్థానికంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులనుగూర్చి ప్రత్యేక నివేదికలు తయారుచేసి ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గం పరిధిలో అపరిష్కృతంగా నెలకొనివున్న పలు సమస్యలను గతంలో జోనల్ కమిషనర్‌కు వివరించడం జరిగిందని, తదనుగుణంగా ఆయా ప్రాంతాలలో తీసుకోవాల్సిన చర్యలను గూర్చి వివరించడం జరిగినప్పటికీ ఒక నిర్దిష్టమైన కార్యాచరణ లేకపోవడం శోచనీయమన్నారు. శేరిలింగంపల్లి ప్రజలు ఎంతో అభిమానంతో తనను గెలిపించారని, వారి అభ్యున్నతి కోసం వీలైనంతవరకు తన సహాయ సహకారాలు అందిస్తానని అరికపూడి హామీని ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేసి అందించగా ప్రస్తుతం నామమాత్రపు నిధులు మంజూరు అవుతున్నాయని, అవికూడా సకాలంలో అందకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని ఎమ్మెల్యే అరికెపూడి ఆగ్రహం వ్యక్తం చేశారు. అపరిష్కృతంగా ఉన్న పనులను సకాలంలో పూర్తి



చేసేందుకు అధికారులకు స్వేచ్ఛనివ్వాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఉద్దేశించి గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ ల అభివృద్ధిపైకూడా ప్రత్యేక దృష్టిని సారించాలని, రోడ్ల మరమ్మతులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రభుత్వం సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుంట్ల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి




## జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్

**శేరిలింగంపల్లి, మే 18 (జనం సాక్షి) :**

ప్రస్తుతం ఎండాకాలం కొనసాగుతున్నప్పటికీ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు యావత్ గ్రేటర్ హైదరాబాద్ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని, ఎందుకు శేర్లింగంపల్లి జోనల్ కార్యాలయం కూడా మినహాయింపేమీ కాదని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ తెలిపారు. ఈ మేరకు శనివారం జోనల్ కార్యాలయం పరిధిలోని అధికారులతో సమావేశ మందిరంలో ఆమె అత్యవసర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు నగరంతో పాటు శేర్లింగంపల్లి జోనల్ కార్యాలయం పరిధినిసైతం అతలాకుతలం చేస్తున్నాయని, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాట నిజమేనని ఆమె అంగీకరించారు. ఇది ఒక విధంగా ప్రకృతి విపత్తు అని, ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు సాగి ఇబ్బందుల పాలవుతున్న ప్రజలకు చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా మురికి వాడలు, లోతట్టు ప్రాంతాలు, రాజీవ్ గృహ కల్పాలాంటి నిరుపేదలుండే ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు రావడం, రోడ్ల పైన ఇతర ప్రాంతాలలో నీరు నిలిచి ఉండడంవల్ల పరిశుభ్రమైన తాగునీరు అందదని, ఇతర ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంటుందని సంబంధిత యంత్రాంగం ఎంతో అప్రమత్తంగా వ్యవహరిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ విభాగం, లా అండ్ ఆర్డర్ పోలీసు వ్యవస్థ, ఆర్డీవో, హైదరాబాద్ జలమండలి, విద్యుత్ శాఖ, హెచ్ ఆర్‌డిసిఎల్, ఇతర ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. లోతట్టు ప్రాంతాలలోని నీటిని ఎప్పటికప్పుడు నాలాలలోకి ఇతర ప్రదేశాలకు తరలించడంతో పాటు విద్యుత్ శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజలు విద్యుత్ షాక్‌కు గురికాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ఆదేశించారు.

# ఆశీర్వాద్ 'హిమాలయన్ పింక్ సాల్ట్' విడుదల

**ఖైరతాబాద్, మే 18 (జనం సాక్షి) :**

ఐటిసి ఆశి ర్వాద్ ఉప్పు ఈరోజు తమ కొత్త హిమాలయన్ పింక్ సాల్ట్ విడుదల చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధి అనుజ్ కుమార్ రస్తగి తెలిపారు. సైంధవ లవణంగా లేదా సెంధా నమక్‌గా కూడా భారత దేశంలో పేరు పొందిన ఈ గులాబీ రంగు ఉప్పు హిమాలయాల్లోని ఉప్పు గనుల నుండి సేకరించబడటం వలన సహజమైన ఉప్పుగా పరిగణన చేయబ డిందని అన్నారు. మోసపూరితమైన పద్ధతులను అవలంబించి, కృత్రిమ రంగులు చేర్చడం వలన ఉప్పు గులాబీ రంగులో కనిపిస్తోందని వినియోగ దారుల మనస్సులో ఉన్న భయాలను పోగొట్టడా నికి ఆశిర్వాద్ హిమాలయన్ పింక్ సాల్ట్ 'నో ఆడెడ్ కలర్స్' భరోసాతో వచ్చిందన్నారు. మార్కెట్ లో లభించే ఇతర గులాబీ రంగు ఉప్పులతో పోల్చిన ప్పుడు ఆశిర్వాద్ వారి ఉన్నతమైన నాణ్యతతో కూడిన ఆధారాలు వలన ఉప్పుకు సహజంగా ముదురు గులాబీ రంగు వచ్చిందన్నారు. వినియో గదారులకు నాణ్యత సురక్షితమైన ఉత్పత్తులను కేటాయించే దిశగా ఆశిర్వాద్ యొక్క నిబద్ధతకు రుజువుగా నిలిచిందన్నారు. ఆశిర్వాద్ హిమాల యన్ పింక్ ఉప్పులో కాల్షియం మెగ్నీషియం వంటి ప్రధానమైన మినరల్స్ ఉన్నాయని, అతి తక్కువ ప్రాసెసింగ్ తో, ఈ కొత్త ఆఫరింగ్ భోజనాల రుచిని పెంచుతుందని, మల్టి-లేయర్ ప్యాకేజింగ్ ఉత్పత్తి యొక్క తాజాదనాన్ని నిలిపి ఉంచుతుందని చెప్పారు.

# టిక్ టాక్ మిటెడ్ ఎడిషన్ మ్యాంగో ఫ్లేవర్ ఆవిష్కరణ

**ఖైరతాబాద్, మే 18 (జనం సాక్షి) :**

స్వీట్-ప్యాకేజ్డ్ ఉత్పత్తులకు సంబంధించి ప్రపంచ ప్రముఖ తయా రీదారులలో ఒకటైన ఫెర్రెరో ఇండియా(ఫెర్రెరో గ్రూప్‌లో భాగం) బ్రాండ్టిక్ టాక్, ఈ బ్రాండ్ తాజాగా లిమిటెడ్-ఎడిషన్ మ్యాంగో ఫ్లేవర్డ్ టిక్ టాక్‌ను ప్రారంభించిందని ఫెర్రెరో ఇండియా మార్కెటింగ్ హెడ్(పిల్స్, గమ్స్) శ్రీజోహెర్ కపుస్వాలా శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కొత్త టిక్ టాక్ ఫ్లేవర్‌ను ప్రారంభించడం అనేది పండ్లను ఇష్టపడే వారికి, ప్రయాణ సమయంలోనూ సౌకర్యవంత మైన ప్యాక్ రూపంలో దాని గొప్ప, పండ్ల రుచిని అనుభవించాలనుకునే వినియోగదారుల ందరికీ అదనపు ఆనందం అందిస్తుందన్నారు. టిక్ టాక్ పోర్ట్ ఫోలియోలోని ఇతర మింట్‌ల మాదిరిగా కాకుండా, ఈ కొత్త వేరియంట్ వినియోగదారులకు నిజమైన మామిడి రుచిని రుచిలో మాత్రమే కాకుండా ప్యాకేజింగ్ రంగులలో కూడా అందిస్తుందన్నారు. ప్రకాశవంతమైన పసుపు, రిఫ్రెషింగ్ పుదీనా రంగుల్లో ఇది లభిస్తుందన్నారు. వినియో గదారులకు ప్రతిఅంశంలోనూ ప్రాధాన్యం ఇవ్వా లనే బ్రాండ్ నిబద్ధతకు అనుగుణంగా ఈ కొత్త మ్యాంగో టిక్ టాక్ ఉంటుందన్నారు. వినియో గదారుల ప్రాధాన్యతలను, డిమాండ్లను సంస్థ తన వినూత్న ఉత్పత్తుల రూపంలోకి మారుస్తుందన్నారు. మాట్లాడుతూ ఫెర్రెరో ఇండియాలో మా అన్ని ఉత్పత్తుల ఆవిష్కరణలను వినియోగదా రులు ఆశించిన దానికంటే మెరుగైన విధంగా అందించడానికి స్థానిక వినియోగదారుల ప్రాధాన్యతలపై దృష్టి పెట్టాయన్నారు.



# టెన్నిస్ అండర్-14 సింగిల్స్, డబుల్స్ ఆసియన్ విజేతగా నిలిచిన వనపర్తి బాలిక

**హైదరాబాద్ మే 18 (జనం సాక్షి)**

టెన్నిస్ అండర్-14 సింగిల్స్, డబుల్స్‌లో ఆసియన్ విజేతగా భారత దేశం తరపున ఆడిన వనపర్తి మండలం చిన్నగుంటపల్లి గ్రామానికి చెందిన వీ. సాన్వీ రెడ్డి నిలిచారు. టెన్నిస్‌లో భారత దేశం గౌరవాన్ని ఆసియన్ స్థాయిలో సాన్వీ రెడ్డి నిలిపారు. టెన్నిస్ ఆసియన్ స్థాయి పోటీలు బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈనెల 13 నుంచి 17 వరకు జరిగాయి. 17 న జరిగిన టెన్నిస్ టోర్నమెంట్ ఫైనల్స్ సింగిల్స్‌లో బంగ్లాదేశ్ దేశానికి చెందిన సుమేరా అఖ్తర్ పై 7-6, 6-2 తేడాతో భారత దేశ టెన్నిస్ క్రీడాకారిణి సాన్వీ రెడ్డి విజయం సాధించారు. డబుల్స్ ఫైనల్స్‌లో భారత దేశ జోడి సాన్వీ రెడ్డి, నయీమ హుస్సేన్ బంగ్లాదేశ్ దేశ జోడి హైదర్ హుమేర, సుమేర అఖ్తర్ పై 7-5, 6-2 స్కోర్‌తో విజయం సాధించారు. సాన్వీ రెడ్డి సోదరుడు తనీష్ రెడ్డి టెన్నిస్ అండర్ -14 ఆసియన్ స్థాయి పోటీల్లో క్వార్టర్ ఫైనల్స్ వరకు చేరారు. బంగ్లాదేశ్ నుంచి శనివారం హైదరాబాద్‌కు చేరుకున్న సాన్వీ రెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ జీ ఆదిత్య రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి భారత దేశం, తెలంగాణ రాష్ట్రం, పాలమూరు-వనపర్తి జిల్లా పేరు ప్రఖ్యాతులు ప్రపంచానికి చాటి చెప్పాలని చిన్నారెడ్డి ఆకాక్షించారు. సాన్వీ రెడ్డి, తనీష్ రెడ్డి తల్లిదండ్రులు వీ. చైతన్య రెడ్డి, సౌమ్యాలను చిన్నారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# భూగర్భ డ్రైనేజీ లైన్ పనులను పరిశీలన

## కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్

**ఎల్బీనగర్, మే18(జనం సాక్షి)**

మారుతి నగర్ శ్వేత గార్డెన్స్ ఎదురుగా నూతన భూగర్భ డ్రైనేజ్ లైను పనులను స్థానిక కార్పొరేటర్ పవన్ కుమార్ పరిశీలించారు. డివిజన్‌లో చాలా డ్రైనేజ్ లైన్ పనులు పెండింగ్‌లో వున్నాయని రాబోయే వర్షాకాలం లోపల సాంక్షన్ అయినటువంటి పనులు పూర్తి చేయాలని జలమండలి అధికారులు ఆరిఫ్ ని సూపర్వైజర్ దయాకర్‌నీ కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పని ఐపోయిన వెంటనే మళ్ళీ యదావిధిగా రోడ్డు మరమ్మతు ప్యాచ్ వర్క్ చేసేలా చూడాలని తెలియజేశారు. వారితో పాటు నాయకులు కొత్త తిరుమల, వెంకట్ రెడ్డి, తోట మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలి
- పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి
- టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జూన్ 9న జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్ రెడ్డి ఆదేశించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించిన ఏర్పాట్లపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మహబూబ్ నగర్ సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి కెవివి.రవి కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఎస్‌పిఎస్‌సి. చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు ఎస్.పి.లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు. పకడ్బందీ గా నిఘా వ్యవస్థను కూడా ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు సీసీ కెమెరాలు అమర్చాలని సూచించారు. సెల్‌ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. కలెక్టర్లు , పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆయా పరీక్ష కేంద్రంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని, పరీక్ష కంటే ముందు ఇన్ టైంలో చేరేలా చూడాలని సూచించారు. జూన్ 9 న ఉదయం10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా ఇన్విజిలేటర్లు ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడల వెంట చుట్టూరా తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్, పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజినల్ కో ఆర్డినేటర్స్ , చీఫ్ సూపరిండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. పలు జాగ్రత్తలపై అధికారులకు టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

## సెల్ ఫోన్‌లను అనుమతించవద్దు

**జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్**

గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష సందర్భంగా సెల్ ఫోన్‌లను, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోనికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. గ్రూప్-1 పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్‌లో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాలో మొత్తం 15199 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. పరీక్ష జరిగే రోజున ఉదయమే తగిన భద్రత మధ్య ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను తరలించాలని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్‌పి.రాములు, డిఆర్‌ఓ కెవివి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## అంకితభవంతో పని చేస్తేనే పోలీసులకు గుర్తింపు

**జిల్లా ఎస్పీ యోగేష్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో జిల్లా పోలీసు యంత్రాంగం నిర్విరామంగా కృషి చేసినట్లు ఎస్పీ తెలిపారు. శనివారం ఉదయం జిల్లా పోలీస్ అధికారులకు, స్పెషల్ పార్టీ, ఎస్బి ,టాస్క్‌ఫోర్స్ పోలీసులను ఎస్పీ అభినందించి రివార్డు అందింజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేస్తేనే పోలీసులకు గుర్తింపు దక్కుతుందని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబంది అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించాలని తెలిపారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వర్తించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించినందున జిల్లా పోలీసులను హోంగార్డ్ ఆఫీసర్ నుండిపై స్థాయి అధికారి వరకు అందరిని ఎస్పీ అభినందించడం జరిగింది. ఇదే ఉత్సాహంతో జిల్లా పోలీసులు బాగా పనిచేసి నారాయణపేట జిల్లాకు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేంద్రుడు, ఎస్‌బిసిఐ రామ్ లాల్, ఆర్‌ఐ నరసింహ, ఎస్సైలు సునీత, శివ శంకర్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా సేకరించాలి

**అదనపు కలెక్టర్ కే సీతారామారావు**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మే 18(జనం సాక్షి):**

వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా సేకరించాలని నాగర్ కర్నూల్ రెవిన్యూ అదనపు కలెక్టర్ కే . సీతారామారావు సూచించారు. శనివారం కొల్లాపూర్, మాచినేనిపల్లి, పెంట్లవెల్లి లో పలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవా లన్నారు. వడ్లను పూర్తిగా ఎండబెట్టిన కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చేలా రైతులకు సూచించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు ఇవ్వాలన్నారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు ఆధికారులను సంప్రదించి గన్నీబ్యాగులను సమకూర్చుకోవాల న్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను అంచనావేస్తూ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. 17 శాతం తేమ ఉన్న వరిధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించాలని సూచించారు. ఆయన వెంట తహసిల్దార్లు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

- వచ్చే నెల 8న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

పెండింగ్ కేసులు వెంటనే పరిష్కరించాలని వచ్చే నెల 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయ వంతం చేయాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ సూచించారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టులో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్‌లో జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ జూన్ 8న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుననీ పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ప్రజలు జూన్ 8న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు సూచించారు. రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో కేసులను పరిష్కారం చెయ్యాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న సివిల్, క్రిమినల్ కంపోండబుల్, సైబర్ క్రైమ్స్, హిట్ అండ్ రన్ కేసులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని ఈ లోక్ అదాలత్‌లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు నారాయణపేట టౌన్, రూరల్, మాగనూరు, మద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ఎక్సైజ్ నారాయణపేట, కోస్గి, మరికల్, ధన్వాడ, మక్తల్, కృష్ణ, ఇతర స్టేషన్ లలో ఈపెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్లో ఉన్నాయని టార్గెట్‌గా ఇచ్చారు. ఎక్సయిజ్ శాఖలో ఏమైనా పెండింగ్ కేసులు ఉంటే క్లియర్ చేయాలన్నారు. అన్ని కలిపి 6500 వేల కేసులను టార్గెట్‌గా న్యాయమూర్తి నిర్దేశించారు. ఈ సందర్భంగా జిల్లా డిఎస్‌పి లింగయ్య మాట్లాడుతూ జూన్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయ మూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90% వరకు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జ్ జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ లక్ష్మిపతి గౌడ్, నాగేశ్వరి, జిల్లాకు చెందిన సిఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సిసి రోడ్డును ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్

**తూప్రాన్ మే 18 (జనం సాక్షి)**

మున్సిపాలిటీలోని 13వ వార్డులో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సిసి రోడ్డను తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ ప్రారంభించారు. సిసి రోడ్డు నిర్మాణానికి బడ్జెట్ సరిపోకపోవడంతో తాను ఇన్చార్జి చైర్మన్ గా ఉన్న సమయంలో జనరల్ పండ్ నుండి మూడు లక్షల రూపాయల మంజూరు చేశానని మిగిలిన18 మీటర్ల సిసి రోడ్డును వారం రోజుల క్రితం పూర్తి చేశామని క్యూరింగ్ పూర్తి కావడంతో ఈరోజు నుండి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వం నుండి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వైస్ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లపురం సిద్ధిరాములు, వార్డు ఇన్చార్జ్ ఆఫీసర్ కుమార్, మున్సిపల్ ఇర్ఫాన్, వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**




**హుస్నాబాద్, మే18(జనం సాక్షి)**

భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వెల్దండి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో శనివారం మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసి పోయిందని వారన్నారు. కోనుగోలుకేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకంవేయనందున వర్షాలకు తడిసిందని చేతికి అందిన పంట నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,వరి ధాన్యం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని వరి ధాన్యం 500 బోనస్ తో పాటు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ వేణుగోపాల్ రావు, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి కర్ణాకంటి నరేష్, హుస్నాబాద్ రూరల్ అధ్యక్షులు వెలదండి రాజేంద్రప్రసాద్, పట్టణప్రధానకార్యదర్శి రాయికుంట చందు, మండలప్రధానకార్యదర్శి సంపత్ నాయక్, మండలమాజీ అధ్యక్షులు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు చిట్టి గోపాల్ రెడ్డి, వెలదండి సంతోష్, అనంతస్వామి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రాంప్రసాద్, భోగ మహేష్కర్, బీజేవైఎం జిల్లా అధికారప్రతినిధి పెందోట భూషంకర్, బీజేవైఎం పట్టణప్రధానకార్యదర్శి ఎర్రోజు సాయికృష్ణ, బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి లక్ష్మయ్య, నారోజు నరేష్,, చెన్నవేణి రవీందర్, ఎగ్గోజు నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ బోనగిరి రాజేష్, యాదగిరి తదితరులు ఉన్నారు.




## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా అధికారులు విధులు నిర్వర్తించాలి

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఎంపీపీ నిర్మల**

**కడ్తాల్/తలకొండపల్లి మే18(జనం సాక్షి):**

అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులకు ఎల్లప్పుడూ సహకరిస్తూ అధికారులు సమన్వయంతో పని చేయవలసిన అవసరం ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సమావేశం ప్రారంభమైన వెంటనే వ్యవసాయ శాఖ అధికారి రాజు ప్రసంగిస్తూ ఉండగా జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ రైతులకు గత గతంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి,చంద్రబాబు నాయుడు 90 శాతం సబ్సిడీపై స్ప్రింక్లర్ పైపులు అందించారని గుర్తు చేశారు. గ్రామాలలో ఆవులు చనిపోయిన ఇన్సూరెన్స్ డబ్బులు ఇవ్వలేదని, పాల బిల్లులలో ఇన్సెంటివ్ కూడా చాలా గ్రామాలకు అధికారుల తప్పిదం వల్ల నష్టం జరిగిందని ఎమ్మెల్యేకు సూచించారు. అనంతరం ప్రాథమిక వైద్యాధికారులు మాట్లాడుతూ హాస్పిటల్ మొత్తం శిథిలవస్థకు చేరుకుందని,వర్షం వస్తే నీరు మొత్తం లోనికి ప్రవేశించి రోగులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి అని సభ దృష్టికి తీసుకొచ్చారు. మండల మహిళా సమైక్య అధికారి శ్రీదేవి తమ ఎజెండా చదువుతుండగా గ్రామాలలో మహిళా సంఘాల నుండి తీసుకున్న డబ్బులను సుమారు రెండు లక్షల వరకు బ్యాంకులో చెల్లించకుండా మోసం చేశారని, పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి, ఎంపిటిసి రమేష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. లింగరావుపల్లి, రామకృష్ణాపూర్ గ్రామాల సంఘాలు జిల్లాలోనే మొట్టమొదటి స్థానంలో ఉండేవని కేశవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో విద్య వ్యవస్థ బలోపేతం చేయాలని,చాలా గ్రామాలలో ఇళ్లపై నుండి విద్యుత్ లైన్లు వెళ్లాయని వాటిని వెంటనే తొలగించి పేదలకు న్యాయం చేపట్టాలని జడ్పిటిసి వెంకటేష్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో పనిచేసే రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. కరెంటు విషయంలో అధికారులు జాగ్రత్తగా ఉండి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. గట్టు ఇప్పలపల్లి గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ తాలూకా గౌడ సంఘం కన్వీనర్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జెడ్పిటిసి వెంకటేష్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి, ఎంపీడీవో శ్రీకాంత్, తహసిల్దార్ రంగారెడ్డి, ఎంఈఓ సర్దార్ నాయక్,మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఎంపీటీసీ సభ్యులు రఘు, సుధాకర్ రెడ్డి, రమేష్, సరిత, హేమ, సోనీ, మాడుగుల పెంటమ్మ రామస్వామి, ఇమ్రాన్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**




**వనపర్తి బ్యూరో మే18 (జనం సాక్షి)**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీ 24 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పగటి బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాటు చేయాలని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ను సూచించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్, సమయానికి ఆర్టిసి బస్సులు నడపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతుల తో పాటు ప్రథమ చికిత్స కిట్లతో ఏఎన్‌యం ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేసేవిధంగా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచెవిధంగా చూడాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసిటివి కెమెరాలు ఉండేవిధంగా చూడాలని అవసరమైన చోట స్క్రైబ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సి. మద్దిలేటి మాట్లాడుతూ మే, 24 నుండి జూన్ 3 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలో వనపర్తి జిల్లా నుండి 6134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 3978 ఉండగా ద్వితీయ సంవత్సరం 2156 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుండి 12.00 వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఉంటాయని వివరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, అదనపు ఎస్పీ రామదాసు తేజావత్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, తహసిల్దార్ కిషన్ నాయక్, డియం. ఆర్టీసీతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన డబుల్ రూం పైకప్పు

**భయాందోళనలు డబుల్ బెడ్ రూంల నిర్వాసితులు**

**తూప్రాన్, మే 17 (జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం సాధారణ వర్షానికి కూలిపోవడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలను కాంట్రాక్టర్లకు వెచ్చించి డబుల్ ఇండ్ల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో భాగంగా మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కొరకు పేద ప్రజల భూములను అతి తక్కువ పరిహారం ఇచ్చి సుమారు 500 జి ప్లస్ టు డబుల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేసి పంపిణీ చేశారు. శనివారం సాయంత్రం కురిసిన సాధారణ వర్షానికి 55 బ్లాక్‌లో జిటు ప్లాటు పైచెత్తు కూలిపోయింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణానిష్టం జరగలేదు. డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాలు నాసిరకంగా నిర్మించడంతో 55వ బ్లాకులోనీ జి2 నివసిస్తున్న బాలమణి భర్త అశోక్ ఉన్న స్లాబ్ పైపెచ్చు పూర్తిగా పడిపోవడం జరిగింది. వర్షాకాలంలో పడిన వర్షాలకు పైపెచ్చు సరిగా లేకపోవడంతో చిటపట చినుకులు పడి నివాసముంటున్న కుటుంబ సభ్యులకు భారీ ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. అయితే ఇంతటి తక్కువ సమయంలో డబుల్ బెడ్ రూమ్‌లు పడిపోవడం శోచనీయాంశం. దీని వెనక నిర్మాణంలో కాంట్రాక్టర్లు ఎంత నాసిరకమైన ఇండ్ల మెటీరియల్ వాడారో ఈ పరిస్థితిని చూస్తే అర్థమవుతుంది.







# మహిళా రైతుల హక్కుల వేదిక



మరింత నష్టపోతారు. దేశవ్యాప్తంగా మహి ళా రైతులు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడుతున్నారు. వారు ఇప్పటికే ప్రభు త్వం నుండి ఎటువంటి సహాయం అందక తమ ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవటంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నా రు. వారికి సహాయం అందించే బదులు ఈ చట్టం వారిని పెద్ద కంపెనీలతో పాటు చేర్చి స్వయం ప్రతిపత్తి గల ఈ ఎఫ్.పి.ఓ లపై మితిమీరిన నియంత్రణ విధిస్తాయి. రైతుల ఉత్పత్తుల అమ్మకాల గురించి ఒప్పందాలను చట్టబద్ధం చేసే కాంట్రాక్టు వ్యవసాయ చట్టం, రైతులకు-కంపెనీలకు మధ్య తలెత్తే వివాదాల పరిష్కారాన్ని సివిల్ కోర్టుల పరిధి నుండి తీసివేసి ప్రభుత్వ అధికారులకు కట్టబెడుతోంది. పేద రైతుల వివాదాల పరిష్కారానికి అధికారుల చుట్టూ తిరగడం తలకు మించిన భారమవుతుంది. అత్యధిక శాతం రైతులు, ప్రత్యేకించి మహిళా రైతులు అక్షరాస్యత లేనివారు. వాళ్ళకి ఒప్పందాలను అర్థం చేసుకునే సామర్థ్యం ఉండదు.

నిత్యావసర వస్తువుల సవరణ చట్టం పెద్ద కంపెనీలు చేసే నిల్వల పరిమితులను తొలగించడంతో అవి పెద్ద మొత్తంలో ఆహార ధాన్యాలను నిల్వ చేసి, మార్కెట్‌లో కొరత ఏర్పడినప్పుడు వాటిని అధిక ధరలకు అమ్ముకునే ప్రమాదముంది. దీని మూలంగా మొత్తంగా ఆహార ధాన్యాల ధరలు పెరిగి వినియోగదారులకు నష్టం కలుగుతుంది. ఇది పేద కుటుంబాలకు చౌక ధరలకు ఆహార ధాన్యాలను అందించే ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు గొడ్డలిపెట్టు అవుతుంది. పేద ప్రజల ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతుంది. అందుకే మహిళా రైతుల హక్కుల వేదిక ప్రభుత్వాన్ని ఈ కింది డిమాండ్లను అమలు చేయాలని కోరుతోంది.


1. సంక్షోభంలో ఉన్న చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలకు నగదు బదిలీ, రుణమాఫీ చెయ్యాలి. విత్తనాలు, మార్కెట్ సదుపాయాలు అందించటంపై దృష్టి పెట్టాలి.
2. రైతులకు కనీస మద్దతు ధరకు హామీ కల్పించే చట్టాన్ని తీసుకురావాలి.
3. వ్యవసాయ మార్కెట్ యార్డులలో సంస్కరణలు తీసుకొచ్చి మహిళా రైతులు మార్కెట్లను సులభంగా ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలి.
4. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలలో మహిళా రైతులకు కనీసం 30% ప్రాతినిధ్యం కల్పించేందుకు ఒక కాలపరిమితితో ప్రణాళిక తయారుచేయాలి. దీనికోసం మహిళా రైతులు వ్యవసాయ మార్కెట్లలో ఎదుర్కొనే సమస్యలపై విస్తృత స్థాయి అధ్యయనం సాగించాలి.
5. వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలను మెరుగు పరచటానికి జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిదినాలను 200కు పెంచాలి.
6. చిరుధాన్యాలతో సహా అన్ని పంటలను వికేంద్రీకరించిన పద్ధతిలో సేకరించటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.
7. మహిళా రైతుల ఉత్పత్తిదారుల సంఘాలకు ఈక్విటీ గ్రాంట్‌లు, తక్కువ వడ్డీకి పెట్టుబడులు అందించటం ద్వారా ఆ సంఘాలు పురోగతి సాధించేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పించాలి. ఎఫ్.పి.ఓ లను వాణిజ్య కంపెనీలతో సమానం చేయకుండా స్వయం ప్రతిపత్తి సంఘాలుగా చూడాలి. వ్యవసాయ చట్టాల పరిధి నుండి తొలగించాలి.
8. అన్ని రకాల వైవిధ్యం గల పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించేందుకు విడిగా చట్టాలను చేయాలి. పంటలకు చెల్లింపులన్నింటినీ భూమి యజమానికి కాకుండా వ్యవసాయ కుటుంబాలకు అందేటట్లు చర్యలు తీసుకోవాలి.
9. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను సార్వజనీనం చేసి చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలను కూడా చౌక ధరలకు అందించాలి. ఇందుకోసం రైతులకు గిట్టుబాటు ధరలను అందిస్తూ వికేంద్రీకరించిన సేకరణ వ్యవస్థలు ఏర్పాటు చేయాలి.
10. మహిళా రైతులు పండించే వైవిధ్యం గల మినుము, పెసర, నువ్వులు, ఉలవలు, సెనగలు తదితర పంటలను సేకరించి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ, మధ్యాహ్న భోజన పథకం, అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసినట్లయితే వారికి మార్కెట్ హామీ కల్పించవచ్చు.

# చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ప్రారంభించిన నేహాశెట్టి



**శంకర్పల్లి మే 18 (జనంసాక్షి ) :**
శంకర్ పల్లి పట్టణంలో డిజె టిల్లు ఫెం నేహా శెట్టి సందడి చేశారు. పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ను శనివారం ఆమె ప్రారంభించారు. నేహా శెట్టి రాకతో పట్టణ ప్రజలే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి ఆమె అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అభిమానులను ఉద్దేశించి మాట్లాడి డాన్స్ చేసి అలరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శంకర్పల్లి పట్టణ మరియు గ్రామీణ వాసులకు అన్ని రకాల దుస్తులు చందన బ్రదర్స్ షోరూమ్ లో అందుబాటులో ఉన్నాయని డ్రెస్ ల కోసం ఎవరు హైదరాబాద్ కి వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు.చందన బ్రదర్స్ గ్రూప్ యాజమాన్యం మాట్లాడుతూ.. శంకర్పల్లి సమీపంలో దాదాపుగా 30 నుంచి 40 గ్రామాల సముదాయం ఉన్నందున శంకర్పల్లి లో స్టోర్ ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా కుటుంబ సమేతంగా షాపింగ్ చేసే విధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులతో పాటు నేహా శెట్టి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్త్రీలు స్వయంపోషకులు కావాలి



ఉంది. సమాజంలో కొన్ని కొన్ని వర్గాలు చాలా వెనుకబడి ఉంటాయి. వారికి ప్రభుత్వ సౌకర్యాల గురించి తెలియదు. దానికి మాల కులస్తులను నిందించడం సమంజసం కాదని నా ఉద్దేశ్యం. వారిద్దర్నీ విడగొట్టడంలో ప్రభుత్వం విజయం సాధించింది. అందరూ ఐకమత్యంగా ఉండడం ప్రభుత్వానికి ఇష్టం లేదు. నాయకత్వం కోసం మాలల్లో, మాదిగల్లో నాయకులు పుట్టుకొస్తారు. మాయావతి, కాన్షీరాం బహుజనులంటున్నారు. వారు నడిపించే ప్రభుత్వాలు ఎలా ఉన్నా ఈ మాట బాగుంది. దీనికిందకు దళితులందరూ వస్తారు. మాల, మాదిగ, చాకలి, కమ్మరి, గొల్ల, కుమ్మరి దీని కిందకు వస్తారు. వారి జీవన పరిస్థితులు ఒకే రకంగా ఉంటాయి. ఒకే దరిద్రం, నిరక్షరాస్యత ఉంటుంది. బహుజనులకు అస్పృశ్యత ఉంది. వీళ్ళు సమాజంలో అధిక సంఖ్యాకులు. వీళ్ళంతా ఏకమై హక్కుల కోసం కానీ, మెరుగైన జీవితం కోసం కానీ పోరాటం చేసినట్లయితే విభేదాలు పెంచిన హైందవ సమాజం ఆటలు సాగవు అని అనిపిస్తుంది. కర్నూలులో ప్యాపిలిలో జరిగిన సంఘటన వాళ్ళ అజ్ఞానం వలన కొంత, ఆధిపత్య వర్గాల కుట్రల వల్ల కొంత జరిగింది. హైందవ మతాన్ని సుస్థిరం చేయడం కోసం భారతీయ జనతా పార్టీ వారు వినాయకుడి పూజలు చేశారు. అక్కడ ఉన్న బి.సి.లు పైవర్గాల మాట విని దేవునికి మాలతనం అంటగట్టడం వల్ల 'మాల వినాయకుడు' అయినాడు. మాల వినాయకుని ఊళ్ళోకి రానివ్వలేదు. ఇదంతా అజ్ఞానం వల్ల, పై వర్గాల కుట్రల వల్ల జరిగింది.

మత విద్వేషాల వాతావరణం దళితులకు ఎలాంటి హాని చేస్తుందో ఒక అనుభవం చెప్తాను. నేను కొత్తగా ఉద్యోగంలో చేరినపుడు 'హరిజన దినోత్సవం' అని గాంధీగారి వర్ధంతి రోజున ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు జరపాలి. బంటుమిల్లి గ్రామంలో చేయడానికి నిర్ణయించాం. హరిజనుల్ని దేవాలయ ప్రవేశం చేయించాలి. పూజారిని వెతుక్కొచ్చాం. సర్పంచ్ సహాయపడ్డాడు. దేవాలయ ధర్మకర్త మాత్రం వ్యతిరేకించాడు. అయినప్పటికీ కార్యక్రమం జరిగింది. ఊర్లోవాళ్ళు మర్నాడు రాత్రి హరిజనవాడను తగులబెట్టేశారు. మేం పోలీస్ రిపోర్ట్ ఇచ్చాం. వి.డి.ఓ దగ్గరికి, తహసీల్దార్ దగ్గరికి వెళ్ళి మీరంతా వెళ్ళమంటేనే దేవాలయంలోకి వెళ్ళాం, మా అంతట మేము వెళ్ళలేదు కదా అని అడిగాం. ఎవ్వరూ కలుగజేసుకోలేదు. ఎలాంటి సహాయం చెయ్యలేదు. అప్పుడు క్రైస్తవ సంఘంలోని పెద్దలు వచ్చి వారితో మాట్లాడి బియ్యం, బట్టలు ఇచ్చారు. మీరు గనుక మా మతంలోకి మారితే మీ పిల్లలకు చదువు చెప్పిస్తాం, అన్ని రకాల సహాయం చేస్తాం అన్నారు. అలా వాళ్ళు క్రైస్తవ మతంలోకి మారారు. ఇక్కడ వారికి మతం ముఖ్యం కాదు. వారి నిత్యావసరాలు, అంటే గూడు, గుడ్డ, తిండి, చదువు ఇస్తే ఏ మతంలోకైనా మారతారు. కాదనడానికి ఎవ్వరికీ అధికారం లేదు. మతం అనేది మనసుకు సంబంధించినది. మన ఇష్టం వచ్చిన మతంలోకి మారతాం. దానికి జరిమానా వేయాలి, శిక్ష వేయాలి అనేది దురహంకారం అనిపిస్తుంది.

వేల సంవత్సరాల నుండి మాల, మాదిగలను హైందవులుగా చూడలేదు, అస్పృశ్యులుగా చూశారు. వారు గ్రామ దేవతలను పూజించడం వరకే చూశాం. వాళ్ళని ఎప్పుడూ కూడా దేవాలయాల్లోకి రానివ్వలేదు. గాంధీ గారి ప్రోత్సాహంతో ఆయన బతికుండగా దేవాలయ ప్రవేశం చేయించేవారు. ఆ కార్యక్రమాలే ప్రభుత్వం కూడా చేస్తోంది. కానీ జయప్రదం కావడంలేదు.

మాది కమ్యూనిస్టు నేపథ్యం ఉన్న కుటుంబం. మా అన్న నంబూరి శ్రీనివాసరావు 16 సంవత్సరాలు కమ్యూనిస్టుగా జీవించారు. అందులో తొమ్మిది సంవత్సరాలు జైలులో ఉన్నారు. ఆ సిద్ధాంతం నాలో జీర్ణించుకుపోయింది.

మా ఆయన కూడా కమ్యూనిస్టే. నేను విద్యార్థి సంఘాల్లో బాగా పనిచేసేదాన్ని. ఆ విధంగా ఇద్దరం ఇష్టపడి పెళ్ళి చేసుకున్నాం. జనరల్‌గా మాట్లాడుతున్నాను. రాజకీయ నాయకులు, వామపక్ష నాయకులు ప్రజా జీవితంలోకి వచ్చి ప్రజల కోసం పనిచేస్తున్నందుకు సంతోషమే. కానీ కుటుంబ బాధ్యత తీసుకోకపోతే ఎలా? అతనికి నేను గవర్నమెంట్ ఉద్యోగం చేయడం ఇష్టం ఉండేది కాదు. ఆయన ఇష్టానికి వ్యతిరేకంగా ఉద్యోగంలో చేరడం, విడిపోవడం జరిగింది. నేను ఉద్యోగిగా ప్రజల్లో బాగా పనిచేశాను. పిల్లల్ని బాగా చదివించాను. పిల్లల గురించి పట్టించుకునేవాడు కాదు ఆయన. ఈ రోజు పిల్లలు మంచి ఉద్యోగాల్లో ఉన్నారు, రచయితలు కూడా. దాసరి శిరీష, దాసరి అమరేంద్ర, దాసరి శైలేంద్ర. అమ్మాయి బ్యాంక్ ఉద్యోగిని. వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుంది. 'ఆలంబన' సంస్థను నడిపిస్తోంది. ఇద్దరు టీచర్లను పెట్టి పనిమనుషుల పిల్లలకు, లంబాడీ పిల్లలకు చదువు నేర్పుతోంది. తన స్వంత ఖర్చులతోనే ఇదంతా చేస్తోంది. వాళ్ళ నాన్న కూడా నిజాయితీ గల ప్రజాసేవకుడు. బాగా కష్టపడి పనిచేసేవాడు. పిల్లల పోషణను నేను తీసుకున్నాను. అతను దూరంగా ఉన్నా కూడా అతన్ని ద్వేషించడం లేదు. కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయకూడదని అంటున్నాను. ప్రజల్లో కుటుంబాలు కూడా భాగమే. వీళ్ళను పూర్తిగా విస్మరించి ప్రజాసేవ చేస్తాను అంటే ఎలా? ఇలాంటి వాళ్ళకు కుటుంబాలు ఉండకూడదు. పెళ్ళిళ్ళు చేసుకోకూడదసలు.

కాన్షీరాం, అంబేద్కర్ సిద్ధాంతంతో పనిచేస్తాడు. తు.చ. తప్పకుండా చేస్తున్నారనీ చెప్పలేను. అధికార రాజకీయాలుంటాయి. అధికారం చేజిక్కించుకోవాలి. దళితులందరూ కలిసి ఐక్యంగా పోరాడినట్లయితే ముందుకు వెళ్తారు. రిజర్వేషన్లు కొంతమందే ఉపయోగించు కుంటున్నారు. పైకి వస్తున్నారు. పెద్ద పెద్ద పదవుల్లో ఉంటున్నారు. కానీ గ్రామాల్లో ఉన్న సోదరులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాల గురించి తెలియటం లేదు. అది చెప్పడం వారి నైతిక బాధ్యత అని అనుకుంటున్నాను. కొన్ని వేల సంవత్సరాల నుండి అవమానాలకు, దారిద్ర్యానికి గురయిన ప్రజలకు రిజర్వేషన్లు ఉండాలని నా ఉద్దేశ్యం. అంబేద్కర్ రచనలు కూడా అనువదించి దళితులకు చేరేటట్లు చేయాలి. అప్పుడే తమ హక్కుల గురించి వారు తెలుసుకుంటారు.

మార్క్సిజం జీర్ణం చేసుకున్న వామపక్షీయులు కూడా దళిత సమస్యను సరిగ్గా పట్టించుకోలేదు. ఎప్పుడైతే సమసమాజం ఏర్పడుతుందో అప్పుడు కుల సమస్య పోతుంది, కాబట్టి కులం సమస్య పట్టించుకోనక్కర్లేదు, కులం పేరు చెప్పి పోరాడాల్సిన అవసరం లేదు అంటారు మార్క్సిస్టులు. కానీ, ఇక్కడ భారతదేశంలో కులం, వర్గం ఏకమై కులాధిక్యత ఎక్కువగా ఉంది. కులంతో పాటే వారి స్థితి బాగుంటుంది. ఎప్పుడైతే వీళ్ళు కులహీనులు అయ్యారో అన్నింటికీ హీనులయ్యారు. అందుచేత కులం, వర్గం చేయి చేయి పట్టుకుని నడుస్తున్నట్లు ఉంది భారతదేశంలో. నక్సలైట్లలో కూడా కుల విభేదాలు వచ్చాయి. కులాధిక్యత అనేది పోలేదు. అట్లా వీరు వామపక్ష నాయకులైనా, మార్క్సిస్టు

రేపటి సంచికలో

## నేడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని జయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు పి బ్రహ్మయ్య



**యాచారం, మే 18(జనం సాక్షి) :**
నేడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 32వ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు పెండ్యాల బ్రహ్మయ్య కోరారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ యాచారం మండల కేంద్రంలో ఉన్న డిఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట రథసారథి కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి సభ ఉంటుందని అన్నారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వారిగా సభ్యుడు జాన్ వెస్లీ, పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జై మధుసూదన్ రెడ్డిలు హాజరవుతున్నట్లు వివరించారు. ఆయన దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతగా పిలుస్తారని గుర్తు చేశారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటాన్ని నడిపించాడని తెలి పారు. కామ్రేడ్‌గా దేశానికి ఎన్నో సేవలు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని సిపిఎం కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు.

## క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా, మే 18 (జనంసాక్షి) :**
చిలుక నగర్ డివిజన్ కి చెందిన సాయి తేజ ఇటీవల జరిగిన కరాటే పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ కరాటే పోటీలకు ఎంపిక అయ్యారు. చిలుకనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింగ్ రావు ఆధ్వర్యంలో సాయి తేజ ను కుటుంబ సభ్యులతో కలిసి శనివారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. క్రీడాకారున్ని సన్మానించి అండగా ఉంటానని తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి ఈ ప్రాంతానికి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అన్ని విధాల అండగా ఉంటానన్నారు.

### 3డీ విధానం ద్వారా అధిక రక్తపోటుకు
# సమర్థవంతమైన చికిత్స

**స్టార్ హాస్పిటల్స్ జాయింట్ ఎండీ డాక్టర్ రమేష్ గూడపాటి**

**ఖైరతాబాద్, మే 18 (జనం సాక్షి) :**
డెడికేషన్, డిటర్మినేషన్, డిసిప్లిన్‌తో 3డీ విధానం అధిక రక్తపోటును నిర్వహించడానికి సమర్థవంతమైన వ్యూహాన్ని అందిస్తుందని హైదరాబాద్ స్టార్ హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కార్డియాలజీ చీఫ్ డాక్టర్ రమేష్ గూడపాటి అన్నారు. ఆయన మాట్లాడుతూ హైపర్‌టెన్షన్, లేదా అధిక రక్తపోటు అనేది 130/80 ఎంఎం హెచ్ జీ లేదా అంతకంటే ఎక్కువ రీడింగ్‌ల వద్ద స్థిరంగా పెరిగిన రక్తపోటు స్థాయిల ద్వారా వర్గీకరించబడిన తీవ్ర మైన వైద్య పరిస్థితి. చికిత్స చేయకుండా వది లేస్తే, హైపర్‌టెన్షన్ గుండెపోటులు, స్ట్రోకులు, ఇతర తీవ్రమైన హృదయ సంబంధ సమస్యలతో సహా వివిధ ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని గణనీయం గా పెంచుతుందన్నారు. అదనంగా, హైపర్‌టెన్షన్ ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్, పెరిఫెరల్ వాస్కులర్ డిసీ జెస్, హార్ట్ ఫెయిల్యూర్ మరియు బృహద్ధమని అనూరిజమ్స్ వంటి పరిస్థితుల ప్రమాదాన్ని పెంచు తుందన్నారు. హైపర్‌టెన్షన్ యొక్క సమర్థవం త మైన నిర్వహణ మరియు చికిత్స మొత్తం ఆరోగ్యానికి, ప్రాణాంతక పరిస్థితుల యొక్క సంబంధిత ప్రమాదాలను తగ్గించడానికి చాలా కీలకం అన్నారు. అధిక రక్తపోటు ఉన్న వ్యక్తులు తృణధాన్యా లు, పండ్లు, కూరగాయలు, తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులతో కూడిన ఆహారాన్ని తీసుకోవాల న్నారు. అదే సమయంలో సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ వినియోగాన్ని పరిమితం చేయడం ద్వారా, రక్తపోటు స్థాయిలను అదనంగా 11 ఎం ఎం హెచ్ వరకు తగ్గించవచ్చు అదనంగా, ఆహారం లో పండ్లు, కూరగాయలు వంటి పొటాషియం అధి కంగా ఉండే ఆహారాన్ని చేర్చడం వల్ల రక్తపోటుపై సోడియం ప్రభావాలను ఎదుర్కోవచ్చన్నారు.

## పవన్ మోటార్స్ షో రూంలో న్యూ షిఫ్ట్ కారు ప్రారంభోత్సవం



**ఇబ్రహీంపట్నం, మే 18 ( జనం సాక్షి) :**
ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూర్ లోని పవన్ మోటార్స్ షో రూంలో నూతన షిఫ్ట్ కారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మ్రర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, న్యూ షిఫ్ట్ కారు లాంచింగ్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిసర ప్రాంతాల వారికి నాణ్యమైన అతి తక్కువ ఖరీదులకు పవన్ మోటార్స్ యాజమాన్యం అందిస్తున్న సేవలను కొనియాడారు. నూతనంగా ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు కొత్త షిఫ్ట్ కారు అమ్మకాలు కూడా అతి సామాన్యులకు అందుబాటులో ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం పవన్ మోటార్స్ యాజమాన్యం ప్రజలను అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామాండ్ల యాదగిరి, ఎమ్మన్నార్ యువసేన అధ్యక్షులు కమలాకర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఎమ్మన్నార్ యువసేన సభ్యులు, పవన్ మోటార్స్ యాజమాన్యం సిబ్బంది, కొనుగోలు దారులు, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలి



**యాచారం, మే 18 ( జనం సాక్షి ) :**
కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గొడుకొండ్ల ప్రవీణ్ కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఆర్డీవో అనంత రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి రెవెన్యూ ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 531,567 లలో మరియు మొండిగౌరెల్లి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 68, 127 లలో అక్రమంగా కొంతమంది ప్రభుత్వ భూములను కబ్జా చేయడం జరిగిందన్నారు. కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను వెలిక్కి తీసి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భూకబ్జా దారుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడి, ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించుకోవాలని ఆర్డీవోను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆర్డీవో అనంత రెడ్డి ప్రభుత్వ భూముల కబ్జాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామని హామీ ఇచ్చారు.

# నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతం

- **నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ జి. వెంకటేష్ యాదవ్‌లపై అవిశ్వాస తీర్మానం నెగ్గింది.**
- **కలెక్టర్ ఆదేశాలతో కొద్దిరోజుల్లో నూతనంగా ఎన్నిక కానున్న చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లు**
- **నూతన చైర్ పర్సన్‌గా మైలారం నాగపూర్ణ, నూతన వైస్ చైర్మన్‌గా విజయ్ బాబు నియమించే అవకాశం**





**రాజేంద్రనగర్, మే18 (జనం సాక్షి):**
నార్సింగి మున్సిపాలిటీలో చైర్ పర్సన్ రేఖ యాదగిరి వైజ్ చైర్మన్ జి వెంకటేష్ యాదవ్‌లపై 14 మంది కాంగ్రెస్, భాజపా, బిఆర్ఎస్, వైరి వర్గం కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గారు. 14 మంది కౌన్సిలర్లు గోపాల విజయ్ కుమార్, అడికే దుర్గేష్ యాదవ్, గంగిడి శివారెడ్డి, కొల్లూరు లక్ష్మీ ప్రవలిక, మైలారం నాగపూర్ణ , అమరేందర్ రెడ్డి, ఉషారాణి, కుటాజి నరేష్, గోపాల సునీత, పత్తి ప్రవీణ్ , యాదమ్మ యాదవ్, పద్మా వీరారెడ్డి, పత్తి ప్రవీణ్ లు అవిశ్వాసానికి హాజరయ్యారు. అనంతరం ఆర్డీవో వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అవిశ్వాస తీర్మానం ఏకపక్షంగా కొనసాగింది. దీంతో చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్న దార్గుపల్లి రేఖా యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేశ్ యాదవ్‌లు పదవులు కోల్పోయినట్లుగా అధికారులు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు త్వరలోనే నార్సింగి మున్సిపాలిటీ నూతన పాలక వర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని ఆర్డీవో వెంకటరెడ్డి వెల్లడించారు.

**నూతన మున్సిపల్ చైర్ పర్సన్‌గా నాగపూర్ణ?**

నార్సింగి మున్సిపాలిటీ పదో వార్డు కౌన్సిలర్ నాగపూర్ణను మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నుకునేందుకు ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. ఈ స్థానం ఎస్సి రిజర్వ్ కావడంతో ఎస్సీ మహిళ కౌన్సిలర్ గా ఉన్న నాగపూర్ణను చైర్పర్సన్ గా ఎన్నుకోవాలని మెజార్టీ కౌన్సిలర్లు తీర్మానించినట్టు తెలిసింది. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు కౌన్సిలర్ విజయబాబు ను వైస్ చైర్మన్‌గా ఎన్నుకోవాలని మెజార్టీ సభ్యులు ఆమోదం తెలిపారు. కలెక్టర్ నిర్ణయించిన తేదీ రోజున నూతన పాలకవర్గాన్ని ఎన్నుకొని ప్రకటిస్తామని ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ప్రజా బలమే నెగ్గిందని రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ సర్కార్ హయాంలో నార్సింగి మున్సిపాలిటీ నుంచి 9 మంది కౌన్సిలర్లు గెలిచినప్పటికీ స్వతంత్ర అభ్యర్థితో పదిమంది స్పష్టమైన బలం మా పార్టీ కున్న అప్పటి సర్కారు వైఖరితో ఎక్స్ అఫీషియో ఓట్లను పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ పార్టీకి చైర్మన్ వైస్ చైర్మన్ పదవి రాకుండా చేసిందని జ్ఞానేశ్వర్ ఆరోపించారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మెజారిటీ కౌన్సిలర్ల అభిప్రాయాన్ని రాజకీయాలకు అతీతంగా తీసుకొని అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ అక్రమాలను అరికట్టాలంటే కాంగ్రెస్ పార్టీ పాలకవర్గం అధికారంలోకి రావాలని మెజారిటీ కౌన్సిలర్లు ఓట్లు వేసి అవిశ్వాసాన్ని గెలిపించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్, పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, నాయకులు గోపాల గణేష్, శ్రీనివాస్, కిరణ్, వినోద్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



**చేతులెత్తేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

టిఆర్ఎస్ పార్టీకి చెందిన నార్సింగి మున్సిపాలిటీ పాలకవర్గంపై పెట్టిన అవిశ్వాసం నెగ్గించుకునే ప్రయత్నంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సంపూర్ణంగా విఫలమయ్యారని ఆరోపణలు సొంత పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. గతంలోనూ బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్‌పై పెట్టిన అవిశ్వాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పరోక్షంగా ఎలాంటి మద్దతు పలకకపోవడంతో ఆ పార్టీ క్యాడర్‌లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. ఇది మరవక ముందే మరోసారి ఆ పార్టీకి గట్టి షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రకాష్‌గౌడ్ పార్టీ మారేందుకు చేసిన ఎత్తుగడలను పార్టీ తిప్పి కొట్టడంతో తోక ముడుచుకొని తిరిగి పార్టీలో కొనసాగుతున్న ప్రకాష్ గౌడ్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. సంపూర్ణ బలం ఉన్న నార్సింగి మున్సిపా లిటీలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన అవిశ్వాసం ఏకపక్షంగా గెలవడం ఇందుకు పరోక్షంగా ఎమ్మెల్యే మద్దతు ఇచ్చారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవిశ్వాసం పెట్టిన రోజు నుంచి ఇప్పటి వరకు ఎమ్మెల్యే ఏనాడు సంబంధిత పార్టీ కౌన్సిలర్లతో మాట్లాడకపోవడం అసమ్మతి వర్గంతో చర్చించకపోవడం, పరిస్థితులపై ఆరా తీయక పోవడం, పార్టీ నేతలతో మాట్లాడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని పలువురు నాయకులు అంటున్నారు. ఆదిలోనే చేతులెత్తేయడంతో ఆయనకు నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ వ్యవహారంపై అభిప్రాయం లేకపోవడమా? లేక పార్టీని వినాశనం చేయాలనే అంతర్గత వ్యవహారమా అనేది పార్టీ నేతల్లో చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఆయన బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతారా లేక ముందు చెప్పినట్టే కాంగ్రెస్‌లోకి వెళ్తారా అనేది ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న అంతర్ మధనం అని తెలుస్తుంది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
19 మే 2024
తెలంగాణ

## పోలింగ్ ఇవిఎం స్ట్రాంగ్ రూంల తనిఖీలు

**ఖమ్మం రూరల్, మే 18(జనంసాక్షి)**
ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ ఇవిఎం స్ట్రాంగ్ రూంలను ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం తనిఖీలు చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇవిఎం ల భద్రతకు అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. ఖాళీగా ఉన్న వెంటిలేటర్, కిటికీలను ఇటుకలతో మూసివేయాలన్నారు. వర్షపు జల్లులు లోనికి రాకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూంల భవనం పై స్లాబ్ ను పరిశీలించారు. వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు అప్రమత్తంగా వుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. సిసి కెమెరాలను పరిశీలించారు. ఎల్ఇడి స్క్రీన్ పై 7 సెగ్మెంట్ల, పోస్టల్ బ్యాలెట్ల స్ట్రాంగ్ రూంల వ్యూ ను పరిశీలించారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.రిటర్నింగ్ అధికారి తనిఖీ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, ఆర్ అండ్ బి ఏఇఇ విశ్వనాథ్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిఓ రాజారావు, అధికారులు తదితరులు ఉన్నారు.



# గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణపై దిశా నిర్దేశం

### పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి





ఖమ్మం బ్యూరో, మే 18(జనంసాక్షి)
గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు, పోలీసు సూపరింటెండెంట్లకు సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో వచ్చే జూన్ 9 వ తేదీన నిర్వహించబడే టిజిపిఎస్సి గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్షకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లాకు పరీక్షల నిర్వహణకు ఒక రీజనల్ కోఆర్డినేటర్ ను నియమించడం జరిగిందని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, రీజనల్ కోఆర్డినేటరు లు జాయింట్ కస్టోడియన్ గా ఉంటారని, వీరికి పోలీసు నోడల్ అధికారి సహకరిస్తారని ఆయన అన్నారు. ప్రతి సెంటకు ఒక డిపార్టుమెంటల్ అధికారిని నియమించాలని, తహశీల్దార్ స్థాయి అధికారిని ఫ్లయింగ్ స్క్వాడ్ గా, ప్రతి వంద మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించాలని, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు, గాడ్జెట్స్, సెల్ ఫోన్స్ వెంట తీసుకు రాకుండా తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఎమర్జెన్సీ మందుల ఏర్పాట్లతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో నిబంధనల మేరకు బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, పరీక్ష రోజు 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని జిరాక్సు షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష రోజు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం అదనంగా, ప్రత్యేక ఆర్.టి.సి. బస్సులు నడపాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలు పరిశుభ్రంగా వుండేలా పారిశుధ్య చర్యలు పూర్తి చేయాలని అన్నారు. త్రాగునీటి సౌకర్యం, కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ సెక్యూరిటీ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, పరీక్ష మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు, పరీక్ష అనంతరం స్ట్రాంగ్ రూముకు రవాణా ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వాహనాల కండీషన్ పూర్తి సామర్థ్యంతో ఉండేలా చూడాలని, ట్రాఫిక్ పైలట్ ఏర్పాటుతో రవాణా సాఫీగా అయ్యేలా పోలీసు శాఖ పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్షా కేంద్రం ఉండేలా ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులకు నిబంధనల ప్రకారం అర్హులైన స్క్రైబ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులకు బయోమెట్రిక్ నిర్వహణ ఉంటుందని, సిబ్బందికి బయోమెట్రిక్ తీసుకునే విధానంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో రెండు రోజుల ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్లకు, సెంటర్ అబ్జర్వర్లకు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు, పోలీస్ నోడల్ అధికారులకు ఈనెల 22 వ తేదీన హైదరాబాదు, కూకట్ పల్లి జేఎన్టీయూ కాంప్లెక్స్ లోని యు.జి.సి. ఆడిటోరియంలో బయోమెట్రిక్ విధానంపై శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు. జూన్ 9 వ తేదీన ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9-00 గంటల నుండే కేంద్రాలలోనికి అనుమతించడం జరుగుతుందని, 10=00 గంటలకు గేట్లు మూసివేయాలని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని ఆయన అన్నారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టిక్కెట్ తో పాటు ఫోటో ఐడెంటిటీ కార్డు తీసుకురావాలని చైర్మన్ అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 18600 మంది అభ్యర్థుల కోసం 52 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించినట్లు, బయోమెట్రిక్ యంత్రాలు 1 రోజు ముందు జిల్లాకు వస్తే పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతీ, జిల్లా రవాణా శాఖ అధికారిణి అఫ్రిన్ సిద్దిఖి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జాన్ బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డి. రాజకుమార్, ట్రాన్స్కో డి.ఇ. బాబురావు, ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎ. ఓ. అరుణ, సహాయ కోశాధికారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో విశ్వ విద్యాలయాన్ని స్థాపించాలి

### ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

### ఎంఎల్సి ఎన్నికల్లో మల్లన్నకు మద్దతు




ఖమ్మం టౌన్,మే18(జనంసాక్షి)
విద్యా గుమ్మంగా భాసిల్లుతున్న ఖమ్మంజిల్లాలో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. విద్యా రంగంలో ఆది నుంచి పేరెన్నిక గన్న ఖమ్మం పట్ల పాలక వర్గాలు వివక్ష ప్రదర్శిస్తున్నాయని వారు ఆరోపించారు. శనివారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ గాడి తప్పిందని విద్యార్థుల జీవితాలతో గత ప్రభుత్వం చెలగాటమాడిందన్నారు. బిజెపి -విద్యను కాషాయికరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని అందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని తెచ్చిందని దీనిని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మణికంఠ రెడ్డి తెలిపారు.రేవంత్రెడ్డి ప్రభుత్వం -టెట్ పరీక్షా కేంద్రాల ఏర్పాటులో అభ్యర్థులను ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు. దూర దూరంగా - పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం ఇబ్బంది కరంగా మారిందన్నారు. పట్టభద్రుల శాసన మండలి -ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు -ఏఐఎస్ఎఫ్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల వసూళ్లపై నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజుల నియంత్రణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యతరగతి ప్రజలను కొన్ని విద్యా సంస్థలు దోపిడీ చేస్తున్నాయని లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నియమాకాలు త్వరితగతిన పూర్తి చేయాలని, మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువకులతో పాలకులు చెలగాటమాడుతున్నారని ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం లేదన్నారు. యువత, విద్యార్థులను విస్మరించడమే బిఆర్ఎస్ ఓటమికి కారణమని లక్ష్మణ్ తెలిపారు. ఎంఎల్సి - ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మద్దతునిచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సతుకు ప్రవీణ్, రాష్ట్ర సమితి సభ్యులు మడుపల్లి లక్ష్మణ్, -వెంకటేష్, జిల్లా నాయకులు మధు, శివ, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జల ప్రేమానంద రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..

**మధిర ఆర్.సి. మే 18 (జనంసాక్షి)**
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమానంద రెడ్డి నిపట్టభద్రులందరూ కలిసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో మధిర నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశానికి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్దుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమానంద రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. దేశంలో మోడీ హవా నడుస్తుందని మళ్లీ ప్రధానమంత్రిగా మోడీ ప్రమాణ స్వీకారం చేయటం ఖాయమన్నారు ప్రపంచంలో భారతదేశాన్ని ఒక ఆర్థిక శక్తిగా నిలపడంలో మోడీ ముందు వరుసలో ఉన్నట్లు ఆయన తెలిపారు ఎమ్మెల్సీగా పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిలువేరు సాంబశివరావు, విజయరాజు, రామిశెట్టి నాగేశ్వరరావు, పి రమేష్ లతోపాటు ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.




## పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలి

### కలెక్టర్లను ఆదేశించిన సియస్ శాంతి కుమారి

**ఖమ్మం బ్యూరో, మే 18 (జనంసాక్షి)**
ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌళిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభిం చేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పని సరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించా లని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.





## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ని గెలిపించండి

**సత్తుపల్లి ,మే18(జనంసాక్షి):**
పట్టభద్రుల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి కి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రుల పక్షాన కొట్లాడే గుంతుకకు అండగా నిలవాలి.సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు, ఖమర్ ,ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టబద్రుల ఉప ఎన్నిక సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి బ్యాలెట్ పేపర్ లోని మూడో నెంబర్ క్రమ సంఖ్యలో మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తెలిపారు. గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు ప్రతి ఒక్క పట్టభద్రున్ని కలుసుకొని ఓట్లను అభ్యర్థించాలని, బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. శాసనమండలిలో పట్టబద్రుల ఆత్మ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయగల సామర్థ్యం ఉన్న రాకేష్ రెడ్డి గారి గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా నియోజకవర్గం నాయకులంతా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు గారి మరణం పట్ల మౌనం పాటించి సంతాపం తెలిపారు.

## కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ప్రారంభం..

### రెడ్ షార్ట్ ఎర్రసేన కవాతును, బహిరంగ సభను జయప్రదం చేయండి..

### హాజరు కానున్న కేరళ మాజీ మంత్రి కెకె శైలజా టీచర్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం అర్బన్,మే18(జనంసాక్షి):**
:డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా యువ కిషోరం అమరజీవి కామ్రేడ్ సత్తెనపల్లి.రామకృష్ణ భవన్ ప్రారంభం సందర్భంగా మే 19న జరిగే రెడ్ షార్ట్ ఎర్రసేన కవాతును,ప్రారంభ బహిరంగ సభకు యువత,ప్రజలంతా తరలివచ్చి జయప్రదం చేయలని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్ పిలుపునిచ్చారు.స్థానిక ఖానాపురం హవేలీలోనే 11వ డివిజన్ కవిరాజ్ నగర్, వరదయ్య నగర్ ప్రాంతాలలో బహిరంగ సభను, కవాతునీ జయప్రదం చేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ పోరాట యోధుడు,డి.వై. యఫ్.ఐ జిల్లా యువ కిషిరం అమరజీవి సత్తెనపల్లి రామకృష్ణ పేరుతో స్థానిక ఇందిరానగర్ సెంటర్లో నిర్మించిన సీపీఐ (ఎం) ఖానాపురం హవేలీ కమిటీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఈ భవనాన్ని కేరళ రాష్ట్ర శాసనసభ్యులు ,ఆ రాష్ట్ర మాజీ ఆరోగ్యశాఖ మంత్రి, సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు కేకే శైలజ టీచర్ ప్రారంభిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరవుతారని వివరించారు. ఆఫీస్ పక్కనే ఉన్న వినియోగదారుల ఫోరం స్థలంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.భవనానికి డి.వై.యఫ్.ఐ జిల్లా యువకిషోరం అమరజీవి సత్తెనపల్లి రామకృష్ణ భవన్ గా పెరుపెట్టడం చాలా హర్షించాల్సిన విషయం అన్ని అన్నారు. ఖమ్మం జిల్లాలో డి.వై.యఫ్.ఐ ఉద్యమ ప్రస్థానంలో రామకృష్ణ అన్నది చెరగని ముద్ర అన్ని అన్నారు.డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా యువ కిషోరం అమరజీవి కామ్రేడ్ సత్తెనపల్లి.రామకృష్ణ భవన్ ప్రారంభం సందర్భంగా మే 19న జరిగే రెడ్ షార్ట్ ఎర్రసేన కవాతును, ప్రారంభ బహిరంగ సభకు యువత,ప్రజలంతా తరలివచ్చి జయప్రదం చేయలని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో %జూవీ% డివిజన్ కార్యదర్శి మండల నాయకులు తోట. నాగరాజు,నాయకులు కొత్తపల్లి.వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ ,తోట. వెంకన్న, మెట్టేల.శ్రీను, పున్నయ్య, ప్రీతం గార్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా సంవత్సరానికి మౌలిక వసతులు కల్పించాలి




ఖమ్మం టౌన్,మే18(జనంసాక్షి)
2023 మరియు 24 నూతన విద్యా సంవత్సరం మరొక నెల రోజుల్లో ప్రారంభం కాబోతున్న సందర్భంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో భద్రత ప్రమాణాలతో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు ఆర్ క్రాంతి జి మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్థానిక లేనిన్ నగర్ లోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్ క్రాంతి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన విద్యను అందించి భద్రత ప్రమాణాలతో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మరియు ఏకరూప దుస్తువులు సకాలంలో అందించి వారి విద్యా సంవత్సరానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పాఠశాలలు మరియు కళాశాలలో త్రాగునీటి సమస్య మరియు సమస్యలను పరిష్కరించాలని వారన్నారు ఖమ్మం జిల్లాలోని యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి అద్దె భవనాలతో నడుపుతున్న హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలి ప్రతి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలి అనుమతులు లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు కోరారు పేరుకి ముగ్గురు మంత్రులు ఉన్నారు విద్యారంగ సమస్యను పరిష్కరించకుండా విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్స్ ఫీజు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసిన పరిస్థితి కనబడుతోంది తక్షణమే వాటిని విడుదల కానీ ఖమ్మం జిల్లా మంత్రులు సుడిగాలి పర్యటన తప్ప విద్యార్థుల సమస్యల పట్ల స్పందించకుండా నిమ్మకు నిలెత్తినట్టుగా వ్యవహరిస్తూ మరి బంగారు భవిష్యత్తుకు అడ్డంగా కలిగిస్తూ ప్రభుత్వ ఉద్యోగాన్ని నెరవేరియం చేస్తున్నారని వారు దుయ్యబట్టారు రాబోయే నూతన విద్యా సంవత్సరంలో ఎటువంటి సమస్యలు తలెత్తిన విద్యార్థుల పక్షాన వారు నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు గోపి, రామకృష్ణ ,మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## విపణి



## ప్రత్యేక ట్రేడింగ్ సెషన్.. సెన్సెక్స్ 88ం, నిఫ్టీ ఏ 22,500

**ముంబయి:**
స్టాక్ మార్కెట్లకు నేడు ప్రత్యేక ట్రేడింగ్ సెషన్ నిర్వహించారు. ఇందులో సూచీలు రాణించాయి. సెన్సెక్స్ 74వేల మార్క్‌ను దాటగా.. నిఫ్టీ 22,500 మైలురాయి పైన స్థిరపడింది. మొత్తం రెండు సెషన్లలో ప్రత్యేక ట్రేడింగ్ నిర్వహించగా.. ఇందులో సెన్సెక్స్ 88.91 పాయింట్లు లాభపడి 74,005.94 వద్ద, నిఫ్టీ 35.9 పాయింట్ల లాభంతో 22,502 వద్ద స్థిరపడ్డాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు రాణించాయి. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, ఫార్మా, రియల్టీ షేర్లు లాభాలను దక్కించుకున్నాయి. నెస్లే ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్ షేరు విలువ దాదాపు 2 శాతం పెరగ్గా.. జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేరు విలువ పతనమైంది.

ఎందుకీ సెషన్..?

సాధారణంగా శనివారం మార్కెట్లు పనిచేయవు. కానీ, ప్రాథమిక సైట్‌లో ఏమైనా లోపాలు తలెత్తితే ఎదుర్కొనే సన్నద్ధతను పరీక్షించేందుకు శనివారం ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్ విభాగాల్లో ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను బీఎస్ఈ , ఎన్ఎస్ఈ నిర్వహించాయి. రెండు సెషన్లలో ఈ ప్రత్యేక ట్రేడింగ్ కొనసాగింది.మొదటి సెషన్ ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై 10.15 గంటలకు.. రెండో సెషన్ 11.30 - 12.30 గంటల మధ్య ముగిసింది. తొలుత ప్రాథమిక సైట్‌లో.. తర్వాత డిజాస్టర్ రికవరీ సైట్‌లో ట్రేడింగ్ చేశారు. ఈ సమయంలో అన్ని సెక్యూరిటీస్, డెరివేటివ్ ఉత్పత్తులను ట్రేడింగ్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. గరిష్ఠ పరిమితిని 5 శాతంగా నిర్ణయించారు.



## భారత విద్యార్థులకు కేంద్రం అలర్ట్

దేశంలోని భారతీయ విద్యార్థులను కేంద్రం అప్రమత్తం చేసింది. రాజధాని నగరం బిషెక్‌లో విదేశీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని మూక హింస చెలరేగడంతో..ఎవరు బయటకు రావొద్దని సూచించింది. ఈ మేరకు అక్కడి మన దేశ రాయబార కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది."మన విద్యార్థుల గురించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం. ప్రస్తుతానికి పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నప్పటికి, విద్యార్థులు బయటకు రావొద్దు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఎంబసీని సంప్రదించాలి" అంటూ 24 గంటలు అందుబాటులో ఉండే ఒక ఫోన్ నంబర్ (0555710041)ను షేర్ చేసింది. కిర్గిస్థాన్, ఈజిప్ట్‌కు చెందిన విద్యార్థుల మధ్య మే 13న జరిగిన ఘర్షణకు సంబంధించి వీడియోలు వైరల్ కావడం దాడులకు దారితీసిందని తెలిపింది. ఆ తర్వాత కొన్ని మూకలు బిషెక్‌లో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉండే హాస్టళ్లను లక్ష్యంగా చేసుకున్నాయి.

ఈ రోజు ఉదయం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా ఈ అల్లర్లపై స్పందించారు. భారతీయ విద్యార్థుల సంక్షేమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎంబసీతో టచ్‌లో ఉండాలని అక్కడున్న మనవారికి సూచించారు. ఈ మూక హింసలో పలువురు పాకిస్థానీ విద్యార్థులు గాయపడటంతో కేంద్రం నుంచి సూచన వచ్చింది. ముగ్గురు పాకిస్థాన్ విద్యార్థులు మృతి చెందారంటూ కొన్ని సోషల్ మీడియా పోస్టులు వైరల్ అయ్యాయి. అయితే దానికి అధికారికంగా ఎలాంటి ధ్రువీకరణ లేదు.

## తనలాంటి వ్యక్తిని వైద్య పరీక్షలకు పంపి.. బెయిల్ కోసం 'లావా' బాస్ నిర్వాకం

**దిల్లీ:** మనీలాండరింగ్ కేసులో బెయిల్‌పై ఉన్న ఓ హై ప్రొఫైల్ నిందితుడి వైద్య పరీక్షలను పర్యవేక్షించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఎయిమ్స్ కు వెళ్లారు.నాలుగు గంటల పాటు ఎదురుచూసినా అతడు కన్పించకపోవడంతో ఇక రాలేదని ధ్రువీకరించుకునేందుకు డాక్టర్ ఛాంబర్‌కు వెళ్లారు. అక్కడ నిందితుడికి పరీక్షలు చేస్తున్నామని వైద్యులు చెప్పడంతో ఈడీ అధికారులు షాకయ్యారు. టెస్టుల కోసం ఆ నిందితుడు అచ్చం తనలాంటి మరో వ్యక్తిని పంపించాడని తెలుసుకుని కంగుతిన్నారు. గత గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే..

ప్రముఖ మొబైల్ ఉత్పత్తుల సంస్థ 'లావా' ఆర్థిక అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో మనీలాండరింగ్ కేసు నమోదైంది. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఈడీ గతేడాది అక్టోబరులో ఆ కంపెనీ ఛైర్మన్, ఎండీ హరి ఓం రాయ్ సహా కొందరిని అరెస్టు చేసింది. కొంతకాలం పాటు జైల్లో ఉన్న రాయ్‌కి ఈ ఏడాది ఫిబ్రవరిలో దిల్లీ హైకోర్టు తాత్కాలిక ఊరట కల్పించింది. వైద్య కారణాల కింద మూడు నెలల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.నా మనవడు తప్పు చేస్తే..: ప్రజ్వల్ లైంగిక దౌర్జన్యం కేసుపై దేవెగౌడ స్పందన

అయితే, హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న తనకు బెయిల్ పొడిగించాలని కోరుతూ ఇటీవల రాయ్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. అతడికి ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి నివేదిక సమర్పించాలని ఈడీని ఆదేశించింది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో మే 16న ఎయిమ్స్‌కు రావాలని అధికారులు నిందితుడికి మెయిల్ చేశారు.ఉదయం 9 గంటలకు ఈడీ అధికారులు ఎయిమ్స్‌కు వెళ్లారు. మధ్యాహ్నం వరకు ఎదురుచూసినా రాయ్ రాకపోవడంతో కార్డియాలజీ విభాగానికి వెళ్లారు. అక్కడ నిందితుడికి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు వైద్యులు చెప్పడంతో అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూడగా రాయ్ పేరుతో మరో వ్యక్తి కన్పించాడు. అతడిని ప్రశ్నించగా తన పేరు నావల్ కిశోర్‌రామ్ అని, ఉచిత ట్రీట్మెంట్ అని చెప్పి తనను ఇక్కడికి పంపించారని చెప్పాడు. దీంతో ఈడీ అధికారులు వెంటనే హైకోర్టుకు వెళ్లి రాయ్ మోసాన్ని బయటపెట్టారు. దీంతో అతడి పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టేసి జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించింది. అనంతరం పోలీసులు నిందితుడిని తిహాడ్ జైలుకు తరలించారు.



## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.40 | ₹ 5.42 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| | |
|---|---|
| ₹66,750 (22 క్యారెట్లు) | ₹72,820 (24 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹66,900 (22 క్యారెట్లు) | ₹72,980 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹90,700

## విదేశీ ఫండ్ల ఆస్తుల్లో 20% వరకే మన మార్కెట్లకు! : సెబీ ప్రతిపాదన

**దిల్లీ:** మ్యూచువల్ ఫండ్లలో విదేశీ పెట్టుబడులను మరింత సులభతరం చేసే దిశగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కొన్ని చర్యలను ప్రతిపాదించింది. అంతర్జాతీయ ఫండ్లు తమ పెట్టుబడిలో కొంత మొత్తాన్ని భారతీయ షేర్లలో మదుపు చేస్తున్నాయి.విదేశీ ఫండ్లలో మదుపు చేసే ఫండ్ ఆఫ్ ఫండ్లు దేశీయ మార్కెట్లకు కేటాయించే మొత్తం, వాటి మొత్తం నికర పెట్టుబడిలో 20 శాతానికి మించకూడదని సెబీ ప్రతిపాదించింది. పెట్టుబడిదారులకు ఖర్చులను తగ్గించడంతో పాటు, భారతీయ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్ఓఎఫ్)ల పనితీరు వాటి పేరుకు తగ్గట్టుగా ఉంచేందుకు ఇది తోడ్పడుతుందని భావిస్తోంది. భారత్ బలమైన ఆర్థిక వృద్ధి అవకాశాలను పరిగణనలోకి తీసుకుని, దేశీయ మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేందుకు పలు విదేశీ ఫండ్లు ముందుకు వస్తున్నాయి. ఈటీఎఫ్‌లు, మ్యూచువల్ ఫండ్లు, యూనిట్ ట్రస్టులు తమ పెట్టుబడుల్లో కొంత భాగాన్ని భారతీయ సెక్యూరిటీల కోసం కేటాయిస్తున్నాయని సెబీ పేర్కొంది. ఏప్రిల్ 30 నాటికి ఎంఎస్‌సీఐ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్, 18 శాతానికి మించి భారతీయ మార్కెట్లో మదుపు చేసింది. జేపీ మోర్గాన్ ఎమర్జింగ్ మార్కెట్స్ ఆపర్చునిటీస్ ఫండ్ 15 శాతం పెట్టుబడులు పెట్టింది. విదేశీ ఫండ్లు, దేశీయ అంతర్జాతీయ ఫండ్లకు సంబంధించిన సందిగ్ధతలను తొలగించి, పెట్టుబడిదారులకు అదనపు రక్షణ కలిగించేలా సెబీ ఈచర్యలను ప్రతిపాదించింది. దీనికి సంబంధించి జూన్ 7 లోపు తమ అభిప్రాయాలను తెలియజేయాలని ప్రజలను సెబీ కోరింది.

## '3 ఇడియట్స్' సీన్‌తో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు సుందర్ పిచాయ్ సలహా..



ఇంటెలిజెన్స్ సాంకేతికత వినియోగం నానాటికీ పెరుగుతోంది. ఈ క్రమంలోనే అభ్యర్థుల్లో ఉద్యోగాలపై ఆందోళన నెలకొంది. దీంతో ఉద్యోగులకు సూచనలు అందించారు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ . ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన రోట్ లెర్నింగ్ గురించి మాట్లాడారు. అలానే తనకు ఇష్టమైన భారతీయ వంటకాల గురించి పంచుకున్నారు.టాప్ టెక్ సంస్థలైన (ఫేస్‌బుక్, యాపిల్, అమెజాన్, నెట్‌ఫ్లిక్స్, గూగుల్) సంస్థల్లో ఇంటర్వ్యూల్లో విజయం సాధించడమెలాగో యువకులకు సలహా ఇవ్వాలని ఇంటర్వ్యూయర్ పిచాయ్‌ని కోరారు. దీంతో "రోట్ లెర్నింగ్(బట్టీ పట్టి చదవడం)".. అనే అంశాన్ని పిచాయ్ ప్రస్తావించారు. విషయాన్ని లోతుగా అర్థం చేసుకోవడం ద్వారా నిజమైన విజయం వస్తుందని తాను బలంగా నమ్ముతానన్నారు. అదే పద్ధతినే ఇప్పటి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు పాటించాలన్నారు. ఏదైనా అంశాన్ని తెలుసుకోవడానికి, అర్థం చేసుకోవడానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరించేందుకు "3 ఇడియట్స్"లోని ఓ సన్నివేశాన్ని గుర్తుచేశారు. అందులో మోటార్ ఎలా పనిచేస్తుందో నిర్వచించమని ఓ విద్యార్థిని అడగ్గా.. కంఠస్థం చేసిన డెఫినేషన్ చెప్పకుండా సాధారణ పదాలతో యంత్రం అంటే ఏమిటో వివరిస్తాడు. విషయాన్ని గ్రహించడమంటే ఇదే అని అన్నారు.

బెంబేలెత్తిస్తున్న 'ఎస్‌బీఐ' సందేశం

అవంటే నాకిష్టం

"సాంకేతికతను లోతుగా అర్థం చేసుకోవాలి. అలా చేస్తేనే మీరు పరివర్తన చెందగలరు. ఏదైనా సాధించగలం అని నేను నమ్ముతాను" అని పిచాయ్ అన్నారు. ఇక ఇష్టమైన భారతీయ వంటకం గురించి అడగ్గా.. ప్రాంతాన్ని బట్టి తనకు వంటకాలు నచ్చుతాయన్నారు. "బెంగళూరులో ఉన్నప్పుడు నేను దోశ బాగా తినేవాడిని. అది నాకు చాలా ఇష్టమైన ఫుడ్. దిల్లీలో అయితే చోలే బటూరె. ఇక ముంబయిలో అయితే పావ్ భాజీ" అని చెప్పుకొచ్చారు. ఇదే ఇంటర్వ్యూలో ఏఐ సాంకేతికత, స్టార్టప్‌ల గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

## విచక్షణ మరిచి.. చొక్కాలు పట్టుకుని ఎత్తిపడేసి తైవాన్ పార్లమెంట్‌లో ఎంపీల కొట్లాట

**తైపీ:** పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య పరస్పర విమర్శలు.. ప్రభుత్వ తీరును నిరసిస్తూ విపక్షాల ఆందోళనలు తరచూ చూస్తునే ఉంటాం. ఇక సభ్యుల మధ్య వాగ్వాదం కూడా సరేసరి.అయితే అదంతా మర్యాదపూర్వకంగా ఉండాలి. అంతేగానీ, చట్టసభల హుందాను పెంచాల్సిన ప్రజాప్రతినిధులే విచక్షణ మరిచి ప్రవర్తిస్తే..! తైవాన్ పార్లమెంట్ లో అలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఓ బిల్లుపై చర్చ సందర్భంగా ఎంపీలు పరస్పర దాడికి దిగారు. ఎత్తిపడేసి.. చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు.

పార్లమెంట్‌లో సంస్కరణలకు సంబంధించి శుక్రవారం సభలో ఓ బిల్లును ప్రతిపాదించారు. ఈ సందర్భంగా విపక్షాలు కొన్ని డిమాండ్లు చేశాయి. ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించేందుకు ఎంపీలకు మరింత ఎక్కువ అధికారాలు ఉండాలని పట్టుబట్టాయి. పార్లమెంట్‌లో తప్పుడు ప్రకటనలు ఇచ్చే సభ్యులపై నేరాభియోగాలు మోపేలా బిల్లులో ప్రతిపాదనలు చేయడాన్ని వ్యతిరేకించాయి. ఈ బిల్లు ఓటింగ్‌కు రావడానికి ముందే ప్రజాప్రతినిధుల ఛాంబర్‌లో సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది.



**కిర్గిస్థాన్‌లో అల్లు..**
**భారత విద్యార్థులకు కేంద్రం అలర్ట్**


ఆ తర్వాత పార్లమెంట్‌లో దీనిపై చర్చ జరుపుతుండగా సభ్యులు మరోసారి గొడవకు దిగారు. అది కాస్త తీవ్రమై ఎంపీలు ఒకరినొకరు తోసుకున్నారు. కొందరు టేబుల్స్ పైనుంచి దూకి స్పీకర్ సీటు వద్దకు వెళ్లి చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు. మరికొందరు తోటి సభ్యులను ఎత్తిపడేసి ముష్టిఘాతాలకు పాల్పడ్డారు. ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఉండాలని ఓ సభ్యుడు దస్త్రాలను దొంగలించి సభ నుంచి బయటకు పరిగెత్తారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు తైవాన్ మీడియాలో ప్రసారమయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్‌గా మారాయి. మరికొద్ది రోజుల్లో తైవాన్‌లో నూతన అధ్యక్షుడి ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనున్న వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఈ ఏడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీకి చెందిన లాయ్ చింగ్ తే అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. సోమవారం (మే 20) ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

## జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం

## ఇండియా కూటమి చట్టబద్ధంగా పాలిస్తుంది

- ఓటర్లను రెచ్చగొడుతున్న మోడీ
- ఆయనపై ఈసీ చర్యలు తీసుకోవాలి
- బుల్‌డోజర్లు మావద్ద అయితే లేవు
- ముంబైలో ఉమ్మడి మీడియా సమావేశంలో ఖర్గే

అని ఖర్గే స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిజమైన పార్టీకి బదులు బీజేపీకి మద్దతిస్తున్న వర్గాలకు ఎన్నికల కమిషన్ గుర్తులను కేటాయించడాన్ని ఆయన తప్పుపట్టారు. నయవంచన, కుట్రలతో మహారాష్ట్రలో చట్టవిరుద్ధంగా 'మహాయుతి' ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రధానమంత్రే స్వయంగా దీనికి మద్దతిచ్చారని, మహారాష్ట్రలో ర్యాలీలు కూడా తీశారని అన్నారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తుంటారని ఆరోపించారు. నిజమైన పార్టీల నుంచి గుర్తులు లాక్కుని బీజేపీకి మద్దతిచ్చే పార్టీలకు వాటిని కేటాయించడం వంటి నిర్ణయాలన్నీ మోదీ ఆదేశాల మీదే జరుగుతున్నాయన్నారు. మహారాష్ట్రలో 'ఇండియా' కూటమి పనితీరుపై ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 48 సీట్లలో 46 సీట్లు తమ కూటమి గెలుచుకుంటుందని, ప్రజలే స్వయంగా ఈ విషయం చెబుతున్నారని అన్నారు. తమ కూటమి బీజేపీని ఓడించి గరిష్ఠంగా సీట్లు గెలుచుకోవడం ఖాయమని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఎన్నికల డైనమిక్స్‌పై అడిగిన ఒక ప్రశ్నకు ఖర్గే సమాధానమిస్తూ, ఢిల్లీలో రెండు పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పనిచేస్తున్నాయని, పంజాబ్‌లో వేర్వేరుగా పోటీలో ఉన్నాయని చెప్పారు. ఇది ప్రజాస్వామ్యం. బీజేపీని ఓడించడానికి ఏమి చేయాలో అది చేస్తాం అని ఖర్గే తెలిపారు. లోక్‌సభ ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మహారాష్ట్రలోని 6 నియోజకవర్గాల్లో మే 20న పోలింగ్ జరగనుంది. ధులే, దిండోరి, నాసిక్, కల్యాణ్, పాల్ఘర్, భివాండీ, థానే నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి.



# ప్రస్తుత కంపెనీలకూ ప్రోత్సాహకాలు!

### విద్యుత్ వాహన నూతన విధానానికి త్వరలో మార్గదర్శకాలు

దిల్లీ: విద్యుత్ వాహన (ఈవీ) నూతన విధానాన్ని అనుసరించి, పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న సంస్థలకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయనుంది.దీనికి సంబంధించిన కసరత్తు నడుస్తోందని, త్వరలోనే సంబంధిత వర్గాలతో రెండో దశ సంప్రదింపులు నిర్వహించనున్నట్లు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. గత నెలలో ఈ మంత్రిత్వ శాఖ తొలి విడత చర్చలను నిర్వహించింది. మార్గదర్శకాల్లో దరఖాస్తు విధానం, సంబంధిత పోర్టల్ లింకులు, ప్రాజెక్టు పర్యవేక్షణ ఏజెన్సీ (పీఎంఏ) గురించి సమాచారం ఉంటుందని ఆ అధికారి పేర్కొన్నారు. పెట్టుబడులకు సంబంధించి ప్రోత్సాహకాలు పొందేందుకు దేశీయ వాహన సంస్థలు ఈ పాలసీ కింద దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ప్లాంటు ఏర్పాటుకు పెట్టుబడి పెడుతున్న సంస్థలు, నిర్దిష్ట సంఖ్యలో ఈవీలను దిగుమతి చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అర్హత సాధించేందుకు ఎంత పెట్టుబడులు పెడుతున్నారనేది తమకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో ఇప్పటికే ఉన్న కంపెనీలు ఈవీ పాలసీ కింద దరఖాస్తు చేసుకునేందుకు కొత్త అనుబంధ సంస్థను నమోదు చేయాల్సిన అవసరం లేదన్నారు. 'కొత్త పెట్టుబడులు రావాలి. సంస్థ కొత్తది కావాల్సిన అవసరం లేదు' అని పేర్కొన్నారు. ఈ పాలసీని ప్రకటించడానికి ముందే ఈవీ కంపెనీల్లో పెట్టుబడి ప్రారంభించిన సంస్థలూ, నూతన విధానం కింద ప్రోత్సాహకాలను పొందేందుకు వీలుందని పేర్కొన్నారు.



జనంసాక్షి www.janamsakshi.org
ఆదివారం 19.05.2024



## రుద్రంగిలో చిరుత కలకలం

**దూడపై దాడి చేసి చంపిన చిరుత**

**రుద్రంగి (జనంసాక్షి):** రుద్రంగి మండల కేంద్రంలో చిరుతపులి కలకలం సృష్టించింది. స్థానిక గోరీలాల్వ నల్లగుట్ట ప్రాంతంలోని చిట్టపురం గంగధర్ అనే రైతుకు చెందిన గేదెదూడపై చిరుతపులి దాడిచేసి చంపింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం గేదె దూడను గుడిసెలో కట్టేసి ఉంచగా రాత్రి సమయంలో చిరుత దాడి చేసి చంపిందని రైతు తెలిపాడు. గుడిసె చుట్టూ చిరుత కాలి, వెలి ముద్రలు కనిపించాయని తెలిపాడు. సంవత్సరం పాటు కాపాడుకున్న లేగ దూడను చిరుత చంపడంతో రైతు ఆవేదనకు గురయ్యాడు. నల్లగుట్ట ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తుందని ఆ ప్రాంత రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి



**ముస్తాబాద్ మే 18 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభోగంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు కూరగాయల మార్కెట్ రోడ్డులో గల శివాలయంలో నిర్వహించడం జరిగినది. 101 కళాశాలతో వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని పురవీధులలో ఊరేగించడం జరిగింది. అనంతరం వాసవి మాత అమ్మవారికి పంచామృత అభిషేకాలు అష్టాభిషేకాలు చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు యువతి యువకులు పాల్గొనడం జరిగింది. ఆర్యవైశ్యుల సంఘ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రెండు లారీలు ఢీ



**ముస్తాబాద్ (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని టర్నింగ్ పాయింట్ వద్ద లారీ, టిప్పర్ ఢీకొన్నాయి. లారీలు రెండూ అతివేగంగా వస్తున్న క్రమంలో ఎదురుగా ఉన్న ఆటోను తప్పించబోయి ఒకదానికొకడి ఢీకొన్నాయి. ఆ సమయంలో అక్కడ జనసంచారం లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పంది రెండు లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు

## ఎన్నారైకి ఘన సన్మానం



**మెట్‌పల్లి (జనంసాక్షి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్‌రావు ను కాంగ్రెస్ పార్టీ మెట్‌పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా కుమారుడు ఎన్నారై జుబేర్ ఘనంగా సన్మానించారు. జుబేర్ దుబాయ్ నుండి ఇటీవల స్వగ్రామానికి తిరిగి రావడంతో సుజీత్ రావు శనివారం ఖుతుబోద్దీన్ ఇంటికి వెళ్లి జుబేర్ యోగక్షేమాలు తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా జుబేర్ సుజీత్ రావు ను శాలువాతో సన్మానించారు.

## ఎంసెట్‌లో 'ఖని' విద్యార్థి ప్రతిభ..



**గోదావరిఖని, మే 18, (జనంసాక్షి) :** స్థానిక చంద్రబాబునా యుడు కాలనీకి చెందిన పెంచాల సమ్మయ్య-లావణ్య కుమార్తె అనన్య ఎంసెట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకు సాధించింది. శనివారం వెలువడిన ఎంసెట్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 1093 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కాలనీవాసులు అనన్యను అభినందించారు. గోదావరిఖని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో టెన్త్ చదివి టాప్ మార్కులు సాధించగా అదే క్రమంలో హైదరాబాద్‌లోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్ ఎంపీసీ చదివి 988 మార్కులు సాధించింది. ఉపాధ్యాయులు అనన్యను అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు.

# లారీల కొరత ఉండదు

**వడ్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :** వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు పక్రియ వేగవంతం చేయాలని లారీల కొరత లేకుండా చూస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి, మంగపేట,కూనారం ,గ్రామాల్లోని సొసైటీ, ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సందర్శించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని వారు పరిశీలించారు. లారీల కొరత లేకుండా చూస్తామని కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులెవరు అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో 80% వడ్ల కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని కొన్ని కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు మిగిలి ఉన్నాయని సెంటర్ నిర్వాహకులు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే ఎలాంటి కట్టింగ్ లేకుండా కొనుగోలు చేస్తుందని రైతులెవరు అధైర్య పడవద్దు అన్నారు. మిల్లర్లు కటింగ్ పెడతామంటే మిల్లర్లు చుట్టూ ,సెంటర్ నిర్వాహకుల చుట్టూ రైతులు తిరగవద్దని మా దృష్టికి తీసుకు వస్తే ఏలాంటి కట్టింగ్ లేకుండా చూస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. వర్షాకాలంలో రైతులు పంట సాగు ముందుగా ప్రారంభించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మండల యూత్ అధ్యక్షుడు శివరామకృష్ణ నాయకులు డొంకెన మొగిలి, సాధనమైన కొమురయ్య, ఎండి ఖలీల్, రణవేన శ్రీనివాస్, బంగారు రమేష్, సబ్బని రాజమల్లు, కలవేన రాజయ్య, వెల్తూరి రమేష్, తదితరులు ఉన్నారు.

### త్వరితగతిన కొనుగోళ్లు

**:అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



జిల్లాలో యాసంగి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ లను తనిఖీ చేసిన రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి



**రామగిరి/(పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :** ఈవిఎం యంత్రాలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్ లను రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు పరిశీలించారు. శనివారం రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి తనిఖీ చేశారు. రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావులి జేఎన్టీయూ మంథని కళాశాలలో రామగుండం ,మంథని , ధర్మపురి, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూములకు వేసిన సీల్ లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్ లో సంతకం చేశారు. అదే విధంగా జూన్ 4న జరగబోయే కౌంటింగ్ కి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, కెమెరా మానిటరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద 3 అంచెల పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, స్ట్రాంగ్ రూమ్ పూర్తి కవరేజతో సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని, నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి వి.హనుమా నాయక్, తహసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మక అవార్డు



**జగిత్యాల బ్యూరో,మే 18(జనంసాక్షి)** బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం సమాజంలో విశేషంగా కృషి చేస్తున్నవారికి నేషనల్ అవార్డు అందిస్తున్న సందర్భంగా 2024-25 సంవత్సరం కు గాను జగిత్యాల పట్టణానికి చెందిన కాయితి శ్రీనివాస్ ను డా.బి.ఆర్ . అంబేద్కర్ జాతీయ అవార్డు కు ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు కాయితి శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరా లుగా సమాజంలోని అంటరానితనం, పేదలకు విద్య వైద్యం కోసం ,మూఢనమ్మకాల నిర్మూలనకోసం అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం చేస్తూ పూలే అంబేద్కర్ మహనీయుల అడుగు జాడలలో నడుస్తూ రాజ్యాంగం అమలు రాజ్యాంగ పరిరక్షణ కోసం అహర్నిశలు తన వంతుగా కృషి చేసినందుకు ఈ అవార్డును అందిస్తున్నట్లు తెలిపారు జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేలో ఈ అవార్డును అందించనున్నట్లు తెలిపారు. తనను ఈ అవార్డు ఎంపికకు కృషిచేసిన బిఎస్ ఏ జాతీయ అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు కాయితి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ అంబేద్కర్ వాదులు బొల్లం విజయ్,నకుమల్ల లక్ష్మీనారాయణ ,కొప్పుల వెంకటరమణ, పులి గోవర్ధన్, బండ శంకర్, ముద్దం ప్రభాకర్,బిట్ల ప్రకాష్,మద్దెల నారాయణ, సుద్దాల జలదీశ్వేర్ , కంటే అంజయ్య, కమలాకర్, గాజుల నాగరాజు, బహుజన నాయకులు శ్రీరాముల సుదర్శన్, మనాల పుల్లయ్య, వడ్లకొండ రాజేందర్, వడ్డేపల్లి శ్రీనివాస్,అలిశెట్టి వినోద్,వీరాబత్తిని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** శ్రీ అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా శనివారము వేములవాడలోని అయ్యప్ప భక్తులు ఉదయం అయ్యప్ప ఆలయంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం రాజన్న ఆలయం ముందు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి సేవకులు మాట్లాడుతూ ప్రతినెల స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా శ్రీ అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు వస్తురూపమైన నగదు రూపేనా సహకరించడంతో ప్రతినెల అన్నదానం నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో నూగురి మహేష్, రాచర్ల శ్రీనివాస్, ఎలిమేల రాజేష్, తమ్మిశెట్టి అర్జున్,నూగురి వంశి క్రిష్ణ, రేగూరి రాము, ఎల్మెలా రమేష్, గంప మణికంఠ,గవాస్కర్,భక్తులు పాల్గొన్నారు.

## మే 31లోగా విదేశీ విద్యానిధికి దరఖాస్తులు

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్**

**పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :** 2024-25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలోని విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్ స్థాయి పి.హెచ్. డి. పోస్ట్, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాం నందు చదవాలనుకునే గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈ పథకానికి అర్హులని అన్నారు. ఎంపికైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 31లోగా గౌ.ఇన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకుని,ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో కోరారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

**ఎల్లారెడ్డిపేట, మే 18, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గొల్లపల్లి గ్రామంలో శనివారం వాసవి కన్యకా పరమేశ్వరి మాతా ఆలయాలలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు, మహిళలు వాసవి మాత ఆలయాలకు చేరుకొని వాసవి కన్యకా పరమేశ్వరికి అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు, ఆర్య వైశ్య సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, మహిళలు పాల్గొని ప్రజలందరి పై వాసవి మాత చల్లని కృపా కటాక్షలు ఉండాలని మొక్కుకొని వేడుకున్నారు.





## పెండింగ్ ఫైళ్లపై దృష్టిసారించండి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గత 25 రోజుల నుండి కార్యాలయంలోని సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొనడం వల్ల ప్రజలు దరఖాస్తు చేసుకున్న ఫైలన్ని పెండింగ్లో ఉన్నాయి. వాటిపై శనివారము తహసిల్దార్ సురభి మహేష్ కుమార్ కార్యాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ సెక్షన్లలో పెండింగ్లో ఉన్న సుమారు 200 పైగా ఉన్న ఫైళ్ళను ఆయన పరిశీ లించి ఇట్టి ఫైల్లు మూడు రోజుల్లోగా క్లియర్ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట డిప్యూటీ తాసిల్దార్, ఆర్ఐలు,సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయాలి

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్), పెద్దపల్లి జిల్లా కన్వీనర్, గుమ్మడి కొమురయ్య**



**పెద్దపల్లి,మే 18(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా గత నాలుగు, ఐదు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యం తో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అన్నారు. సకాలంలో ఐకేపీ సెంటర్ లను ప్రారంభించక పోవడం,కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయకపోవడం అలాగే రైతులకు సరిపడ టార్పిలిన్ కవర్లను అందించకపోవడం వల్ల ధాన్యం తడిసిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని రంగు మారడం,తేమ శాతం అని కొర్రిలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. గత ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా దొడ్డు వడ్లు, సన్న రకాలుగా అని కాకుండా అన్ని వడ్లకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితమే..

**ట్రినిటీ డిగ్రీ కళాశాల దోస్తు ప్రక్రియ రద్దు • యూనివర్సిటీ అధికారులకు విప్లవాభినందనలు.. ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం..**




**గోదావరిఖని, మే 18, (జనంసాక్షి) :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితమే ట్రినిటీ డిగ్రీ కళాశాల దోస్తు ప్రక్రియను రద్దు చేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం అనుమతులు లేని ట్రినిటీ డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని, దోస్త్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని శాతవాహన యూనివర్సిటీ ఉపకులాపతికి అందజేసిన విజ్ఞప్తి మేరకు, ఉప కులపతి, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ట్రినిటీ డిగ్రీ కళాశాల అనుమతులను పరిశీలించి, దోస్తు ప్రక్రియను నిలిపివేయడం జరిగిందని, ఉపకులాపతి, సంబంధిత అధికారులు వెల్లడించారని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ట్రినిటీ డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకున్న సంబంధిత అధికారులకు విప్లవాభివందనాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. నాణ్యమైన విద్యను ఇవ్వకుండా, ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని, పరీక్ష ఫీజు చెల్లిస్తామని మాయ మాటలు చెప్పి కళాశాలలో చేరాక ఫీజు కట్టాల్సిందేనని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి డిగ్రీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, గుర్తింపును కూడా రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వేదనలోనూ వీడని వితరణ..




### కుమారుని స్మృతిలో అన్నదానం

**గోదావరిఖని, మే 18, (జనంసాక్షి) :** గత మూడు సంవత్సరాలుగా ప్రతి ఏటా అనాథ పిల్లలకు వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న రామిల్ల రామలింగం-మంగళ దంపతులు అభినందనీయులని ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కే.స్వామి, ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా ప్రశంసించారు. స్థానిక మార్కండేయకాలనీకి చెందిన రామిల్ల రామలింగం-మంగళ దంపతుల చిన్న కుమారుడు రవీంద్రకుమార్ మూడు సంవత్సరాల క్రితం కరోనాతో మృతి చెందగా, ఆయన 3వ వర్ధంతిని పురస్కరించుకొని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి విఠల్‌నగర్‌లోని అమ్మపరివార్ ఆశ్రమంలోని పిల్లలకు, వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామి,రాజా మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాల్సిన వయసులో మూడు సంవత్సరాల క్రితం నెల రోజుల వ్యవధిలోనే రామలింగం-మంగళ దంపతుల ఇద్దరు కుమారులు కరోనా కాటుకు మృత్యువాత పడడం విచారకర మన్నారు. వారి జ్ఞాపకాలలో గత మూడు సంవత్సరాలుగా వారి కుటుంబ సభ్యులు ప్రతిఏటా దివంగతులైన తమ కుమారుల జయంతులు, వర్ధంతులను పురస్కరించుకొని దాతృత్వ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తమ పుట్టినరోజులు, పెళ్లిరోజులు, తమ కుటుంబ సభ్యుల జయంతులు, వర్ధంతులను ఆర్భాటంగా చేసుకోవడంకాక, ఆపన్నులకు వితరణ చేసే కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామలింగం కుటుంబ సభ్యులు శైలజ, రాజేంద్ర కుమార్, జ్యోతి, మహేంద్రకుమార్, సుప్రియ, వైష్ణవి, విశ్వజిత్, వనుష్క, నిత్య సాయి, మాస్టర్ రామిల్ల రవీంద్ర కుమార్, క్రితిక్, గురుపాదంతో పాటు చంద్రపాల్, సంస్థ నిర్వాహకులు నాగరాజు, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విజయకేతనం

**విద్యా సంస్థల అధినేత రమేష్ రెడ్డి • ఎప్‌సెట్ ఫలితాలలో సంస్థ విద్యార్థుల హవా**



**కరీంనగర్ బ్యూరో, మే 18 (జనంసాక్షి)** శనివారం ప్రకటించబడిన ఎప్సెట్ 2024 ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మా శ్రీ చైతన్య విద్యార్థుల అద్భుత ర్యాంకులు సాధించారని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అభిరామ్ 206, ధనుష్ కుమార్ 566, మణిదీప్ రెడ్డి 751, వీరుకాక 10,000 లోపు ఇంజనీరింగ్ , అగ్రికల్చర్ విభాగంలో 22 మంది విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు అభినందనలు , ఎఫ్సెట్ 2024 పరీక్షకు హాజరు అయిన వారిలో 80% మంది విద్యార్థినీ విద్యార్థులు క్వాలిఫై అయినారని తెలిపారు. అనునిత్యం పర్యవేక్షణ , ఎఫ్సెట్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపడం వలన ఈ రోజు ఇంతటి ఘన విజయం సాధించగలిగామని అన్నారు. శ్రీ చైతన్య విద్యార్థులు ఎఫ్సెట్ సీట్లు సాధించడంలో తమ సత్తా చాటారని మా శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక విజయం సాధించారని సంస్థ స్థాపించిన నాటి నుండి అన్ని పోటి పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు రాణిస్తున్నందుకు అనందం వ్యక్తపరు స్తున్నామన్నారు. ఎఫ్సెట్ 2024 లో అత్యున్నత ర్యాం కులు సాధించిన మా శ్రీ చైతన్య అణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా చైర్మన్ రమేశ్ రెడ్డి అభినందించారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన మా శ్రీచైతన్య అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేయుచున్నానన్నారు. శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి , డీన్ జగన్ మోహన్ రెడ్డి , జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి , తిరుపతిరెడ్డి , శ్రీనివాస్ , రాధాక్రిష్ణ , మోహన్రావు, ఎజియం శ్రీనివాస్, అధ్యాపక , అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## 'టిఎస్' స్థానంలో 'టిజి' తక్షణమే అమలు

**కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్‌బ్యూరో (జనంసాక్షి):** టిఎస్ స్థానంలో టిజి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో దీంతో జిల్లాలోని అన్ని శాఖల ఉన్నత అధికారులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివియేషన్స్ సూచించే 'టిఎస్' స్థానంలో టిజి ని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలుపడ్డాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు. ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్ ను టిఎస్ బదులుగా టిజి ని వాడాలని కలెక్టర్ కోరారు. లెటర్‌హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫా ర్మ్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టిఎస్ స్థానంలో టిజిగా మార్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు

## పరామర్శ

**ఎల్లారెడ్డిపేట, మే 18, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్‌ను శనివారం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాట నర్సయ్య ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించారు. షేక్ గౌస్ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. ఆటో నడుపుకుంటు ఇందిర్మ కాలనీలో కుటుంబంతో సహ జీవిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం షేక్ గౌస్‌కు బిపి పెరిగి పక్షవాతం రాగా సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుం టున్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గుండాటి రాంరెడ్డి, వడ్నాల ఆంజనేయులు ఉన్నారు. షేక్ గౌస్ ఆరోగ్యం గురించి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి ఫోన్ ద్వారా సిరిసిల్ల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ సంతోష్‌తో మాట్లాడి తెలుసుకున్నట్లు దొమ్మాటి నర్సయ్య తెలిపారు.



## సానియాపై పాక్ నటుడి కామెంట్స్‌పై నెటిజన్ల ఫైర్



పాకిస్తాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్, నటి సనా మాలిక్ ప్రస్తుతం హనీమూన్ మూడ్ లో ఉన్నారు. ఈ ఏడాది జనవరిలో వీరి వివాహం జరగ్గా, ఇప్పుడు అమెరికాలో హనీమూన్ ఎంజాయ్ చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారీ కపుల్. మరోవైపు షోయబ్ మాలిక్ తో విడాకుల అనంతరం సానియా మీర్జా దుబాయ్ కి షిఫ్ట్ అయింది. ప్రస్తుతం తన కుమారుడి ఆలనా పాలనలో బిజిబిజీగా ఉంటోంది తప్పితే షోయబ్ మూడో పెళ్లి ముచ్చట గురించి ఎలాంటి కామెంట్లు చేయలేదు. అయితే సోషల్ మీడియా లో మాత్రం ఫుల్ యాక్టివ్‌గా ఉంటోంది. స్ఫూర్తి దాయకమైన సందేశాలను షేర్ చేస్తూ తనకు తాను ధైర్యం చెప్పుకుంటోంది. అయితే షోయబ్ తో విడాకుల తర్వాత సానియా కూడా రెండో పెళ్లి చేసుకుంటుందని ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై సానియా కానీ, ఆమె కుటుంబ సభ్యులు కానీ పట్టించు కోలేదు. అయితే ఇలాంటి పుకార్లు మాత్రం ఆగడం లేదు. తాజాగా ఓ పాకిస్థానీ నటుడు షోయబ్ మూడో పెళ్లి చేసుకున్నట్లు, సానియా మీర్జా కూడా రెండో పెళ్లి చేసుకోవాలని సలహా ఇచ్చాడు. మళ్లీ పెళ్లి చేసుకోమని సానియా మీర్జాకు పాక్ ప్రముఖ నటుడు నబీల్ జాఫర్ సలహా ఇచ్చాడు. ఓ పాకిస్థానీ టీవీ షోలో అతను ఈ కామెంట్లు చేశాడు. దీనికి సంబంధించిన వీడియో, కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'ఎవరైనా మహిళ విడాకులు తీసుకుంటే కచ్చితంగా మళ్లీ పెళ్లి చేసుకోవాల్సిందే. మహిళ జీవితం ఒక వ్యక్తితో ముగియకూడదు. మీకంటూ ఓ జీవిత భాగస్వామి ఉండాలి. షోయబ్ మాలిక్ మూడో పెళ్లి చేసుకున్నాడు. ఇప్పుడు సానియా మీర్జా కూడా రెండో పెళ్లి చేసుకోవాలి' అని జాఫర్ కామెంట్స్ చేశాడు. అయితే ఈ పాకిస్థానీ నటుడు ఇచ్చిన సలహా అభిమానులు, నెటిజన్లకు అస్సలు నచ్చలేదు. దీంతో జాఫర్ పై తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. ' సానియా మీర్జా వ్యక్తిగత జీవితం గురించి చాలా తక్కువ మాట్లాడండి. ఆమె ఏమి చేయాలి? ఏమి చేయకూడదు అనే దానిపై మిమ్మల్ని సలహా అడిగారా? పెళ్లి చేసుకోవాలా వద్దా అన్నది ఆమె నిర్ణయం' అంటూ పాక్ నటుడికి హిత బోధ చేశారు నెటిజన్లు.

## హార్దిక్ పాండ్యాపై నిషేధం

ఐపీఎల్
2025లో తొలి మ్యాచ్ నుంచి ఔట్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 17లో ముంబై ఇండియన్స్ తమ చివరి మ్యాచ్‌లో కూడా ఓడిపోవడం ద్వారా ప్రచారాన్ని ముగించింది. ఈ ఓటమి తర్వాత ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఒక మ్యాచ్ నిషేధానికి గురయ్యాడు. లక్నో సూపర్‌జెయింట్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో, ముంబై ఇండియన్స్ నిర్ణీత సమయంలో 20 ఓవర్లు పూర్తి చేయలేదు. తద్వారా హార్దిక్ పాండ్యా రూ.30 లక్షలు అందుకున్నాడు. జరిమానాతో ఒక మ్యాచ్ నిషేధం విధించారు. అయితే, ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు మ్యాచ్‌లు ముగియడంతో వచ్చే సీజన్‌లో ఈ నిషేధం అమల్లోకి రానుంది. దీని ప్రకారం, హార్దిక్ పాండ్యా ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ తరపున ఆడితే, అతను మొదటి మ్యాచ్ నుంచి నిషేధం విధించారు. ఎందుకంటే ఐపీఎల్ నిబంధనల ప్రకారం ఒక్కో జట్టు 20 ఓవర్లను 1 గంట 30 నిమిషాల్లో పూర్తి చేయాలి. ఎక్కువ సమయం తీసుకుంటే, ఒక ఫీల్డర్ బౌండరీ లైన్ నుంచి తప్పుకోనున్నాడు. అలాగే, ఈ తప్పు చేసిన జట్టు కెప్టెన్‌కు 12 లక్షల రూపాయలు జరిమానా విధించారు. అదే తప్పు 2వ సారి పునరావృతమైతే రూ.24 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే, జరిమానా విధిస్తారు. అదనంగా, ప్లేయింగ్ ఎలెవన్‌లోని 10 మంది ఆటగాళ్లకు ఒక్కొక్కరికి రూ. 6 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25% జరిమానా విధించబడుతుంది. మూడోసారి ఇదే తప్పు పునరావృతమైతే జట్టు కెప్టెన్‌కు 30 లక్షల రూపాయాల జరిమానాతోపాటు, మూడు ఫౌల్‌లకు పాల్పడిన కెప్టెన్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధిస్తారు. అదేవిధంగా ప్లేయింగ్ ఎలెవన్‌లో 10 మంది ఆటగాళ్లకు ఒక్కొక్కరికి రూ.12 లక్షలు అందజేయనున్నారు. లేదా మ్యాచ్ ఫీజులో 50% జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. తదనుగుణంగా లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో రెండుసార్లు స్లో ఓవర్ రేట్ పొరపాటు చేసిన హార్దిక్ పాండ్యా.. ఇప్పుడు మూడోసారి కూడా అదే తప్పును పునరావృతం చేశాడు. దీంతో ఐపీఎల్ 2025 తొలి మ్యాచ్‌లో నిషేధానికి గురయ్యాడు.



## ఆ క్షణంలో నా గుండె బద్దలైంది



సూపర్ ఫామ్‌లో ఉన్న విరాట్ కోహ్లి ఐపీఎల్‌లో పరుగుల వరద పారిస్తున్నాడు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉండి ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. 13 మ్యాచ్‌ల్లో 66 సగటు, 155 స్ట్రైక్‌రేటుతో 661 పరుగులు చేశాడు. ఇదే జోరులో ఇవాళ చెన్నై సూపర్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో చెలరేగి ఆర్సీబీని ప్లేఆఫ్స్‌కు చేర్చాలని కోహ్లి కసిగా ఉన్నాడు.

అయితే తన కెరీర్‌లో రెండు సార్లు హార్ట్ బ్రేక్ అయ్యిందని కోహ్లి తెలిపాడు. ఒకే ఏడాదిలో ఆ రెండు సంఘటనలు చోటు చేసుకున్నాయని వివరించాడు. 2016 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ సెమీఫైనల్‌లో ఓటమిపాలవ్వడం, అదే ఏడాది ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌లో ఓడి కప్‌ను చేజార్చుకోవడం తనని ఎంతో బాధించిందని తెలిపాడు.

ఐపీఎల్-2016లో కోహ్లి 16 మ్యాచ్‌ల్లో 973 పరుగులు చేశాడు. నాలుగు సెంచరీలు, ఏడు హాఫ్ సెంచరీలు బాదాడు. 81 సగటు, 152 స్ట్రైక్‌రేటుతో రన్స్ సాధించాడు. ఓ సీజన్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడి కోహ్లి నెలకొల్పిన 973 పరుగుల రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. ఇక ఆ ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో అయిదు మ్యాచ్‌ల్లో విరాట్ 273 పరుగులు చేశాడు. భారత్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. కానీ టైటిల్ అందుకోలేకపోయాడు. తాజాగా ఈ సంఘటనలను కోహ్లి గుర్తు చేసుకున్నాడు. "నా జీవితంలో, 2016లో నా గుండె రెండు సార్లు బద్దలైంది. ఒకటి టీ20 వరల్డ్ కప్ అయితే, రెండోది ఐపీఎల్ ఫైనల్. టీ20 ప్రపంచకప్‌లో ఓడిన బాధను అధిగమించడానికి నాకు ఎన్నో రోజుల సమయం పట్టింది. ఎందుకంటే అప్పుడు భారత్‌కు ట్రోఫీని అందించాలనే కసితో ఎంతో పోరాడాను" అని కోహ్లి అన్నాడు. కాగా, మరో రెండు వారాల్లో ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్‌లో గొప్పగా రాణించడానికి ప్రయత్నిస్తా అని కోహ్లి తెలిపాడు. తనలో ఉండే కసినే తనని ముందుకు నడిపిస్తుందని చెప్పాడు.

## టాప్-2పై సన్‌రైజర్స్ హైదరాబాద్ గురి..

ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ లీగ్ దశలో చివరి పోరుకు సిద్ధమైంది. ఉప్పల్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో ఆదివారం తలపడనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో టాప్-2లో చోటు సంపాదించాలని ఎస్‌ఆర్‌హెచ్ కసిగా బరిలోకి దిగుతోంది. మరోవైపు కీలక ఆటగాళ్లు దూరమై బలహీనంగా ఉన్న పంజాబ్ కింగ్స్ గెలుపుతో సీజన్‌ను ముగించాలని భావిస్తోంది. 15 పాయింట్లు సాధించి ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్న హైదరాబాద్ టాప్-2లో నిలవాలంటే పంజాబ్‌పై నెగ్గడంతో పాటు ఇతర జట్ల ఫలితాలపై కూడా ఆధారపడాల్సి ఉంది. క్వాలిఫయిర్-1కు ఎస్‌ఆర్‌హెచ్ అర్హత సాధించాలంటే రేపు జరగనున్న మరో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై కోల్‌కతా నైట్ రైడర్స్ తప్పక విజయం సాధించాలి. కేకేఆర్ (19), రాజస్థాన్ (16) కూడా ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు చేరిన విషయం తెలిసిందే. టాప్-2లో నిలిచిన జట్లు క్వాలిఫయిర్-1కు చేరుకుంటాయి. అందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. ఓడిన జట్టు క్వాలిఫయిర్-2లో ఎలిమినేటర్ మ్యాచ్‌లో విజేతతో పోటీపడుతుంది. మూడు, నాలుగు స్థానాల్లో ఉన్న జట్లు ఎలిమినేటర్ మ్యాచ్‌లో తలపడతాయి. ఇక క్వాలిఫయిర్-1, క్వాలిఫయిర్-2లో గెలిచిన జట్లు టైటిల్ పోరుకు అర్హత సాధిస్తాయి. అందుకే టాప్-2లో స్థానం కోసం ఎస్‌ఆర్‌హెచ్ గురిపెట్టింది. అయితే రేపటి మ్యాచ్‌లో స్టార్ బౌలర్ భువనేశ్వర్ కుమార్‌కు విశ్రాంతి ఇవ్వాలని సన్‌రైజర్స్ టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. ఈ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడిన భువనేశ్వర్‌కు రేపటి నామమాత్రపు మ్యాచ్‌లో



విశ్రాంతి ఇస్తే, తర్వాత జరగనున్న కీలక మ్యాచ్‌ల్లో ప్రభావం చూపుతాడని భావిస్తోంది. అలాగే మయాంక్ అగర్వాల్, ఉమ్రాన్ మాలిక్, వాషింగ్టన్ సుందర్‌కు జట్టులో స్థానం ఇవ్వాలని యాజమాన్యం భావిస్తోంది. భువీ స్థానంలో ఉమ్రాన్, సన్వీర్ సింగ్ స్థానంలో మయాంక్, షాబాజ్ అహ్మద్‌కు బదులుగా సుందర్‌ను తీసుకోవాలని యోచిస్తోంది.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ తుదిజట్టు (అంచనా)**
ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, మయాంక్ అగర్వాల్, హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ రెడ్డి, అబ్దుల్ సమద్, వాషింగ్టన్ సుందర్, ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), ఉమ్రాన్ మాలిక్, విజయ్‌కాంత్, నటరాజన్ ఇంపాక్ట్ ప్లేయర్: జయదేవ్ ఉనద్కత్.

## మేం కబ్జాదారులం కాదు.. హక్కుదారులం



- సర్వే నంబర్152లోని 13.17 ఎకరాల స్థలం పట్టా భూమి
- 1996 హుడా లేఅవుట్ ప్రకారం 145 మంది ప్రభుత్వ ఉద్యోగులు ప్లాట్లు కొన్నం
- చట్టం ప్రకారం ప్లాట్లు కొన్న మమ్మల్ని ఆక్రమ దారులు అనడం అన్యాయం

**కాప్రా, మే 18 (జనంసాక్షి) :**
సర్వేనెంబర్ 152 లోని 13.17 ఎకరాల స్థలం పట్టాభూమి, 1996 హుడా లేఔట్ ప్రకారం ప్లాట్లు కొన్నామని అడ్రిన్ స్టాఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అస్సోసియేషన్ సభ్యులు శనివారం ఆదర్శనగర్ లోని సర్వేనెంబర్ 152లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల వివాదానికి తెరదించిన అడ్రిన్ స్టాఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అస్సోసియేషన్ వివరాల్లోకి వెళితే కాప్రా మండలంలోని ఆదర్శ నగర్ పరిధిలో సర్వేనం : 152 లో 13. 17 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రా, ఇస్రో, స్పేస్ సంస్థల్లో పనిచేసి పదవి విరమణ చేసిన 145 మంది వ్యక్తులు 1996 సంవత్సరంలో హుడా లేఔట్ ప్రకారం సదరు భూములను కొనుగోలు చేశారు. దేశ విభజన సమయంలో ఈ యొక్క భూమి యజమాని రహీమ్ బక్షక్ ఖాన్ కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 25 డిసెంబర్ 1952న హైదరాబాద్ గజెట్ నోటిఫికేషన్‌లో ప్రచురించడం జరిగింది. తరువాత సదరు కేంద్ర ప్రభుత్వం 1954 సంవత్సరంలో ఈ భూమిని కాందిశీకుల భూమిగా గుర్తిస్తూ సెక్షన్ 12 అఫ్ డిసిప్లేడ్ పర్సన్స్ 1954 ప్రకారం మాతుర్దాస్, తండ్రి పేరు వారిమోల్ హీరోమల్‌కి 1966 సంవత్సరంలో సనాధ్ (హక్కుల పత్రం ) చట్ట ప్రకారం ఇవ్వడం జరిగింది. సదరు వ్యక్తి ఈ భూమిని ఆసనంద్ మరియు లక్ష్మీపతికి 1991-92 సంవత్సరంలో విక్రయించాడు. ఈ లావాదేవీలు అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ రికార్డ్స్‌లో (మ్యుటేషన్) నమోదు చేశారు. అదే సంవత్సరంలో సదరు వ్యక్తులు హుడాలో అనుమతుల కోసం దరఖాస్తు పెట్టుకొన్నారు. 1996 సంవత్సరంలో పార్కులు, రోడ్లు, ఇతర పూర్తీ అవసరాల కోసం కొంత భూమిని హుడా తనఖా పెట్టుకుని అనుమతులతో కూడిన తుది లేఔట్ మంజూరు చేయడం జరిగింది. వారి దగ్గర నుండి ప్రస్తుత వ్యక్తులు అనగా అడ్రిన్ స్టాఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అస్సోసియేషన్ సభ్యులు కొనుగోలు చేయడమే కాకుండా ఆ భూమిలో గృహ నిర్మాణాల నిమ్మిత్తం కేంద్ర ప్రభుత్వం నుండి రుణాలు పొందడం కోసం భారత రాష్ట్రపతి వారి పేరుమీద సదరు స్థలాన్ని తనఖా కూడ పెట్టారు.





ఇంకొంత మంది బ్యాంక్స్ నుండి ఋణం పొందారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ రికార్డ్స్ అన్ని సవివరంగా వున్నా, ఏదోఒక వివాదం చేసి లబ్ది పొందాలనే దురుద్దేశంతో మండల కుటుంబం సదరు భూమి తమదే అంటూ వితండ వాదం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ముందు కేసులు వేయడం జరిగింది. సదరు కేసులన్నీ కూడా కొట్టివేయడం జరిగింది వీటిపై వారు సుప్రీం కోర్ట్‌కి వెళ్లిన వారికీ ఎదురు దెబ్బ తగిలింది.



ఈ భూములన్నీ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా చట్ట ప్రకారం కొనుగులుదారులకు అందచేసింది అని సదరు మండల్ కుటుంబానికి ఎటువంటి హక్కులు లేవని స్పష్టంగా తెలుపుతూ 2011లో ఉత్తర్వులు జారీచేసింది. కానీ ఏదొక విధంగా వివాదం చేసి లబ్దిపొందాలనే ఉద్దేశంతో సదరు మండల కుటుంబంలోని సభ్యులు శరధ్ చంద్ర రెడ్డి అనే వ్యక్తితో కలిసి కుట్రపన్ని నకిలీ దస్తావేజులతో కోర్టులని మోసం చేసి ఉత్తర్వులు ఉన్నట్టు మభ్యపెట్టి రెవెన్యూ పోలీస్ అధికారులను తప్పుదోవ పట్టించారు. ఇట్టి విషయాలన్నీ చట్టపరం గా అడ్రిన్ స్టాఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అస్సోసియేషన్ సభ్యులు కోర్ట్ దృష్టికి తీసుకురాగా కోర్ట్ ఆ కేసులను కొట్టివేయడం జరిగింది. ఇదే అదునుగా భావించి ఎటువంటి హక్కు లు లేకపోయినా కాప్రా మండల తాసిల్దార్ వారు సదరు స్థలంలో ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టగా, ఈ విషయంపై 2022లో అడ్రిన్ స్టాఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ హైకోర్టుని ఆశ్రయించడంతో హైకోర్టు కూడా సర్వే నెం: 152 ప్రభుత్వ భూమి కాదు అని అది పూర్తిగా పట్టా భూమి కాబట్టి ఆ స్థలంపై యధాస్థితిని కొనసాగించమని ఫిబ్రవరి నెలలో ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. కానీ సదరు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ మేడ్చల్ మల్కాజిరి జిల్లా కలెక్టర్, కాప్రా తాసిల్దార్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆ స్థలంలో చెత్త కుండీలు ( దంపింగ్ యార్డ్) ఏర్పాటు చేయడం, మురుగు కాల్వలు తవ్వడం లాంటి కార్యక్రమాలు చేయడం తో అడ్రిన్ స్టాఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియే షన్ తరపున జిపిఏ హెరీల్డర్స్ అనిల్ కాజా, మేకల నవీన్ నాయుడు సదరు అధికారులపై కోర్ట్ ధిక్కరణ చర్యలు తీసుకోవాలని కాంటెంప్ట్ పిటిషన్ దాఖలు చేసారు. కాబట్టి ఇవన్నీ పరిశీలించిన పిదప సర్వే నెం: 152 ప్రభుత్వ భూమి కాదు అని అది పూర్తిగా పట్టా భూమి అని ఈ సర్వే నెంబర్ కి పక్కనున్న సర్వే నంబర్స్ కి కానీ ఎటువంటి సంబంధం లేదు అని అన్నింటిని ఒక త్రాటిపై కట్టివేసిన ట్టు చూస్తూ చట్టపరమైన హక్కుదారులను కూడా ఆక్రమణ దారులు గా చూడటం సమంజసం కాదు అని మీడియాకు తెలిపారు. ఇట్టి విషయాలను ఎప్పటికప్పుడు ఉన్నతస్థాయి పోలీసు మరియు రెవె న్యూ అధికారుల నుండి కిందస్థాయి సిబ్బంది వరకు తెలియచేస్తూ రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది అని అడ్రిన్ స్టాఫ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అస్సోసియేషన్ సభ్యులు తెలియజేశారు. ప్రెస్ మీట్ జరుగుతుండగానే జవహర్ నగర్ పోలీసులు సమావేశ స్థలానికి వచ్చి ప్రెస్ మీట్‌ను మధ్యంతరంగా నిలిపివేశారు. ఇది వివాదాస్పద స్థలమని ఇక్కడ ఎలాంటి కార్యకర్తలాపాలు జరగకూడదని తెలియ జేశారు. యధాస్థితి కొనసాగించాలని సదరు అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు. చట్టపరంగా తుది తీర్పు వచ్చేవరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టాకూడదని తెలియజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**కల్వకుర్తి/తలకొండపల్లి మే 18(జనం సాక్షి):**
మండలం మెదక్ పల్లి గ్రామానికి చెందిన కసిరెడ్డి నరసింహారెడ్డి (64) శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది..ఇట్టి విషయం తెలుసుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని ఇచ్చారు..ఈ కార్యక్రమంలో తలకొండపల్లి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,వెల్దండ భూపతి రెడ్డి,కసిరెడ్డి విజేందర్ రెడ్డి,నరేష్ గౌడ్,రేణు రెడ్డి,పోతుగంటి గణేష్,శ్రీను తదితరులు ఉన్నారు.



## కార్మికులకు న్యాయ అవగాహన సదస్సు

**కాప్రా, మే 18 (జనంసాక్షి) :**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కాప్ర మండలం బాలాజీనగర్ అయ్యప్ప కాలనీలో ఆశ్రయ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం డిఎల్ఎస్ఏ సహకారంతో "న్యాయ అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జడ్జి డా. కిరణ్ కుమార్ హాజరై అసంఘటిత కార్మికులకు ఉపయోగపడే చట్టాలు, వారి హక్కుల పై అవగాహన కల్పించారు. ప్రమాద సమయంలో ఆర్థికంగా సహాయపడే లేబర్ కార్డు (బిఓసిడబ్ల్యూ) గురించి వివరించి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఎల్‌వి న్యాయవాది రాకేష్, యోగి, ఆశ్రయ్ ఆర్గనైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ జీవన్, ఫీల్డ్ ఆఫీసర్ కాంతైయ్య, జన్నతి రవి, స్వప్న పాల్గొన్నారు.



## బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

### బస్సు సౌకర్యం లేక గట్టు ఇప్పలపల్లి గ్రామ ప్రజలు అవస్థలు

**కల్వకుర్తి/తలకొండపల్లి మే18(జనం సాక్షి):**
తలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,కి గట్టు ఇప్పలపల్లి గ్రామ ప్రజల తరపున వినతి పత్రం సమర్పించారు. తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి కల్వకుర్తి నుంచి గట్టు ఇప్పలపల్లి,కి తలకొండపల్లికి అదేవిధంగా గట్టు ఇప్పలపల్లి నుండి ఉరుకొండ పేట,కు ప్రజా అవసరాల నిమిత్తం బస్సు సౌకర్యం లేదని మరియు గ్రామంలో మౌలిక వసతులు లేవని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,కి వినతి పత్రం సమర్పించి ప్రజల అవసరాల నిమిత్తం వెంటనే కల్వకుర్తి డిపో నుంచి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.ఇట్టి విషయంపై స్పందించిన ఎమ్మెల్యే ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు.గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించడానికి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,ముకురాల అశోక్ గౌడ్,కళ్యాణ్ కార్ సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై లక్ష మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్



**హైదరాబాద్, మే 18 (జనం సాక్షి) :** ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా లక్ష మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఇంటర్న్‌షిప్ కల్పిస్తున్నట్లు స్వేచ్ఛ వ్యవస్థాపకుడు వై కిరణ్‌చంద్ర తెలిపారు. ఈ మేరకు హైదరాబాదు, గచ్చిబౌలి లోని స్వేచ్ఛ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఐఐఐటీ హైదరాబాద్, ఓజోన్టెల్ కమ్యూనికేషన్స్, మెటా సహకారంతో చేపట్టామన్నారు. స్వేచ్ఛ అనేది ఉచిత సాఫ్ట్‌వేర్, ఉచిత నాలెడ్జ్ ను అందించే లాభాపేక్ష లేని సంస్థ అన్నారు. ఈ వేసవిలో విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), 'సమ్మర్ ఆఫ్ ఏఐ'పై ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలుగు భాషా కేంద్రీకృత లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) అభివృద్ధికి స్వేచ్ఛకు సహాయం చేస్తూనే.. ఏఐ నైపుణ్యాలతో సన్నద్ధం చేయనున్నామన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
19 మే 2024

# ఎఫ్‌సెట్ 2024 ఫలితాల్లో 'అల్ఫోర్స్' ఘనవిజయం

- అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి





**కరీంనగర్ బ్యూరో, మే 18 (జనం సాక్షి)** : శనివారం రోజు ప్రకటించబడిన ఎఫ్ సెట్ 2024 ఇంజనీరింగ్, అగ్రికల్చర్ , ఫార్మసి ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యద్భుత ర్యాంకులు సాధించారని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ... వి.హాసిని 114, ఎన్. హేమంత్ 157, జి. శ్రీహాస్ 166, కె. సుప్రియ 296, ఎన్. జ్ఞానద 480, వి. శ్రీముఖి 568, యమ్. వర్షిత్ 575, జి.సాయిమంజునాథ్ రెడ్డి 610, పి.జ్యోతిర్మయిరెడ్డి 863, శ్రీ వెన్నెల 876, తేజస్విని 942, ఏ.శివవరుణ్ 973, సి.హెచ్. అనూహ్య 950, పి.శ్రీనాథ్ 986, మలిహాఫాతిమా 992 వ ర్యాంకు సాధించారు. 16 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషం, 39 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 63 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 116 మంది విద్యార్థులు 5,000 ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని తెలిపారు. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం అల్ఫోర్స్ కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేయు చున్నాయని ఈ మధ్య ప్రకటించబడిన ఐఐటి (మెయిన్) ఫలితాలలో కూడ అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం సాదించిందని 450 మంది విద్యార్థులు ఐఐటి (అడ్వాన్స్)కు అర్హత సాదించడం అల్ఫోర్స్ మరో సంచలనం, పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘనవిజయాలు సాదించగలుగుతుందని రాబోయే ఐఐటి (అడ్వాన్స్), నీట్ ఫలితాలలో కూడ అల్ఫోర్స్ మహెన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని విశ్వసిస్తున్నానని ఎఫ్ సెట్ 2024 ఫలితాలలో ర్యాంకులు సాదించిన మా అల్ఫోర్స్ చిన్నారులను వారి తల్లిదండ్రులను మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అల్ఫోర్ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకల్లో 'ఉప్పల'





**హైదరాబాద్, మే 18 (జనంసాక్షి)** : ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. గడ్డి అన్నారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కన్యక పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి శుభాకంక్షలు తెలియజేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి కారణ జన్మురాలు. శక్తి స్వరూపిణి అని రాచరికపు దౌష్ట్యాన్ని అహింసాయుతంగా ధిక్కరించిన ధీర. ఆత్మాభిమానానికి, త్యాగనిరతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఆమెను ఆర్యమహాదేవి అంశగా కొలుస్తారు. విశ్వసించిన వారికి మోక్షాన్నిచ్చిన అపర పార్వతిగా సంభావిస్తారు. కన్యక జన్మించిన పెనుగొండలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా నేడు వాసవీ మందిరాలున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎంఎల్ఆర్ గుప్తా, పబ్బ బాలయ్య, ఎన్టీఆర్ క్రిష్ణ, ఉపేందర్, ప్రవీణ్, నరేష్, ఎల్వీ కుమార్ ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలల్లో సీబిఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టాలి

- సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



**నస్పూర్, మే 18 (జనంసాక్షి)** : సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పిల్లలకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)సిలబస్ ని ప్రవేశపెట్టాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు.బుధవారం హైదరాబాదులోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ సింగరేణి పాఠశాలల్లో సీబీఎస్ఈ విద్య లేకపోవడం వల్ల సింగరేణి కార్మికులు తమ పిల్లలను లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారని,కాబట్టి విద్య విషయంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహించకుండా సింగరేణి పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టేలా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి నాతాడి శ్రీధర్ రెడ్డి, జైపూర్ పవర్ ప్లాంట్ ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడకుంట శ్రీధర్,జాయింట్ సెక్రటరీ పెద్దిరెడ్డి,కిషన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ని తక్షణమే నిలిపివేయాలి

- ఆదివాసులపై అంతిమ యుద్ధం ఆపాలి
- బిజెపి నరహంతక దాడులు ఆపాలి
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమొక్రసీ కార్యవర్గ సభ్యులు టి.శ్రీనివాస్ డిమాండ్

(ప్రత్యేక ప్రతినిధి, జనం సాక్షి)



ఆర్ఎస్ఎస్,బిజెపి ఫాసిస్టు ప్రభుత్వం గత ఐదు నెలలుగా ఆపరేషన్ కగారు పేరుతో చత్తిస్గడ్ అడవి ప్రాంతాల్లో 120 మందికి పైగా గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్ లో హత్య చేసిందని,ఈ హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమొక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.శ్రీనివాస్ అన్నారు.గిరిజన మహిళలు పసి పిల్లలను క్రూరంగా కాల్చి చంపింది అన్నారు. శనివారం మంచిర్యాల లో విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడారు.బిజెపి మోడీ, షా ప్రభుత్వం 2024 చివరి వరకు దేశంలో మావోయిస్టు పార్టీని, విప్లవ సంస్థలు లేకుండా చేస్తానని ప్రకటించింది. గత 58 సంవత్సరాలుగా దేశంలో పాలకవర్గాలు విప్లవ సంస్థల పార్టీలను లేకుండా చేయుటకు బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో వేలాదిమందిని హత్య చేసింది సంస్థలు నిషేధించింది అర్బన్ నక్సలైట్ల పేరుతో ఎన్ఐఎ, ఉపా,కేసులను పెట్టి జైలుకు పంపింది. పాలకవర్గాలు విప్లవ సంస్థల కార్యక్రమాలను శాంతిభద్రతల సమస్యగా చూడడం సరైనది కాదు.విప్లవ సంస్థల భావాలు, లక్ష్యం ప్రజల ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలపై పోరాడుతుంది.ఈ దేశంలో ఆర్థిక అసమానతలు దోపిడీ, పీడనలు ఉన్నంతకాలం విప్లవ సంస్థలు,విప్లవ ఉద్యమాలు ఉంటాయని ఎవరు అంతం చేయలేరని స్పష్టం చేస్తున్నాము.16 రాష్ట్రాలలో విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించుటకు బిజెపి ప్రభుత్వం గిరిజనులపై యుద్ధం ప్రకటించింది. గిరిజనులను అడవి నుండి వెళ్లగొట్టి ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యం ఉంది.ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించలేని బిజెపి మోడీ, షా ప్రభుత్వం సమ సమాజ స్థాపన లక్ష్యంగా పనిచేస్తున్న మావోయిస్టు పార్టీ విప్లవ సంస్థలపై నిషేధం, నిర్బంధం,బూటకపు ఎన్కౌంటర్లతో హత్యలు చేయడం అత్యంత దుర్మార్గం అని శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి లాల్ కుమార్,ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి. శ్రీనివాస్,డి.బ్రహ్మానందం, జాఫర్,పిఓడబుల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.మంగ, జిల్లా అధ్యక్షులు జ్యోతి, అరుణ, అరుణోదయ రాష్ట్ర కోశాధికారి మల్లన్న,పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి డి.శ్రీకాంత్. సాజిత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సుచిత్ర పరిధిలో భూవివాదం

- మంత్రి మరో 15మంది మధ్య తగవు
- భూమి తమదంటే తమదని వాదులాట
- కోర్టు తీర్పు తమకే అనుకూలమన్న 15మంది
- ఫెన్సింగ్ తొలగించేందుకు మల్లారెడ్డి అనుచరుల యత్నం
- ఉద్రిక్తత నేపథ్యంలో మల్లారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**మేడ్చల్, మే18 (జనంసాక్షి)** : మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారాస్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82 లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది వాదనకు దిగారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకూ పోలీసులు సర్దిచెప్పారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని ఆ 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. ఈ ఘటనతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో నెలకొన్న భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి, ఇతరులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమి చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ వేశారని, దాన్ని తొలగించాలని తన అనుచరులను ఆదేశించారు. తనది, తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అయితే, మల్లారెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు బారికేడ్లు, ఫెన్సింగ్ లను తొలగిస్తుండగా ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురికి సద్దిచెప్పేందుకు యత్నించారు. వివాదంలో ఉన్న భూమిలో ఘర్షణకు దిగొద్దని పోలీసులు మల్లారెడ్డి సహా, మరో వర్గానికి సద్దిచెప్పారు. అయితే, తన భూమిలో ఫెన్సింగ్ వేస్తే చూస్తూ ఎలా ఊరుకున్నారంటూ పోలీసులతో మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. 'నాపై కేసు పెడితే పెట్టుకోండి. నా స్థలాన్ని నేను కాపాడుకుంటా' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ముందే మల్లారెడ్డి అనుచరులు ఫెన్సింగ్ తొలగించారు. కాగా, గతంలో ఈ భూమి తమదేనంటూ 15 మంది వచ్చారు. 400 గజాల చొప్పున 1.11 ఎకరాల భూమిని కొన్నామని.. కోర్టు తీర్పు కూడా తమకు అనుకూలంగా వచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి అనుచరులు తమను బెదిరిస్తున్నారని 15 మంది ఆరోపిస్తున్నారు. అయితే, ఈ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున సామరస్యంగా పరిష్కరించుకోవాలని పోలీసులు ఇరు వర్గాలకు సూచించారు. 14 ఏళ్ల కిందటే తాము ఈ ప్రాపర్టీ తీసుకున్నామని మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. '2 ఎకరాల 10 గుంటల భూమికి సంబంధించి అన్నీ డాక్యుమెంట్లు ఉన్నాయి. అయితే, ఇదే సర్వే నెంబర్ లో తమకు భూమి ఉందంటూ కొందరు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారు. 8 ఏళ్ల నుంచి కోర్టులో కేసు నడుస్తుంది. వారు 4 ఎకరాల 26 గుంటలు ఉన్నాయని చెబుతున్నారని.. డాక్యుమెంట్లు ఉంటే సర్వే చేయించుకోమని చెప్పాం. అయినా దౌర్జన్యంగా రాత్రికి రాత్రే మా భూమిలో షెడ్లు కూలగొట్టి ల్యాండ్ కబ్జా చేసేందుకు యత్నించారు. రౌడీలను పెట్టి దౌర్జన్యం చేయాలని చూస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మా భూమిని కాపాడుకోవాలని ఇక్కడకు వచ్చాం. అన్నీ డాక్యుమెంట్లు చెక్ చేసుకోవాలని చెప్పాం. దీనిపై కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేస్తాం.' అని మల్లారెడ్డి చెప్పారు. అయితే భూ వివాదానికి సంబంధించి మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు భారీగా చేరుకోగా.. పోలీసులు వారిని నిలువరించారు.

# ఎంసెట్ ఫలితాల్లో 369వ ర్యాంక్ సాధించిన స్ఫూర్తి

- బిసీ గురుకుల విద్యార్థుల విజయఢంకా
- అగ్రికల్చర్ లో పదివేల లోపు ర్యాంకులు సాధించిన 29 మంది బాలికలు, 4గురు బాలురు
- ఇంజనీరింగ్ విభాగంలో పదివేల లోపు ర్యాంకులు సాధించిన ఇద్దరు బాలికలు, 5 గురు బాలురు
- అర్హత సాధించిన విద్యార్థులను అభినందించిన మంత్రి , ప్రిన్సిపల్ కార్యదర్శి, కార్యదర్శి



**హైదరాబాద్, మే 18 (జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ఎంసెట్ 2024 ఫలితాల్లో మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి విజయఢంకా మోగించారు. అగ్రికల్చర్ విభాగంలో స్ఫూర్తి 369వ ర్యాంక్ సాధించింది. ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ కోర్సుల ప్రవేశానికి నిర్వహించే ఎంసెట్ పరీక్షలో అగ్రికల్చర్ విభాగంలో అత్యధిక మంది విద్యార్థులు ర్యాంక్ లు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో మొత్తం 145 మంది బాలికలు పరీక్ష రాయగా వారిలో 114 మంది అరత సాధించారు. స్ఫూర్తి 369 ర్యాంక్ సాధించి బీసీ గురుకుల బాలికల ప్రతిభను నిరూపించింది. ఐదువేల లోపు ర్యాంక్లు 12 మంది, పదివేల లోపు ర్యాంక్ లు 29 మంది బాలికలు సాధించారు. బి. నాగలక్ష్మి (2021), ఎ. శిరిష ( 2547), బి.అనుష(3181), దివ్య(3224), బి. హర్షిత (3228), జి. మోనిక(3685), ఎ. ప్రవల్లిక(4170) ఎ. రమ్య(4480) సాత్విక(4732), రిషిత(4786), నిఖిత(4861) ఐదువేల లోపు ర్యాంక్ లు సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో 25 మంది బాలురు పరీక్ష రాయగా వారిలో నలుగురు బాలురు జి. క్రాంతి కుమార్ (3735) ర్యాంక్ సాధించాడు. ఇక ఇంజనీరింగ్ విభాగంలో 276 మంది బాలికలు పరీక్ష రాయగా వారిలో ఇద్దరు పదివేల లోపు ర్యాంక్ సాధించారు. 191 మంది అర్హత సాధించారు. 135 మంది బాలురు పరీక్ష రాయగా వారిలో 5 మంది బాలురు పదివేల లోపు ర్యాంక్ లు సాధించారు. 107 మంది క్వాలిఫై అయ్యారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులు మరిన్ని ర్యాంక్ లు సాధించేలా ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించాలని, విద్యార్థులు మరింత కష్టపడి మంచి ర్యాంక్ లు సాధించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో గురుకులాలు పనిచేస్తున్నాయని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఐఎఎస్ అన్నారు. 369ర్యాంక్ లు సాధించిన స్ఫూర్తిని, ఇతర విద్యార్థులను, బోధనా సిబ్బందిని ఆయన అభినందించారు. ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

# అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం

**హైదరాబాద్, మే 18 (జనంసాక్షి)** : తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, మే 18 (జనంసాక్షి)** : నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతివ్వాలని నిర్ణయించినట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. పార్లమెంటు ఎన్నికలలో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం ఇండియా బ్లాక్లో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామన్నారు. ఇప్పుడు కూడా బీజేపీని ఓడించటం కోసం ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు ప్రకటిస్తున్నదని తెలిపారు. పట్టభద్రులైన ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని, బీజేపీని ఓడించాలని కోరారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370